UNIVERSAL LIBRARY
OU_204249
UNIVERSAL LIBRARY

OUP—552—7-7-66—10,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 83/S69D Accession No. T1549

Author సాంపు గ్రరావు

Title ఋరాణి

This book should be returned on or before the date last marked below.

# హంతకి

అను

## ఆశాపిశాచము.

### మొదటిభాగము.

(అపరాధపరిశోధకనవల)

అయినాపురపు సోమేశ్వరరావుగారిచే

రచియింపఁబడినది

పబ్లిషర్:

కొండపల్లి వీరవెంకయ

బుక్ సెల్లర్, రాజమండ్రి.

మూడవకూర్పు 2000

కాకినాడ:

కాకినాడముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

1933

రిజిష్టర్డు కాపీరైటు]

[వెల రు 1—0—0

# దురాశ.

## అను

# ఆశాపిశాచము.

## ఉపక్రమణిక.

---:o:---

### ప్రథమతరంగము.

#### ఆశ.

ఆశ యెట్టికార్యము లైనను జేయించును. ఎట్టి కష్టములనైన నోర్చు వహింపఁజేయును ఆశకంతము లేదు. ఆశయే సర్వప్రాణుల కుత్సాహము బుట్టించును ఆశయే సమస్తకార్యములకును మూలము. ఈ యాశాపిశాచ మావహించిన వానికి యుచ్చనీచవిషయపరిజ్ఞాన మడఁగంటిపోవును. ఈ ప్రపంచ మంతయు వాయువువలె యాశతో నిండియున్నది. వాయువు లేని స్థలము లేదు. ఆశలేని ప్రాణి లేదు. అట్లేదియేని యుండుట తటస్థించినచో నదియే పరమాత్మస్వరూప మని నిస్సంశయముగా జెప్పవచ్చును. ఆశయొక్క ప్రభావ మసర్వచనీయమైనది. అమోఘమైనది. అద్భుతమైనది. పిపీలికాది బ్రహ్మపర్యంతముగూడ నాశకు దాసులుగానివారు లేరు. సర్వప్రాణులును దనకు వశ్యులై, దాసులై, లోనినలై పడియుండునట్లొనరించుకొనుగొప్పశక్తి యీ యాశకు గలదు.

పిపీలికలు వసంతకాలమునం దత్యధికశ్రమలకోర్చి తమ
కనువగునాహార మమితముగా గూర్చుకొను టెందులకు ?—
వర్షకాలమునఁ దమతమ బొఱియలు దాఁటి యీవలకు
రానక్కఱలేకుండ సుఖింపవలయు ననెడి యాశతో—సర్ప
ముఱిగలుగ్రక్కుచు దఱుముచుండ మనుజుఁడెందులకై యొగ
ర్చుచుఁ బరుగిడుచున్నాఁడు ?—ప్రాణములు దక్కించుకొన
వలయు ననెడి యాశతో—ఉరగ మెందులకై వానినిఁ
దఱుముచున్నది ?—తన కకారణముగా నపకారము సల్పిన
యామండగీడునకుఁ దిరిగి యపకృతి సలిపితీరవలయుననెడి
క్రోధముతోఁగూడిన యాశతో—అర్ధరాత్రమనక—అపరరా
త్రమనక—పట్టుఁబడుదుమేమో యనుభయము లేశమైనను
లేక—ప్రాణములకుఁ దెగించి చోరుఁడెందులకై యింటికిఁ
గన్నము ద్రవ్వుచున్నాఁడు ?—ధనార్జన మొనరించి సుఖింప
వలయు ననెడి దురాశతో—మానాభిమానములు విసర్జించి
సిగ్గుబిడియములు గంగ కర్పించి—నానాజాతులయొక్క హేయ
మైన యెంగిళ్ళఁ దినుచు—లేనిమోహము దెచ్చిపెట్టుకొని
మానమమ్ముకొనుటకై వేశ్య యెందులకు సిద్ధపడుచున్నది?
స్వేచ్ఛాజీవన మొనరింపవలయు ననెడి పేరాశతో—ముది
మియందు సుఖపడవలెనను నాశతో—నిశితాయుధములు
దాల్చి భీకరరణరంగమున సైనికుం డేలయురుకుచున్నాఁడు?
గెల్చి జయలక్ష్మినైనను చచ్చి రంభాసంభోగమునైనను బొం

దపలయున నెడి యాశతో—కష్టనిష్ఠురముల కోర్చి—తనసౌ
ఖ్యమును దృణప్రాయముగా నెంచి—ఇల్లువాకిలివీడి—బంధు
మిత్రాదులను విసర్జించి—ప్రాణములకన్న మిన్నయగు ధన
లక్ష్మి నావలకుఁ ద్రోచివైచి—సర్వసంగపరిత్యాగ మొన
రించి—నిద్రాహారములు లెక్కసేయక—కారాగారాది శిక్ష
లకు వెఱువక—శక్తివంచనలేక—ధరణీశునితో ధర్మయుద్ధ
మునకై మానవుఁ డేల తలపడుచుండెను ?—ధర్మమును
నిలువఁబెట్టి యధర్మమును గూకటివ్రేళ్లతోఁ బెల్లగించివైచి
ప్రజలను సుఖపెట్టవలయుననెడి యాసతో—వేయేల ?—
పరమేశ్వరుఁ డనంతకోటి జీవరాసులను సృష్టించుచు—లయ
మొనరించుచు—ఎన్నియో పాట్లుబడుచుండు టెందులకు ?
ఆనందింపవలయు ననెడియాశతో—

రాజు రాజ్యపాలన మొనరించుట—అధికారి లంచ
ములకాసించుట—తనయుఁడు తండ్రినిదూషించుట—తమ్ము
డన్ననెదర్కొనుట—కోడ లత్తగారి కతిపిధేయురాలై యుం
డుట—భార్యభర్తను పరాభవించుట—భర్త భార్యను
విసర్జించుట—ఒకరిమాట లొకరికి నచ్చకుండుట—వృక్ష
ములు చిగర్చుట—మధుమక్షికములు బుర్వుపువ్వున కెగు
రుట—వర్తకుఁడు మోస మొనరించుట—న్యాయవాది
యన్యాయవాదియగుట-కూలివాఁడు మాటలనుమోయుట
కూటసాక్ష్యము లొసఁగి పొరుగువాని యథఃపతనమునకు

మనుజుఁ డాకాంక్షించుట—పాప మని తెలిసియు దుర్మా ర్గము లాచరించుటకు సంపన్నగృహస్థుఁడు వెనుదీయకుండుట ఆత్మ స్తవము పరనిందజేయుట—నిరపరాధులగు బీదవారి నకారణముగ భాగ్యశాలి పీడించుట. మునులు తపం బొనరిం చుట—దేవతలు తత్తపోవిఘ్న మాపాదింపఁజూచుట—ఇరు గుపొరుగువారు పెట్టుబాధలనుండి తప్పించుకొనుటకై మను జుఁడు ప్రయత్నించుట—ఏయభిప్రాయముతో ?—ఏదియో యొకవిధమగు నాశతో—ఆశయే యిన్నిటికిని మూలకార ణము.

భూమి గుండ్రముగా నున్నదను టెంతసిద్ధాంతమో-- పుట్టినవాఁడు గిట్టు టెంతసత్యమో—దినకరుఁడు పూర్వది గ్భాగమున నుదయించు టెంతనిశ్చయమో—కీటకపక్షులు గాక తక్కుంగల ప్రపంచంబంతయు నస్థిరంబను టెంతయథా ర్థమో—సర్వకార్యంబుల కాశయే మూలాధార మనుటంత సత్యము. ప్రతికార్యంబునకును—ప్రతి విషయంబునకును-- ప్రతిదానికిని—ఆశయే కారణము. అట్టియాశను వర్ణింప నేరితరము ? ఆశ! ఆశ!! ఆశ!!! ఆయాశ యంతరించినపుడే ప్రపంచ మంతరించును. కాని యిందున్న సత్య మేమనఁగా బ్రపంచ మంతరింపకుండ యాశమాత్ర మణుగంటను అట్టి యాశ ప్రతివ్యక్తికిని దినదినాభివృద్ధి యగుచుండును. ఆయాశ నిరాశమైనప్పుడే క్రోధపిశాచము జనించును. క్రోధము

మంచి చెడ్డ లెఱుఁగదు. క్రోధ మావహించినవానికి యుక్తా యుక్తజ్ఞాన ముండదు. సర్వమును క్రోధస్థానమై కన్పట్టును. అది యావహించిన వానిచే గొంపలుఁ గాల్పఁ జేయును. కూల్పఁజేయును. నిర్భయముగా హత్య లొనరింపఁజేయును. ఇది యది యననేల? సమస్త పాపకార్యంబు లొనరించి తీరును. ఆశాపిశాచమును, క్రోధపిశాచమును నక్కసెల్లెం డ్రేమో యెవ్వరెఱుఁగుదురు?

---

## ద్వితీయతరంగము.

---

"హా! రక్షింపుఁడు. రక్షింపుఁడు."

అవి కృష్ణపక్షపుదినములు. ఇంకను బాగుగాఁ జీఁక టిపడలేదు గాని కొంచెము నిదానించి చూచినఁగాని యెదు టివ్యక్తిని బోల్చుకొనలేనంతటి చీఁకటిమాత్రము వచ్చినది.

ఇట్టిసమయంబున నొకసుందరాకారుండగు పురుషుఁ డప్పుడే వచ్చుచున్న నూనూఁగుమీసముల దువ్వుకొనుచు, చేతిలోనున్న పేడిపొన్నుబెత్త మొక్కొకమారు గిఱ్ఱునఁ ద్రిప్పుచు, నేమేమియో కూనిరాగములఁదీయుచు, మధ్యమ ధ్యమాటాడక నిలువబడి వచ్చెడివారిని నిదానించి చూచు చు, తా ననుకొన్నవారుగారని నిస్పృహా వహించుచు, తన లో దానేమియో గొణుగుకొనుచు, నిటునటు "పచారు" చేయుచు నంతలో "జిరాకు"పడి రాజబాట విడచి సోపాన

ములగుండ తటాకపు గట్టుపైకి బోయి యటనుండి యిటు నటుఁజూచి:—

"అయ్యో! అంత కంతకు జీఁకటి వృద్ధియగుచున్నదే! నేఁడామె జలసంగ్రహణార్థమై రా దలఁచుకొనలేదా యేమి చెపుమా? అట్లయిన, నాముసలిముండ నన్నిసమయంబున నీప్రాంతమం దేలయుంచ మనును? నే నింకను రానను నపోహామెయి ముదుసలియే యాలశ్యం బొనరించియుండునా? లేక, నాయభిప్రాయ మెఱుంగఁజేయఁ బోయిన యాయవ్వ నాకన్యారత్న మీసడించి యావలకుఁ బొమ్మని యదలించి యాపె వెంటవచ్చుట కనుమతింపకయుండునా? అట్లేమైన నావృద్ధాంగనమైన నీపాటి కిరుదెంచియుండవలసినదేగదా? ఒకానొకవేళ వారువచ్చుట కేమైన నభ్యంతరము గలిగియుండవచ్చునా? ఎచ్చటికైనను బోవుట కభ్యంతరము గల్గినఁ గల్గవచ్చును గాని జలసంగ్రహణార్థ మెట్టియభ్యంతరము గల్గియుండును? దాని కెట్టియభ్యంతరమును గలుగవలసిన పనిలేదే......"

ఇట్లనుకొనుచు నాతఁ డారాజబాటవైపుఁ జూచెను. వెంటనే యేమాలోచించుకొనియెనో యేమోగాని యించుక పొడిదగ్గు దగ్గి సోపానముల గుండ నీటిచెంతకరిగి మోఁకాటిలోతువఱ కరిగి యచ్చోనాఁగి ముఖప్రక్షాళన మొనర్చుచుండెను.

ఇంతలో నిరుపురుకాంతలు భుజములపై బిందెలుంచు కొని యేమేమియో మాటలాడుకొనుచు, మధ్యమధ్య నవ్వు కొనుచు నాతటాకముననే జలసంగ్రహణార్థమై వచ్చుచుండిరి.

మొ. కాం—అదిగాదే! "విధవనాగన్న కాబోలు వెలఁదిమగఁడు" అనునట్లు మృణ్మయపాత్రలకైన దిక్కు లేని నాగమ్మకుమారుని బెండ్లియాడి యేమిసుఖించెదవే?

రెం. కాం—అవ్వా! నాగమ్మకుమారునివల్ల నీసామెత యన్వయింపదుగాని—నాగన్నవల్ల నీసామెత సార్థకము గును. అని నవ్వుచు పల్కెను.

మొ. కాం—యీపకుచు వాళ్ళు యుక్తిగా మాట్లాడ గలరు. నే నట్లుమాట్లాడఁగలనా? అట్లయిన నీకు నాగన్న నచ్చలేదనుమాటయేనా?

రెం. కాం—అవ్వా! నీవడిగితివి గనుక చెప్పెదను. నాకేగాదు. మానవతియగు యేకాంతకును నాతనిని బెండ్లా డుట కిచ్ఛజనింపదు.

మొ. కాం—ఎందుచేత?

రెం. కాం—డబ్బులేకున్నను మనసుకలిసిన మగనితో గాపుర మొనర్పవచ్చునుగాని—

ఇంతలో వారిరువురును నీళ్ళలోనికిదిగిరి. మొదటది గిన పురుషుఁడింకను నీళ్ళు బుక్కిలించుచు నేయుండెను. వీనిని గాంచియే యారెండవయువతి యంతవఱకు మాట్లాడి యా

పైన మాట్లాడక తలవాల్చుకొని బిందె తోల్చుకొనుచుం డెను.

నీళ్లు పుక్కిలించుచున్నపురుషుఁ డాయవ్వను బోల్చి "అవ్వా! ఆబిడ యెవరు" అని యడిగెను.

"ఎవరు బాబూ! వెంకన్న గారినాగన్న వా? ఇంతప్రొద్దుబోయి యెచ్చటనుండి వచ్చుచుంటివి నాయనా?" అని యవ్వ యనెను.

పురు—నేనా? పొలమునుండి వచ్చుచున్నాను. ఆబిడ యెవరో చెప్పితివిగావు.

"ఈపెయా? బులి వెంకమ్మగారితనయ. కాంతమ్మ." అని యావృద్ధాంగనయనెను. "ఓహూహూ! కాంతమ్మా! క్షేమముగానున్నావా?" అని యాయువకుఁడు పలుకరించెను. ఆవాక్యమున కే కారణముచేతనో కాంతమ్మ సమాధాన మీయక బిందెతోల్చుటమాని నీళ్లనుముంచుకొని గుభీమని బిందె నెత్తుకొని మెట్లెక్కుచు "అవ్వా! బాగుఁగాఁ జీఁకటి పడినది. రమ్మ. పోదము" అని పిలచెను.

"కాంతమ్మా! మాటాడిన నోట వరాలుగారునా? అడిగినదానికి సమాధాన మీయకూడదా? ఆసంగతి పోనిమ్ము. నన్నుగుఱించి యీయవ్వతో మాటాడుచు "డబ్బులేకున్నను మనసుకలిసినమగనితో గాపురముఁ జేయవచ్చును గాని" అని యూరకుంటివి. "ఆపైవాక్యముగూడ పూర్తిజే

యము." అని యాయువకుఁడనియెను. ఆబాలిక యేమియు మాట్లాడకుండగనే తటాకపుటొడ్డుపైకిఁ బోయెను. ఆయువకుఁ డదిగాంచి చొరవతో నామెముందునకు వచ్చి నిలువంబడి "బాలా! నన్నుఁగూర్చి యనినవాక్యమును ముగింపకుండ నీవు వెడలుటకు వీలులేదు. ఆవాక్య మెట్టిదైనను దానియే పూర్తిజేసి వెడలిపొమ్ము. నిన్నడ్డుకొనను. చెప్పుము. ఆవాక్య మేదియో పూర్తిగాఁ జెప్పుము" అని యాయువకుఁడనియెను.

"నన్నిట్లన్యాయముగా నడ్డుకొని వేధించితివేని నలువురితోఁడను జెప్పి నీకు బుద్ధి జెప్పించెదను. మర్యాదగావదలితివా నీమర్యాద గాఁచెదను మాటాడక మర్యాదగా దారినిమ్ము" అని ఆకాంతమ్మ యనెను.

"నీయిష్టమువచ్చినవారితో జెప్పుము. నాకు భయము లేదు. నిన్నుఁ బెండ్లాడవలయు నని నాకున్నది. నీతండ్రి బీదవాఁడుగనుక మాకుఁ దగినకట్నమియలేఁ డని మావా రంగీకరింపకున్నారు. వారిమాట నేను లెక్క సేయను. నీకంగీకారమైనచో నిన్ను బుర్ర్వలలో బెట్టి పూజింపవలయు ననుకొంటిని. నీ విప్పుడేదియో యస్పష్టముగ వాదించుచుంటివి. ఆవాదముఁ బూర్తిచేయుము." అని నాగన్నయనెను.

కాంతమ్మ మాట్లాడక తప్పించుకొని పోయెను.

వెంటనే నాగన్న మఱలనద్దుకొని చటాలున ధైర్యముతో నామె చేయిబట్టుకొని "మాట్లాడకుండ బోయెద వెందుచేత ?" అనెను.

కాంతమ్మ గడగడవడకిపోవుచుండెను. భుజముపై నుండి బిందెజాఱి యాసోపానములపైఁ బడి టం, టం, ట టం టం ట యనుశబ్దము జేయుచు జలములలోనికి బోయెను. కాంతమ్మ వలవలనేడ్చుచు "పాపహృదయా! నన్ను ముట్టుకొనుటకు నీ వెవ్వఁడవు? నీ విదివఱకెన్ని సంసారఘాత లొనర్చితివో లెక్కయున్నదా? అట్టి నిన్నెఱింగినంతవఱ కేకన్యయైన వివాహమాడుట కంగీకరించునా? ఛీ! ఛీ!! అవ్వా! ఈదుర్మార్గుని మందలించి నన్నింటికి దోడ్కొనిపొమ్ము." అనెను.

కాంతమ్మ నెట్లైనను దోడ్కొనివచ్చి నాగన్న కప్పగించి బహుమానముఁ బడయఁదలంచినయాయవ్వ కాంతమ్మ నిప్పుడు రక్షించునా? పాప మాబాలిక కిది వృథాయాశగాదా? ఆహాహా! ఇట్టి చెడిపె లీవిశాలప్రపంచంబున నెందఱున్నారో గదా?

"అవ్వా! చెంతకువచ్చితివేని యొక్క 'లెంపకాయ' తినవలసివచ్చును. రాకుము" అని హెచ్చరించి "ఓ అవివేకురాలా! బుద్ధిలేదా? నన్ను నిందించెద వేమి? పెంకిమాటలనుచుంటివే. నిన్నిక్కడేమి చేసిన నెవరుదిక్కు? నీ కిష్టము లేకు

న్నను నాయభీష్ట మిప్పుడే తీర్చుకొందును చూడుము." అని హెచ్చరించుచు నాగన్న యామెను బిగ్గఁగౌఁగిలించుకొనఁ బోయెను. కాని కాంత తన్ను లొంగక బిగ్గఱగా నేడ్చుచు దప్పించుకొనుచుండెను.

అబల యెంత వఱకని తప్పించుకొనఁగలదు? ఎట్టకేల కామె యాతనిచే జిక్కి హా! రక్షింపుడు!! రక్షింపుడు!!! అని కేకలువైచెను.

దిక్కులేనివారికి దేవుఁడే దిక్కుగదా? బాటగుండ వెడలుచున్న పురుషుఁడొకఁ డీయాక్రందనమును విని చటాలున నక్కడకువచ్చి నాగన్న వెన్నుపై "దబదబ" గ్రుద్దులవర్షమును గురిపించెను. నాగన్న పడిపోయెను. ఆబాలి కాపరోపకారపారీణుని గూర్చి యెంతయో సంతోషించెను.

# దురాశ

అను

## ఆశాపిశాచము.

## మొదటిభాగము.

### మొదటిప్రకరణము.

#### హత్య.

ఆదినములలోఁ బెద్దాపురంబున "శ్రీలక్ష్మీ టూరింగు సినీమా" కంపెనీయొకటి చిత్రవిచిత్రములగు ఫిలుములఁ దెప్పించి ప్రదర్శించుచుఁ బ్రజల కమితానందము గూర్చుచుండెను. దినమునకు రెండాటల చొప్పున బ్రదర్శింతురు. నేఁటిప్రదర్శనమొక విచిత్రమగు ప్రదర్శనము. నేఁడు "ఒకముద్దుఖరీదు 5000 పౌనులు" A kiss is wotrh £ 5000) అను కథ ప్రదర్శింపఁబడుచున్నది. కథ చాలబాగున్నదనువదంతి ప్రబలముగా నున్నది. దానికితోడు "అఖరు టిక్కట్టొకయణా" మాత్రమే. ఈకథసంగతి విని చుట్టుపక్కలనున్న పల్లెల వారును, చామర్లకోటనివాసస్థులును వచ్చి చూచిపోవుచుం

డిరి. చూచినవారి యానందమునకును, చూడదలచుకొను వారి యుబలాటమునకును మేర లేకుండ నుండెను.

నేఁడు సినీమా రెండవయాటగూడ విడచిపెట్టుతరుణ మైనది. కరున్న బళ్ళవారందఱును లేచుచుండిరి. ఇంకను లేవవలసినవారిని లేపుచుండిరి. ఇంతలో సినీమా విడచిపెట్టిరి. బిలబిలలాడుచు జన మీవలకు వచ్చిరి. స్నేహితు లొకరినొకరు పిల్చుకొనుచుండిరి. ఆగు మాగుమని కేకలువైచు చుండిరి. ఒక టేగోల. ఒకరిమాటయొకరికి వినబడుటలేదు. ఎట్లో కలసికొనవలసినస్నేహితులను గలసికొని యెవరి యిండ్లకు వా రరుగుచుండిరి.

ఒకవీధివారే నలుగురైదుగురు గలసికొని నడచుచు నిట్లు మాట్లాడుకొనిరి.

1. మామంచికథరా! ఇంగ్లీషుఫిలు మైనదిగాని, యే బొంబాయిఫిలుముకంపెనీవారిదో యైనచో యింతకంటె వేయిరెట్లు బాగుండును.

2. వీరరాఘవా! బొంబాయికంపెనీవా రింతకంటె పొడిచివేయుదురటరా? యాక్షన్ను యింగ్లీషువారివే బాగుండును. అందులో కథానాయకురా లగు మిస్ రుడాల్ఫునోసా యగము చూచితీరవలసినదే. మంచి రూపసి. అది చేసిన యాక్ష నత్యద్భుతముగానున్నది. ఈఫిలుము మాష్టరు పీస్

ఆఫ్ ది ఫిలుమ్సు (Master piece of the films) అని నిస్సందేహముగా చెప్పవచ్చును

3 దానిరూపమున కెంతమంది ముగ్ధులైపోయిరిరా! కనబడినవాని కెల్ల శిరఃక్షౌరము జేయుటయే దానిపంతు.

4 ఒకడికి గొరిగినవిధముగా నింకొకడికి గొరగకుండ నెంతమందికి గొరిగిందిరా బాబూ!

5. ఇదిగో! కుందనలాలుగూడ సినీమాకు వచ్చెనే. ఏమోయి కుందనలాలూ! సొంతడబ్బా? ఎవరినైన త్రినైనా రుద్దితివా?

కుంద—ఒకరినెత్తిని రుద్దడ మేమికర్మము. ఈ వేళ రెండాటలకీ కూడా వెళ్ళాను.

1. అబ్బో! కాలాని కేదో విపరీత మున్నదన్న మాట యే. నీవు సినీమాకు వెళ్లుటకు మీమామ యంగీకరించినాడా?

కుంద—నాగన్నా! మామామ నావిషయములో నెన్నటికిని లోపము చెయ్యడు. నేను సినీమాకు వెళ్ళెదనని చెప్పగానే మెనిమిదణా లిచ్చెను. కథంతా చాలా బాగున్నదనుచుండుటచే రెండుమార్లు చూడవలయునని రెండుపావులాలిచ్చి రెండుమార్లును జూచితిని.

వీర—సూరయ్యా! వాళ్ళమామ వాడికి లోపము చేయునా? చేసి యింకెవ్వరికి పెట్టును. ఆతనికి వెళ్ళాము,

పిల్లలు యెవరూ లేరు. అన్నదమ్ములసలే లేరు. ఆతని తోబుట్టువు కుమారుఁడీతఁడొక్కఁడే గదా యుండెను. ఆతని యనంతర మాతని యాస్తియుఁ గుందనలాలునకే చెందవలయునని విల్లునామా రిజిస్టరీ కూడా చేయించెను.

సూర—అయితే సూత్రధారా! నీ నాయనయుండఁ గొమరుఁడు బ్రదికియుండఁగాఁ బెట్టెలోని డబ్బు పైకి పోవుట కంగీకరించునటరా?

నాగ—వాళ్ళ మామను అడిగితే దానికి కోపము వచ్చునేమో యూరకొనుము.

కుంద—మామామను నేనడుగుకోయి మీరంతా తిట్టెదరు? డబ్బుకాపేక్ష మెవరికి లేదు?

సూర—ఓ యింటి వీరరాఘవా! చూచితివా వాఁడి యభిమానము. కుందనలాలూ! అంటే నీకభిమానము గాని మీమామగారు లక్షాధికారి గదా? ఉత్తరకుస్త్రా తెనిబట్ట యొక్కటైనను మీమామ కున్నదా?

కుంద—ఏడ్చినట్లే యున్నది. మామగారు బయటకు వెడలవలసినపని లేదు. కనుకాతని కిష్టమువచ్చిన వస్త్రములు ధరించును. ఎట్టిపనియున్నను నన్ను గ్రామములోనికి బంపుచుండును గావున నాకు మంచిబట్టలు కుట్టించును. దానిలో తప్పేమియున్నది?

వీర—నీబొంద! నీకైనను రూపాయకుఁ బదిగజములకుఁ దక్కువైన గుడ్డ నెప్పుడైనను గొని యిచ్చాడా? వెఱ్ఱిమొగమా! లేనిపోని యభిమాన మెందులకు?

కుంద—ఉన్నమాటంటే మీకభిమానముగా గాన్పించుచున్నది గాని—నిజము గ్రహింపలేకుండిరి. గజము పది రూపాయలకుఁ గొన్నను—పదిగజము లొక్క రూపాయకుఁ గొన్నను నుపయోగ మొకటియేగదా? లక్ష లున్నవని లక్ష్యము లేకుండ ఖర్చుపెట్టినచోఁ గ్రియ కక్షయపాత్ర సిద్ధము. ఎంతపొదుపుగా వాడుకొనిన నంతమంచిది.

నాగ—కుందనలాలు మేనమామయగు మాధవలాలు కన్నెయాకు లెక్క చదివినవాఁడూ? వీనిగోల మనకెందులకు గాని ప్రొద్దుపోవుచున్నది పోవుదమా సూరయ్యా!

వీర—ఇచ్చటనుండియే వెళ్ళవలయు ననుమాట యేమి? పైసందునుండి పోఁగూడదా?

నాగ—ఇప్పటికే ప్రొద్దుపోయినది పైకిరాను. ఇచ్చటినుండియే మళ్ళెదను

కుంద—అగును. వృథాయాలస్య మెందులకు? పొమ్ము.

*

నాగన్న వెడలిపోయెను. తరువాత నామువ్వురును గొంతవడి కరిగి యచ్చటనుండి ప్రక్కసందునకు మరలిరి.

ఆసందులో మూఁడవయిల్లే కుందనలాలు మేనమామయగు మాధవలాలుది. మిగిలినవారియిండ్లింకను దూరము. అందుచేఁ గుందనలాలు వారిరువురియొద్దను సెలవుదీసికొని గుమ్మముచెంతకు వచ్చి "మామా! మామా!!" అని పిలచి తలుపుఁదట్టెను. తలుపులోపలగడియ వేసి లేదుకాఁబోలును. తట్టుటతోడనే తలుపు లోపలకుఁ బోయెను. "తలుపు తెఱచియున్నదేమా?" అని సంశయించుచు నాతఁడు లోనికరిగి చూచెను. అచ్చటనుండెడి దీపము జ్యోతివలె వెలుఁగుచుండెను. మిగుల తగ్గించియుండవలసిన దీపము హెచ్చించియుండుట కేమి కారణమో యని సంశయించుచుఁ గుందనలాలు ప్రక్కగదిలోనికరిగెను. ఆతఁడు లోగుమ్మములో నడుగుబెట్టగనే కాలికి తడి తగిలినది ఏమో యని చూచెను. ఏమున్నది? రక్తము. రక్తమును జూడఁగనే పాపమాతఁడు కెవ్వున నార్చెను.

ఇప్పు డిప్పుడే కుందనలాలును విడచి ముందునకుఁ బోవుచున్న వాతని హితులీ కేకలను విని నిర్ఘాంతపడి చూచుచుండిరి. ఆకేక లెచ్చటివో వారికించుకంతయు దెలియుట లేదు.

"హాత్య! హాత్య! హాత్య" అని యఱచుచుఁ గుందనలాలు వీధిగుమ్మమువఱకు వచ్చి పడిపోయెను.

ఆకేకలు విని వీరరాఘవరావును, సూరయ్యయును బింబిం వెనుకకు మఱలి మాధవలా లింటికి వచ్చి చటాలున లోపలికిఁ బోవుచు వీధిగుమ్మములోఁ బడియున్న కుందనలాలును గాంచి మెల్లఁగా లేవదీసి లోనికి దోడ్కొనిపోయిరి. అట్లు దోడ్కొనివచ్చిన కుందనలాలు నొకచో బరుండఁబెట్టి యచ్చట వెలుఁగుచున్న దివ్వెను దీసికొని తెఱచియున్న పక్కగదిలోనికి బోయి చూచెను. ఏమున్నది? ఇల్లంతయు రక్తమయము. ఇల్లంతయు రక్తమయమయి యుండుట కేమి కారణమాయని చూచెను. మాధవలాలు యినుపపెట్టి సమీపమునఁగల పరుపుపై చచ్చి పడియున్నట్లు స్పష్టముగాఁ గన్పడుచుండెను. పక్కంతయు రక్తముతో నిండియుండెను. ఇనుపపెట్టె బాఱుగాఁ దెఱచియుండెను. జ్యోతివలె దీపము వెలుఁగుచున్నను నాయగారమంతయు రక్తమయమగుటచే చూచుటకు భయముగుచుండెను. కర్కశహృదయులు దక్క తదన్యులు రక్తమును జూడఁగలరా?

"ఇంక చూడవలసిన యగత్యము లేదు. సూరయ్యా! ఘోరమైనప్రమాదము జరిగిపోయినది. లక్ష్మీపుత్రుఁడగు మాధవలాలును దురాశాపీడితుం డెవ్వడో నిష్కారణముగా వధించియున్నాఁడు. ఎంతదౌర్జన్యము జరిగినదో చూచితివా? ఇనుపపెట్టె గూడ తెఱచియున్నది. ఎవ్వరో యీతనిని వధించి ధనమంతయుఁ దస్కరించుకొని పోయినట్లున్నారు.

పాపము కుందనలా లిప్పుడు నిరాధారుఁడై పోయెను. మన మిప్పు డాతనికి సహాయమొనర్పక తప్పదు. మన మిప్పుడు ముఖ్యముగాఁ జేయవలసిన పని పోలీసువారిని దీసికొనివచ్చి యీ ఘోరదృశ్యమును జూపించి యీ నేరస్థులను గనిపెట్టు డని ప్రార్థింపవలయును. పాప మీ కుందనలా లెంతలో నెంతనిర్భాగ్యుఁడై పోయెనో జూడుము. నే నీతనిని గనిపెట్టి కొని యుండెదను. నీవు శీఘ్రముగా వెడలి పోలీసువారిని దీసికొనిరమ్ము. జరుగురుగా వెడలుము. కాలహరణ మొనరింపకుము” అని వీరరాఘవరా వనియెను.

వెంటనే సూరయ్య పోలీసువారికొఱకై వెడలి పోయెను.

వీరరాఘవరావొనర్చిన సపర్యలతోఁ గుందనలాలు నకు బాగుగా స్పృహవచ్చెను. కుందనలాలు వచ్చియురాని స్పృహతోడనే దన మేనమామ చచ్చి పడియున్న గదివైపు జూచి “మామా!” అని యొక్కఱపఱచి మరల మూర్ఛిల్లెను.

పాప మా కుందనలాలువిచారమును వర్ణింప నేరి తరము? చిఱుతరబాల్యమునుండియుఁ దన్ను చేతిలోఁ బెట్టుకొని మెట్టిలోకము రానీయకుండ “కంటికి రెప్ప”వలె సర్వవిధముల రక్షించుచు, తనకొఱకై - తనక్షేమమునకై - సర్వవిధముల పాటుఁబడుచు వచ్చిన తనమేనమామను బలవ

స్మరణమొందినట్లు గాంచినపుఁ డాతనిస్థితి యెట్లుండునో వర్ణిం పఁగ సాధ్యముగదా? పాపము! కుందనలాలు తల్లిదండ్రుల నెఱుఁగఁడు. ఆతనికట్టిలోపము గలుఁగకుండ మాధవలాలాతని ననేకవిధముల సంరక్షించెను. మాధవలాలుయెడలఁ గుందనలాలునకుఁ గూడ పితృప్రేమ కలదు. ఎట్టిలోపమును లేక ఎట్టి యెఱుకటికయును లేక వర్ధిల్లుచున్న నీకుటుంబములో వృద్ధుండగు మాధవలాలు బలవన్మరణపుఁ బాలబడియెను. ఇంక కుందనలాలునకు దిక్కెవ్వరు? నిరాధారుఁడైపోయిన కుందనలాలున కిప్పుడు కుత్తుకబంటి విచారముగాక యింకేమున్నది? కటకటా! పగవారికైన దుర్భరావస్థ వలదు... ... ... ... ... ... ... ...

సూరయ్య చెప్పిన సమాచారమును విని పోలీసు వారలు దెంచిరి. వీరరాఘవరావు వారి నందఱను లోనికిఁ దోడ్కొని పోయి యా ఘోరదృశ్యమును జూపించెను. ఇప్పటికి కుందనలాలునకుఁ గూడ బాగుగా స్పృహ వచ్చుటచే లేచి కూర్చుండెను. పోలీసువారి యడావుడి—కుందనలాలు యేడ్పు—విని యిరుగుపొరుగువారు గూడ లేచి మాధవలాలుహత్య విని యెల్లరును లోనికి రాఁదొడంగిరి. లోని కితరులు రాకుండఁ దగిన యేర్పాటులు గావించి, కుందనలాలు నూరార్చి, పోలీసువారా గదినంతయు బరిశోధించిరి. వారు పాఁడీలగదియం దేమియుండును? ఒక ప్రక్క యినుపపెట్టె- దానిసమీపమున

సుంద—ఆటకును- ఆటకును మధ్య ముప్పావుగంట వఱకు సమయముండునుగదా ? ఈలోపున నింటికివచ్చి మీ మామను సెలవేలపొందలేదు?

కుంద—అడిగినచో మా మామ సెలవీయఁడు.

సుంద—సినిమా విడచిపెట్టగనే యింటికివచ్చితివా ?

కుంద—అగును. నేనును సూరయ్యయు వీరరాఘవ రావును గలసియే వచ్చితిమి.

సుంద—మీరు ముగ్గురును నొక్కచోటనే కూర్చుంటిరా ?

కుంద—వారెక్కడకూర్చున్నారో నాకుదెలియదు. ఈవల కలుసుకొన్నాను.

సుంద—నీవు వచ్చునప్పటికి తలుపులు మూసియున్నవా ? తెఱచియున్నవా ?

కుంద—మూసియేయున్నవిగాని లోన గడియవేసిలేదు.

అని జరిగినసంగతియంతయు జెప్పెను. సుందరరావంతయు నాలకించి- "వీరికిని నీకును జిరకాలపరిచయమా?" అని ప్రశ్నించెను.

కుంద—మా పరిచయము అంతముఖ్యమైనది కాదు. ఎప్పుడైనను గలసికొనునప్పుడు వోహోయనిన నోహోయని యనుకొనెడివారమంతియే.

సుంద— మీకీయూర నెవరైనను బంధువులున్నారా?

కుంద—మాకులస్థులు గలరుగాని బంధువులు లేరు.

సుంద—మీమామకు వివాహమైనదా ?

కుంద—మాయత్తపోయి రెండేండ్లయినది.

సుంద—వారనపత్యులా ?

కుంద—అవుఁగా !

సుంద—సంతాన మేమియు లేదా ?

కుంద—లేదుగావుననే తనయావదాస్తియు నాకుఁ జెందునటుల విల్లువ్రాసి రిజిష్టరుచేయించెను.

సుంద—నీవు మీమామ కసరాగా బనిచేసెడి వాఁడవా ?

కుంద—మాకు బోలెడంత వడ్డీవ్యాపారముగలదు. పెరస్థలంబునఁ బనిచేయు టేమికర్మము.

సుంద—నీకు వివాహమైనదా ?

కుంద—లేదు.

సుంద—నీకిప్పు డెన్నవయేఁడు ?

కుంద—ఇఱువదియొకటవ వత్సరము.

సుంద—నీకింతవఱ కేలవివాహముగా లేదు ?

కుంద—కాకినాడలోని కేసరిలాలు కుమార్తెయగు కిశోరి నిచ్చుట కేర్పాటులు జరిగినవి. ఇంతలో నాప్రారబ్ధ మిట్లున్నది.

సుంద—ఈగ్రామములో మీ కెవ్వరితో నైన విరోధ
ముగలదా ?

కుంద—మాకు పరులతో విరోధ మేలవచ్చును ?

సుంద—అదేమి మాట. ఇచ్చిపుచ్చుకొనుచోట- వడ్డీ యెక్కువతీసికొనుచోట- వడ్డీమానవలసినచోట- ఏసందర్భమున నైనను విరోధము రావచ్చును.

కుంద—అట్టివిరోధము లెప్పుడును రాలేదు.

సుంద—పద్దు లెవరువ్రాయుదురు ?

కుంద—పద్దులు నేను వ్రాయుదును. సౌమ్యి మా మామ జూచుకొనును.

సుంద—నేఁడు పగ లెల్ల నీ వింటియందే యుంటివా?

కుంద—ఉంటిని.

సుంద—వ్రాయవలసిన పద్దులన్నియు వ్రాసితివా ? కొన్ని మిగిలెనా ?

కుంద—అన్నియు వ్రాసియే సినీమాకు వెడలితిని.

సుంద—ఒక్కమారు చూపించెదవా ?

కుంద—ఆహా ! చూపించెదను.

వెంటనే కుందనలాలు చిఠా జూపించెను. కట్టకడపటి రెండుపద్దులు గాక తక్కినపద్దులన్నియుఁ గుందనలాలుదస్తూరీతోనే యున్నవి. ఆకట్టకడపటనున్న పద్దులు జదివిచూచెను. అం దిట్లున్నది.

ఖ పాతూరి వీరన్నకు నోటుమీద బదులు 25-0-0.

జ్మ షరతులుకుదురక సామ్మీయనందున డిటో వల్లవసూలు ...... 25-0-0

అని చదివి "ఈదస్తూరీ యెవరిది ?" అని ప్రశ్నించెను బాగుగా పరికించిచూచి "ఇది మా మామవ్రాసినదే" అని కుందనలాలనెను.

సుంద — ఈపద్దులు నీవుండగనే మీమామవ్రాసెనా?

కుంద — లేదు. నేను విడచినతరువాత నీతఁ డవ్వాస కువచ్చెఁగాఁబోలును.

సుంద — ఇదివఱ కెప్పుడైన నీతఁడు మీచెంత బదులువాఁడుకొనెనా ?

కుంద — ఇదివఱ కీతనియిల్లు మాకస్వాధీనపుతనఖాలోనున్నది.

సుంద — సాధారణముగా మీరు తనఖాలపై బదుళ్లియరుగదా వీని కెట్లిచ్చితిరి ?

కుంద — మూఁడు సంవత్సరములక్రిందట మాఁకాముదపుపిండివరక ముండెడిది. అప్పుడీవీరన్న మా చెంత పాతిక బస్తాలపిండి "యరువు" వాడెను. అట్లిచ్చుటకు ముందు మేము పిండినిచ్చుటకును, వానికి పండినపంటలో మూఁడవభాగము మాపిండిక్రింద మాకిచ్చుటకును షరతు నేర్పాటుజేసికొంటిమి. వానికి పిండి దండుగయ్యేనేగాని గిద్దెఁడుగింజలు పండలేదు.

అందుచే మాకీయవలసిన మూఁడు [illegible] గపుపంటమింజువలె రోూతనికున్న గృహము "తనఖా" వ్రాసియిచ్చెను. భూస్వా మియగు వారయ్య శిస్తు వదలుకొనెను.

సుంద—అన్యాయము. పంటపండక పోయినచో మీరు నష్టపోవలసినదే. ఇట్టివిపరీతపుమరతు మీ మామకోరుట చేతనే వీరన్న సొమ్ము దీసికొనలేనట్లు దోఁచుచున్నది.

కుంద—కావచ్చును.

సుంద—వీరన్న స్వభావమెట్టిది?

కుంద— అతఁడు బీదవాఁడే గాని మాటనిలకడగల వాఁడు.

సుంద—సరే- ఇప్పటికి గావలసినవిషయములు దెలిసికొంటిని. ఈనుషప్పెట్టె తెఱచియుండుటచే సొమ్మెమైనబోయి నదాయని యనుమానముగానున్నది. రెండునిమిషములలో నిలువఁజూచి చెప్పుము.

వెంటనే కుందనలాలు మనస్సినిమితము గలుగఁజేసికొని దీపముచెంత గూర్చుండి చిఠానిలువదీసి, ఆపైన దస్తునిలువ జూచి—

"అయ్యో! కొంప మునిఁగిపోయినది. చిఠానిలువ రు 47176-5-6 యున్నది. నోట్లుమాత్రము 25000-0-0 లున్నవి. రొఖము 22176-5-6 లున్నూ పోయినవి" అని విచారించుచు జెప్పెను.

సుందరరావు తననోటుబుక్కులో యీసంగతు లన్ని యు వ్రాసికొని, పిమ్మట తానుగూడ నిల్లంతయు శోధించి మాధవలాలు కుందనలాలుపేర వ్రాసి రిజష్టరుచేయించిన విల్లుజూచి సంతుష్టహృదయుడై యచ్చటకువచ్చిన వారిలో గౌరవనీయులగు వారి నైదుగురను లోనికి రప్పించి వారిని పంచాయితీదారులగా నియమించి, పంచాయితీయైనదనిపిం చి, వెంటనే శవమును బరీక్షించుటకై వైద్యాలయమునకుc బంపించి యిట్లనియెను.

"కుందనలాలూ! ఈనేరస్థుని బట్టికొనుట మిగుల గష్టము అయినను విశ్వప్రయత్న మొనరించి యీనేరస్థుని బట్టి శిక్షించి తీరెదు. ఈకఱ్ఱయు, తడుపుcబాతగుడ్డయు, కత్తియు వాని వేయైయుండవచ్చును. వానినిబట్టి నీసొమ్ము నీకు ముట్టజెప్పుదును. పరమేశ్వరుడునీకుc గలుగcజేసిన లోపమును నేను దీర్పలేను గాని పోయినసొమ్ము రాcబట్టగల నను ధైర్యమున్నది. నేcటినుండియే ప్రయత్నించి నేరస్థుని బట్టెదను. ఇంక మేము వెడలెదము." అని పోలీసు వారితో సుందరరావు కఱ్ఱయు, గుడ్డయు, కత్తియు బట్టుకొని వెడలి పోయెను.

సూరయ్య, వీరరాఘవరావులు గూడ విషణ్ణహృద యములతో సిళ్ళకు బోయిరి. కుందనలా లిటునటుc జూచి యినుపపెట్టెవైపు జూచి పొరలిపొరలి వచ్చుదుఃఖ మాపు కొనcజాలక బిగ్గఱగా నేడ్చి మూర్ఛిల్లెను.

## రెండవ ప్రకరణము.

### వీరన్న యెట్టివాఁడు?

భళ్లునఁ దెల్లవారుసరికి మాధవలాలు హాత్యావృత్తాంతమందఱకును దెలిసిపోయెను. ఘోరవార్త వాయువుకంటెను వేగముగా వ్యాపించును గదా?

ఈఘోరవార్త విన్నవారిలో, మాధవలాలుతో వ్యవహారసంబంధ మున్నవారును, విస్తారపరిచయము గలవారును ఉందనలాలును బరామర్శించుటకై వచ్చి పోవుచుండిరి. అట్లు వచ్చినవారిలో గాంతారా వొకఁడు. ఈతఁడు వైద్యుఁడు. అందున మాధవలాలుగృహవైద్యుఁడే. పరామర్శింపకుండ నూరకుండఁగలఁడా? ఈతని పరామర్శ పూర్తియైనపిమ్మ టొక్కక్కవిషయమే మెల్లమెల్లఁగాఁ దెలసికొని యేమేమియో సంగ్రహించుకొని చిన్నదగ్గు దగ్గి యిట్లనియెను.

"భాయీ! ఇందులో నాకుఁ గొన్నివిషయములు దెలియును గాని యిట్టిద్రోహము జరిగెననిమాత్రము తెలియదు. ఇప్పుడైనను నేను తెలిసికొనఁ గలుగుదువా? తనుపుఁ బాతగుడ్డయు, కట్టెయు, కత్తియు ననుటచే నేవినినదానికిం చుమించుఁగా పరిపోయినది. ఇప్పుడాహంతకుఁ డెవ్వఁడో నేను చెప్పఁగలను. కాని పెదపిదాఁటినఁ బృథ్విదాఁటును కావున నేనిక్కడ చెప్పను. సుందరరావుగారియింటియొద్దఁ

జెప్పెదను. నీవుగూడ రమ్ము. ఆతఁడే మీమామను జంపి యుండు నని నాకు నమ్మకము. రమ్ము. వెడలుదము" అని యనెను.

కుందనలాలీవాక్యములు విని బ్రహ్మానందభరితుఁ డయ్యెను. కాదా మఱి. కుందనలాలున కింకేమిగావల యును. పండువంటిసంసారమును భస్మీపటల మొనర్చి యిరు వదిరెండువేల పైచిలుకు రొక్కమపహరించిన దుర్మార్గుఁ డెవ్వఁడో శ్రమ లేకుండ తెలియుచున్నప్పు డింకేమి గావల యును? సంతోషముతో లేచి గృహమునకుఁ దాళము వైచి చూచుచుండుమని యిరుగుపొరుగువారికి నప్పగించి యొక బండిపై వైద్యునితో సుందరరావుగృహంబున కరిగెను.

వీరు వెడలునప్పటికి సుందరరావు గృహమునఁ లేఁడు. వీధిగుమ్మములో నున్న భటుఁడు "సుందరరావుగారు గ్రామ ములోనికి వెడలిరనియు, నెవ్వరైన వచ్చినచో పరీక్షించి యుండవలదనియుఁ జెప్పినా"రని చెప్పెను ఆవాక్యము లా లించి మఱల వారు వెనుదిరిగిరి గాని యింతలో సుందర రావుగారెదురై కుందనలాలును బలకరించి తన కచేరీ చావడిలోనికి దోడ్కొనిపోయి యొకచో గూర్చుండఁజేసి, తానుగూడ గూర్చుండెను.

ఇప్పు డాచావడిలో మువ్వురే యుండిరి. సుందరరా వొక్కనిమిష మూఁగి "వచ్చినపని యే" మని కుందనలా

లును ప్రశ్నించెను. కుందనలాలు తనకును కాంతారావు నకును జరిగినసంభాషణ మంతయు వినిపించి కాంతారావును జూపించెను.

"కాంతారావుగారూ! మీ రెఱింగినవిషయ మేమి యో శీఘ్రముగాఁ దెల్పుడు." అని సుందరరా వనియెను.

అప్పుడు కాంతారా విట్లు చెప్పదొడంగెను.

"పాతూరి వీరన్నతల్లికి చాలజబ్బుగా నున్నది. అక్కడ నేనే వైద్యము చేయుచున్నాను ఆతని చెంత రాగి పైస లేదు. నిన్నటిరాత్రి యాతనితల్లికి ప్రాణముమీఁదికి వచ్చినది. అట్టియవకాశమును బోఁగొట్టుకొనుట కిష్టము లేక యిరువదియైదురూపాయీ లిచ్చినఁగాని మందీయుననని చెప్పి వైచితిని అప్పటికి రాత్రి యొకమీఁదిగంట లైనది. సొమ్ము మార్వాడీ నడిగి తెచ్చెదనని యిల్లుచేరుచెను. ఆతఁడు సొమ్ముదెచ్చునుగదా యని నేను మందువేయుచుంటిని. ఆతఁడు తిరిగి తిరిగి పదిగంటలు దాఁటినతరువాత నేఁ గోరిన డబ్బు నాకిచ్చి కొంత దాఁచుకొనియెను. తరువాత నాతని మిత్రుఁడగు గోవిందుఁడును, నాతఁడును నేమేమియో రహ స్యముగా ముచ్చటించుకొనిరి. నా కేమియు వినఁబడలేదు గాని, తడుపుఁబాతగుడ్డయు, గట్టియు, కత్తియు,ననుమాటలును, "మంచిపనిచేసితి" వని యాతనిమిత్రుని మాటలును వినంబడినవి. నా కప్పు డావాక్యము లేమియు నర్థమైనవి

కా వు. ఈయుదయమున మాధవలాలు నెవరో హత్యగావిం చిరని విని కుందనలాలును బరామర్శింపవచ్చితిని. ఈతఁ డాశవముచెంతఁ దడుపుఁబాతగుడ్డయు, కఱ్ఱయు, కత్తియు దొఱకెనని చెప్పెను. ఆమాట లాలించి వీరన్నయే యింత పని చేసియుండునని నే ననుమానపడుచున్నాను. దానికి తోడు మాధవలా లతనికి సొమ్మియనట్లు చిఠాలోనున్నదని చెప్పెను. వీరన్న నాసొమ్ము నా కిచ్చుటయే గాక కొంత దాఁచుకొనెను. ఇదియొక టాతఁ డీనేర మొనరించియుండు ననుటకు బలవత్తరమగుసాక్ష్యము. నే జెప్పినదింతియే" యని యూరకొనెను.

సుంద—కాంతా రావుగారూ! చాల మంచివిషయ మెఱింగించితిరి. నేనుదయముననే చాకలివారియిండ్లకు వెడలి తడుపుఁబాతగుడ్డపైనున్న గుర్తుఁజూపి యిట్టిగుర్తు లెవరి బట్టలకు వేయుదురోయని గమనించి చూచితిని. కట్టకడపట కు చాకలిపద్దిగాఁడాగుర్తు నానవాలుబట్టి యీగుడ్డ పాతూరి వీరన్నగారిదని చెప్పెను. కఱ్ఱగూడ వానిదే యైయుండును. మీరు చెప్పిన దిప్పుడు సరిపోయినది. విశేషశ్రమ లేకుండ పని తేలిపోయినది. మీ కిచ్చినవి యిరువదియైదుమాపాయి లేగదా? తక్కిన ద్రవ్యమింకను వ్యయపఱచియుండడు. వెంటనే వానియింటికి వెడలెద. మీరుపొండు. "కుందన లాలూ! నీవు మీమామవలె నూరకొనక యిరువురుసేవ

కులను రాత్రి మీయింటనుండుట కేర్పాటుజేసి పెట్టకొమ్ము. పగటిపూట కొకసేవకుని నియమించుకొమ్ము. కొంచెము మెలకువతో వ్యవహారములను నడపించుకొమ్ము."

అని చెప్పి వారి నిరుప్పురను బంపి స్టేషనున కరిగి నలుగురురక్షకభటులతో నత్వరనకు వెనుకనున్న పాతూరి వీరన్న గృహమున కరిగెను.

రోగినిచూచుటకో—వీరన్నకు రాబోవు దురవస్థను జూచుటకో—భిషగ్వరుం డగు కాంతారావుగూడ యచ్చోటికి వచ్చెను.

వీరన్న మాత్సేవలోనుండి తెల్లవారినతరువాత నిల్లు విడచి బయటికి పోలేదు. అందుచే మారువాడి దుర్మరణ మాతండెఱుంగడు. అకస్మికముగా వచ్చిన పోలీసువారిని జూచి కొంచెము బెదరియు ధైర్యముదెచ్చుకొని యింటికి వచ్చిన సుందరరావునకు వీరన్న నమస్కరించెను.

సుందరరావును నమస్కారమందుకొని—వీరన్న గారూ! మీయమ్మగారి కెట్లున్నది? అని ప్రశ్నించెను.

"రోగ మింకను తగ్గుముఖమునకు రాలేదు" అని యించుక విచారముతో వీరన్న యనెను.

సుంద—కడచినరాత్రి మాధవలాలు మీకు సొమ్ము నొసంగెనా?

ఈ ప్రశ్నతో వీరన్న తెల్లబోయెను. ఏమేమియో కంగారు బడజొచ్చెను. ఏమికంగారుబడిన నేమిలాభము. రహస్యము పోలీసువారికి దెలిసిపోయినది. సుందరరా వాతని ముఖలక్షణము లన్నియు గనిపెట్టి—

సుంద—ఏమి? పత్రము వ్రాయించుకొని సొమ్మి చ్చినా? నిజము జెప్పుట కాలోచన మెందులకు? భయ మెందుకు?

వీర—మాధవలాలు నాపై రిపోర్టు నొసంగియే యుం డును. అది చూచియే మీరును వచ్చియుందురు. నేను సొమ్ము గోరినప్పు డట్లనే యిచ్చెదనని నోటు వ్రాయించుకొని అది చాలక హామీపత్రముగూడ బుచ్చుకొని తనచిఠాలో ఖర్చువ్రాసి, పెట్టెలోనుండి సొమ్ముదీసి యేమేమియో యా లోచించుకొని "నీకు సొమ్మీయ"నని నిష్కర్షగా జెప్పి మఱల రూపాయలు పెట్టెలో బెట్టుకొనెను.

సుంద—ఎందుకు సందేహించితి వని యాతని నడిగి తివా?

వీర—అడిగితిని. తనపాతికరూపాయలును దీర్చుటకు నా కాధారము లేదు గనుకనున్నూ, యిదివఱకే యిల్లు తన ఖాలోనున్నది గనుక నింక దానిపై నప్పిచ్చుటకు వీలు లేద నిన్ని జెప్పి నన్ను పొమ్మనెను.

సుంద—నీపత్రమును, నీ హామీపత్రమును నీ కిచ్చి వైచెనా ?

వీర—లేదు.

సుంద—పత్రము వ్రాసి యిచ్చి పైన దీసికొనకొండ చేతులు నలుపుకొనుచుఁ బోయితివా ?

వీర—నాతల్లి మందు లేక మరణింపవలసివచ్చుచున్నదను విచారముచేతను, మారువాఁడీ యిట్లు చేసెనను విచారముతోడను నొడలు తెలియని యా వేశముతో మారువాడిని దన్ని నోట గుడ్డలుకుక్కి చేతులు వెనుకకు విఱచికట్టి కసిదీర మరి రెండుగొట్టి వెడలవచ్చితిని. కడుపు మండుకొనిపోవుచున్నప్పు డన్యాయమని యాలోచింపనైతిని. క్షమింపుఁడు.

సుంద—పీనాసిముండకొడుకునకు మంచిశిక్ష చేసితివి. ఇంత జేసినవాఁడవు డబ్బేమైనఁ బట్టుకొనిపోయితివా ? లేదా ?

వీర—లేదు. పెనఁగులాటలో నా తడుపుఁబాతగుడ్డయు, కట్టియు, కత్తియు, నక్కడనే పడవిడచివచ్చితిని.

సుంద—అవి యీవ లెందుకున్నవి ?

వీర—కట్టియు తడుపుఁబాతగుడ్డయు నొకచో నుంచితిని. నే నాతనినిఁ గొట్టపోవునప్పు డాకత్తి ప్రమాదమున నాతనికిఁ దగులునేమో యని మొలనుండితీసి నాకు సమీపముగాఁ బెట్టితిని.

సుంద—సరే. డబ్బులేకుండ నింటికి బోయినచో నీ తల్లి గతియేమగు ననుకొంటివి? అడిగినడబ్బియకుండ వైద్యుడు మందునొసంగెనా?

వీర—డబ్బుకొఱకై వెడలిన నేను దెచ్చెద నను నమ్మకమున వైద్యుడు మందు నొసంగెను అట్లే నా కొంకొకవిధముగా ద్రవ్యలాభము గలుగుటచే వైద్యు డడిగిన మొత్త మిచ్చివైచితిని.

సుంద—నీ కొంకొకవిధముగా ద్రవ్యలాభ మాసదా? అదే విధము?

వీర—అది రహస్యము. ఇతరులకు జెప్పరాదు.

సుంద—చోరత్వమా?

వీర—నేను కూటికి పేదనేగాని—గుణమునకు గాదు.

సుంద—అట్లయిన బ్రఖ్యాతపురుషుడవు చోరత్వము గాదనుచుంటివి. మారువాడీ యప్పియ లేద టివి పరుల నప్పనొరుట కేవిధమైనయాస్తియు లేనివాడ ననుచుంటివి. మఱి నీ కేవిధముగా ద్రవ్యలాభమైనది. చెప్పుము. సర్వమును జెప్పి నీకంఠ ముత్తరించుకొనిపోవుటకు సిద్ధముగా నున్న యీ నేరమునుండి తప్పించుకొమ్ము.

వీర—ఎట్టినేరము నాపైనున్నను సరియే. అన్యత్రాంతము మాత్రము జెప్పను. మీ రెఱుంగవలసినవిషయమేది యో మీ కెఱింగించితిని. పైవిషయములతో మీకు బని లేదు.

సుంద—పోనిమ్ము. నీకయిన ద్రవ్యలాభ మెంత ?

వీర—అదియు మీ కగత్యము లేని విషయమే.

సుంద—పోనీ నేను చెప్పుదునా ?

వీర—చెప్పుము.

సుంద—22175-5-6 పైసలు. అంతేనా ?

వీర—ఎక్కడిది దీయపూర్వజ్యోతిషము.

సుంద—కాదా ?

వీర—కాదు.

సుంద—ఈకత్తి, కఱ్ఱ, తనపుంబాతగుడ్డ నీవేనా ?

వీర—నావే. అక్కడనిడి విడచ్చితినని చెప్పితినిగానా?

సుంద—మాధవలాలును గొట్టితివా ? చంపితివా ?

వీర—కొట్టితినిగాని చంపలేదు. నా దెబ్బలుగూడ యాతనికి ప్రాణాపాయమును గల్గింపవు.

సుంద—అట్లయిన నాతఁ డేలమరణించెను?

వీర—రామ ! రామ ! ఆతఁడు చనిపోయెనా ? అయ్యో ! నా దెబ్బలవలన నాతఁడు మరణించియుండఁడు. ఇంకెవ్వరో ద్రోహులాతనిని చచ్చునట్లు గొట్టియుందురు.

సుంద—లేదు. లేదు. ఇంకెవ్వ రాతనిని గొట్టలేదు. నీకత్తియే యాతనివక్షస్థలమందున్నది.

వీర—సర్వాబద్ధము.

సుంద—అబద్ధమేమి?

వీర—కత్తివలనఁ బ్రమాదము సంభవించునేమో యనియే కట్టుచెంతఁ గత్తిపెట్టి యాతనిపై గలియఁబడితిని-అట్టియెడ, నేనే యాతనిని జంపితి నని మీ రనుమానించుటబద్ధముగాదా?

సుంద—అట్లయిన నీయభిప్రాయమేమి?

వీర—అభిప్రాయమున కేమున్నది. భగవంతునిసాక్షిగా నేనాతనిని జంపలేదు.

సుంద—మూరువాఁడీ నప్పగోరుటకు నీవొక్కరుఁడవే వెడలితివా? తోడెవ్వరైన నుండిరా?

వీర—నేనొక్కఁడనె బోయితిని. నా కాతఁడొసగ్గిన పరాభవముచే నొకలాగికి తన్ని, యచ్చటనుండి వచ్చుచుండ నా స్నేహితుఁడొకఁడు గాన్పింప వాని నా సమాచారమెఱింగించితిని. వాఁడును మాధవలాలు దౌర్జన్యమునకుఁ గనలి—ద్రవ్యమునకై చింతింపవలదని నాకు ధైర్యముగొల్పి నన్నొక కార్యమున కంగీకరింపఁజేసి కొంతద్రవ్యము దెచ్చి నా కొసంగెను. నే నంగీకరించిన కార్యమువలన నెట్టిప్రాణికిని గూడ నష్టము లేదు. కావున నే యంగీకరించితిని. మీకింత వఱకు జెప్పక తప్పనిసరియగుటచే జెప్పితిని. తక్కినవిషయముల జెప్పను. న న్నడుగవలదు. ఆవిషయమై నన్ను బాధింపవలదు. దైవముఖము జూచి చెప్పుచున్నాను. నే నామా

ధవలాలును జంపలేదు. చంపుటకుఁ బ్రయత్నము చేయలేదు.

సుంద—వీరన్నా! నీవు జెప్పినది సత్యేతరముగాదని నాకుఁ దోఁచుచున్నది. ఈ వ్యవహారము నాయొక్కనితోడనే లేదు. నీవు వైద్యునకొసంగిన ద్రవ్యము నీ కెట్లువచ్చినదో ఋజువుఁ జేయవలసినభారము నీపై నున్నది. అట్లు ఋజువు చేయ లేని నీ కాపదలు తప్పవు.

వీర—ఆపదలు తప్పవని పలుల కాపదలు వచ్చు వార్త బయల్పరుపను.

సుంద—అట్లయిన నిన్ను బంధింపవలసివచ్చును. నోటును, హామీపత్రమును బుచ్చుకొని, మాధవలాలు నీకు సొమ్మీయనిచో నీవు న్యాయస్థానమున కేగవలసినదే గాని యాతని శిక్షించుటకు నీకేమధికారమున్నది? ఆనేరమునకైనను నీవు బంధింపఁబడక తప్పదు. నీకు సొమ్మువచ్చిన రహస్యదంతయు మొదలుగొని—ఋజువు జేసితివేని—నీతల్లికి బాగుగా నెమ్మదించుపటులు నీకు నేను జామీనొసంగి కారాగారమున కనుపకుండ జేసెదను. నీకు ద్రవ్య మెట్లువచ్చినదో చెప్పి రోగార్తయై యున్న నీ జననిని సంరక్షించుకొమ్ము.

వీర—నా నోటివెంట రెండుమాటలు రావు. నే నా వృత్తాంతమును జెప్పను.

సుంద—పిచ్చివాఁడా! వృథాయాస మేలపడెదవు?

వీర—పరుల నవమానపరుచుటకంటె నే నాయాస పడుటుత్తమోత్తమముగాదా ?

సుంద—అట్లయిన మాపని మన్నుఁ జేసికొనుమనెదవా ?

వీరన్న నిరుత్తరుఁడై పోయెను. సుందరరావున కేమి చేయుటకును దోఁచినదిగాదు. వీరన్న నప్పుడు తక్షణమే బంధించినచో వీరన్న తల్లి యగు నాగమ్మ గుండె వ్రీలి చచ్చునేమో ? ఇదియే యాతనికున్న సందియము. అట్లని యాతనిని విడుచుట కవకాశము లేదు. ఉపకార మొనర్పవలయు నని హృదయములో నున్నను వీరన్న సత్యము బయల్పడకుండెను. ఈసమయముననే వీరన్న ముఖ్యమిత్రులగు గోవిందుఁడును, సుబ్బన్నయు నచ్చటికి వచ్చిరి. వీరన్నపైన నారోపింపబడిన నేరమును విని వారు మిగుల విచారించి యేమిచేయగలరు ? సుందరరావు చాలవఱ కాలోచించి చేయునదిలేక తనవిధాయకకృత్యమును నిర్వర్తింపదలచి, రక్షకభటులకు సంజ్ఞయొనర్చెను. వెంటనే రక్షకభటులు శృంఖలాబద్ధుఁ గావించిరి. ప్రజలలో గొప్ప కలకల ముదయించినది. ఆసద్దంతయుఁ జల్లారినపిమ్మట తగుపెద్దమనుజుల యెదుట సుందరరావు వీరన్నగృహమును పరిశోధించుటకై గడంగెను.

## రెండవప్రకరణము.

సుందరరావు వీరన్నగృహపరిశోధనమునకు గడంగె ను కావున నోచదువరీ! వీరన్నచరిత్ర మెట్టిదియో మన మీలోపున దెలిసికొందము.

వీరన్నతండ్రి యగు రామన్న మిగుల భాగ్యవంతుఁ డు. ఈతఁడు బెల్లపువ్యాపారము జేయుచుండెడివాడు. ఆతని కమితముగా లాభముగూడ వచ్చుచుండెడిది. క్రమక్రమము గా వీరన్నకుఁ బండ్రెండుసంవత్సరములు వచ్చునప్పటికి రాజ భాషయగు నాంగ్లేయభాష బాగుగా జదువను, వ్రాయను, మాట్లాడను నేర్పుగలిగియుండెను. తనకుమారుని కలకత్తా నగరమునకు బంపి యాతని నక్కడనుంచి వ్యాపారమింకను వృద్ధిజేయవలయు ననుదలంపున వీరన్నకు హిందూస్తానీగూడ నేర్పించుచుండెను. భగవదనుగ్రహమువలన వీరన్న యన్ని విద్యలయందును ప్రావీణ్యత సంపాదించి తమ కమ్మకులం బున కెల్ల వన్నెదెచ్చెను. సత్యసాధుడనుకీర్తి బాల్యంబుననే సంపాదించెను. మిగుల గొప్పవాఁడగునని యెల్ల రనుకొను చుండిరి.

ఇట్లుండ నొక సంవత్సరమున రామన్న బెల్లపువ్యవహా రములో మఱలలేచుట కవకాశము లేనిదెబ్బ దినెను. వేయి బెల్లముబుట్టలు నిలువవేసినకొట్టు పరశురామప్రీతియైపో యెను. పాప మాతని కందు తులమెత్తుబెల్లమైనను దొఱుక లేదు. దానికితోఁడు బెల్లపుధర పడిపోయినది. మ 1 కి

0-8-0 గిపోయినది. ఇంకేమిచేయఁగలఁడు? ఎట్లు లేవఁగ లదు. రామన్న మిగుల సత్యవర్తనుఁడు గావున దివాలాదేవీ వ్రతముమాత్ర మాచరింపక మెల్లమెల్లగా యొక్కొక్క రికే నష్టమిచ్చుకొనుచు వచ్చుచుండెను. ఇంతలో దైవదుర్వి పాకంబున రామన్న యకాలమృత్యువాత బడిపోవలసివచ్చె ను. ఋణదాత లీసంగతిని విని న్యాయస్థానమున కరిగి రామన్నయాస్తి నెల్ల జప్తు చేయించి ఋణదాతలు బంచి కొనిపోయిరి.

సమస్తైశ్వర్యములతోఁ దులదూగుచున్న రామన్న కుటుంబ మొక్క సంవత్సరములో రూపు మాసిపోయినది. వీరన్నగాని, వీరన్నతల్లియగు నాగమ్మగాని సత్యమునకు వెలిచి యాస్తి మరుగుపేయక ఋణదాతల కొసఁగివైచిరి. వారి కప్పుడు మిగిలిన దొక్కవసు ... యు, రెండువంద ల రూపాయలు మాత్రము మిగిలెను.

వెనుక వీరన్నను, వాని కుటుంబమును బొగడిన వా రెవ్వరుఁ గూడ నిప్పుడు మాటాడుటలేదు. లేమివచ్చినప్పు డాదుకొనువా రెవ్వరును లేకపోయిరి. ధనము లేకపోవుటచే చదివినచదువు నిష్ప్రయోజనమైనది. దలాయితనపని గూడ దొరకలేదు. వీరన్న కీదరిద్రావస్థ వచ్చి యేడెనిమిదేండ్ల యినది. నిలువయున్నద్రవ్య మైపోయినది. వ్యవసాయ మొ నర్చి జీవింపవలయునని యొకరియొద్ద భూమి కౌలునకుదీసి కొని

# రెండవ ప్రకరణము.

ధర్మాత్ముల సహాయమున భూమి దున్నుకొని—బి[illegible]మెత్తి యాకు సంపాదించి యుండెను. ఆవత్సర మదృష్టము బాగుండి శిస్తు పన్ను పోను యొక పంనుము ధాన్యము మిగిలినవి. ఎరువు బాగుగా వేసినచో నింకను బాగుగా ఫలించునను నాసక్తిమెయి మాధవలాలు చెంత నాముదముపిండి దీసికొనుటయు, ఆవత్సరమున జేలు పురుగు నాకివైచుటయు, పెట్టుబడి దండుగయై తామున్న గృహమే మార్వాడీకి తనఖాపెట్టుటయు జనువరు లెఱిఁగిన విషయమే.

ఈకష్టముగూడ సంప్రాప్తించిన వెనుక పొట్టగడుచు దారిలేక—ఇంతచదువు జదివిన మనవీరన్న రోజుకూలి కక్కడక్కడ బనిచేయుచుండెను.

భగవదనుగ్రహము లేకనో—వారి పూర్వజన్మపరిపాకంబునో—వారి నాపదలు చుట్టుముట్టి బాధించుచుండెనే గాని—వాని యశస్సును మాపుమాప లేకపోయెను. వీరన్న సత్యవంతుండని యాపెద్దాపురంబున నున్న యాపాలగోపాల మెఱుంగుదురు. అట్టివానిపై కిట్టినేర మెట్లువచ్చినదా యని యెల్లరనుకొనుచుండిరి.

చదువరీ! యింకకథలోనికి దిగుదము. మిగులబీద వాఁడగు వీరన్నగృహంబున బరిశోధించుట కేమియుండును? అతని యిల్లంతటికిని యొక్కడొల్లపెట్టెమాత్ర మున్నది. ఆయింట గదు లేమియు లేవు. వీరు బాగున్నదినములలో వీరి

కది పశువులపాల. ఇప్పుడు వీరి కదియే రమ్యహర్మ్యము. అందుచే నిమిషములమీఁదఁ బరిశోధనమైనది. ఆడొల్లపెట్టెలో నాలుగైదు గుడ్డముక్కలుగలవు. ఆగుడ్డల నీవలకు దీసిరి. ఆగుడ్డలకడుగున నొక రూపాయలసంచి కాన్పించినది. దానితో నందఱును నీరవులై పోయిరి. మారువాఁడీని జంపి ధన మాతఁడపహరించినది సత్యమే యని కొంద ఱనుకొనుచుండిరి. అట్లయిన వీరన్న యసత్యమే చెప్పెనా? శాశ్వతమగు సత్యవ్రతమునకుఁ దిలోదకములు వీరన్న యర్పించెనా?

సుందరరావు సంచిలోని రూప్యములు దగు మనుజులయెదుట లెక్కించెను. నాల్గువందలడెబ్బదియైదురూప్యంబులున్నవి. మిగిలిన లెక్కనీతఁ డెక్కడనో పాతిపెట్టియుండునని యనుమానించి నలువురు కూలీలను బెట్టి పెరడంతయు ద్రవ్వించెను. ఏమియు లాభకారి గాలేదు. ఇంటిలోఁ బూడ్చినయానవా లున్నదేమో యని చూచెను. అట్టియనుమానమేమియు నాతనికి గలుగలేదు ఆదరిద్ర్యునితో నాతఁడీవలకువచ్చి —

"వీరన్నా! నీయింటియందు నాలుగువందల డెబ్బదియైదు రూప్యములు దొరకినవి. నిన్నటికేయి వైద్యునకొక పాతికరూప్యము లొసంగితివి. అనఁగా నిన్నటికి నీచెంత నఱునంచి రూప్యము లున్నవన్నమాట. నీచెంత నింతధన ముండగా నప్పున కేలబోయితివో యెఱుంగరాకుండ నున్నది. ఏమె

రో యూహించుట కవకాశము లేని కోపముతో నీ పితా ర్యమొనరించి యుండవలయును. లేదా నిజముగా దరిద్ర భావముతోనే యప్పుకొంటి కరిగి మాధవలా లోనరించిన మోసమునకుఁ గృద్ధుఁడవై యాతనినిజంపి యాతని పెట్టెలో నున్న రొక్కము రు 22176-5-6 లున్నా నీ వపహరించి నైదువందలమూతృ మింటనుంచుకొని తక్కిన వెచ్చటనైనఁ బాతిపెట్టుటయో-నమ్మకమువిూద నీమితృనిచెంత దాఁచు టయో జరిగియుండవలయును. నీవు సత్యవంతుండవనుచుంటివి. మిూఁద నీ మహాపదనుండి తప్పించుకొన జూచుచుంటివి. కాని యింక లాభము లేదు. ఇప్పుడైనను మించినది లేదు. సత్యము ను జెప్పుము. నీవుఁ జెప్పినట్లు నిన్నరాతిరి నీకైన దరిద్రలా భ మైదువంద లేయనుకొందము. ఆదరిద్రము నీకెట్లు వచ్చినది? పూటకు గతిలేనివానిగృహమున నైదువందలు దొరకినవ నిన సామాన్యముగాదు సుమా! ఆలోచించుకొమ్ము. సత్య మును జెప్పుము." అని సుందరరావనియెను.

"అయ్యా! తమ యాలోచనము వ్యర్థాగా లేదు. మిూరనినట్లు నిన్నటిరాత్రి నాకైదువందలు లభించినమాట వాస్తవమే. కాని యది యన్యాయార్జితమైనదిగాదు. భుజ బలమున సంపాదించినది కాదు. చోరత్వమున సంపాదించినది కాదు. దారిగాచినది కాదు. ఒకరు పాఱవైచుకొనిన ముల్లె కాదు నాకొకరుచితముగా ధారపోసినది కాదు. ఒకరు

నాయొద్ద దాఁచుకొనిన ధన మంతకంటెను కాదు. కాని యెట్లువచ్చినదో? ఎందుకువచ్చినదో మాత్రి మెఱుఁగఁజే యను. మాధవలాలును జంపిన నేరముగాకున్న కొట్టిననేర మైన నాకడనున్న దని నే నంగీకరించుచుంటినిగదా? నన్ను దోడ్కొనిపోయి బంధించుడు" అని హీరన్న యని ప్రజలవై పు దిరిగి కన్నీరుగార్చుచు ని ట్లనియెను.

"నేను మిగుల సత్యవ్రతుండ నని మీరెల్ల రిదివఱ కనుచుండెడివారు. మీ రనిన వాక్యములకు గర్వించి నేఁ డిట్టి యన్యాయ మొనరించితి నని మాత్రి మాచుకొనకుఁడు. నిజ ము చెప్పకున్న నెట్లుండియైన మీకుఁ దెలియకమానదు. రుజాపీడితురాలైన నాతల్లిని మీకు విడచి శ్రీకృష్ణజన్మమం దిరమున కరుగుచున్నాను. మీరు నావాక్యములు నమ్ముదు రుగాన మీ కొకవృత్తాంతమును జెప్పుచున్నాను. మాధ వలాలొనర్చిన యన్యాయమునకు వాని నేను శిక్షించి యీవలకువచ్చి యేమిచేయుదునా యని సంశయించుచుండ నామిత్రుఁ డొకఁడు గాన్పించి నావలన జరిగినవృత్తాంతమం తయు విని నన్నోదార్చి-నీకు ద్రవ్యలాభమగు మార్గము జె ప్పెద రమ్మని నన్నొకచోనుంచి-యీమైదువందలును దెచ్చి నాకొసంగి-తా నెవరితోఁ బ్రసంగించెనో వారియభిప్రాయ మును నా కెఱింగించెను. అది యెవ్వరికిని నపకారమగు విష యముగాదు. కాన నే నంగీకరించి యట్లే చేయుదునని వా

గ్దాన మొసంగితిని. ఈరహస్యము వెల్లడిచేయ నని వారిచేం
త నేను ప్రతిజ్ఞజేయుటచేతనే యీరహస్యమును వెల్లడించ
దలఁచుకొనలేదు. ఈచేతులతో నేనాహత్యమాత్రము గావిం
పలేదు. నాయందున్న పూర్వోక్తశ్వాసముతో నామాట సత్య
మని యిప్పటికి నమ్ముఁడు. తరువాత దాని సత్యోదంతము
మీకే తెలియఁగలదు. ఈమాత్రమైన మీకు తెలియఁజే
యఁదలఁచుకొనలేదుగాని మీ కెల్లరకు నమ్మక ముదయిం
చునని భయపడి చెప్పితిని. ఇంక నాకు సెలవొసంగుఁడు.
నాతల్లి నాకొఱకు బెంగఁబెట్టుకొనుచుండ మీరెల్లరుఁ జూ
చుచుండుఁడు. కాంతారావుగారూ! మీరుగోరినదప్రిస్థము
మీకొసఁగితిని. ఇంకను మీకు ఒపయమాన మీయందుంచి
తిని గాని నాస్థితి తారుమారైనది భగవంతుని కృపవలన
సత్యము బయల్పడె- నాకుఁ శిక్ష చెప్పి పంపితినేని మీఋణ
మహ్నలాననే దీర్చికొందును. లేక సత్యమే నచ్చిపోయి-నా
కుఁ శిక్షయే సిత్యమైపోయి చో- నీయింటఁ గుక్కనై జన్మిం
చి నీఋణముక్తుఁడ నయ్యెదను. నాజనని మందు లేక మర
ణించినదను సత్యఖ్యాతిమాత్రము దెచ్చికొనకుండు ఆయు
నాథ కొనర్చిన యుపకారమున కేను కృతజ్ఞుతపనైనను,
భగవంతుఁ డెంతయో సంతసించును అరమేశుఁడే సంతసింప
వలయును గాని- సత్యసీతికి వశ్యత తెలుఁగని నాకోటివారు
సంతసించిన నేంత? సంతసింపకున్న నేంత? కావున మీరే

ర్యూ మిమ్మురక్షింపుము. నామిత్రులుగూడ మీకు సహాయమొ నర్చెదరు."

అని సుందరరావుగారివైపు దిరిగి:—"అయ్యా! సుందరరావుగారూ! కాలహరణమైనట్లున్నది. క్షమింపుడు. మనమిక్కడ నిర్వర్తింపవలసిన పనులన్నియు నైనచో మన మింక వెడలవచ్చును." అని వీరన్న యూరకొనెను.

వెంటనే సుందరరావు వీరన్నతో- పోలీసుభటులతో- గూడ నచటు వెడలిపోయెను. చూడవచ్చినవారెల్ల వెడలి పోయిరి.

దుర్భరమైనరోగముచేఁ బీడింపఁబడుచున్న వాఁడువలె తనకుమారునియవస్థకు మిగుల విచారించుచుండ గోవిందుఁ డా మె నోదార్చుచుండెను.

---

## మూఁ డ వ ప రి క ర ణ ము.

---

ఇం దెవరిపంతము సాఁగునో!

సాయంసమయము గావచ్చినది. కుందనలాలింత యాతడు సిమ్మటపెట్టెచెంతఁ గూర్చుండి యందున్నకాగితము లన్నియు దీసి చూచుకొనుచుండెను అట్లు చూచుచుండ నతని కొకకాగితము గాన్పించినది. అదిగాంచి యిటునటుదిరుగ వేసి యొక్కమారు చదివి నిశ్చేష్టుఁడైపోయెను. ఆతఁడా

కాగితమును జూచినది మొదలు కొయ్యవారిపోయెను. ఒక్క-నిమిష మట్లుండి యీకాగితమునుగూర్చియే దీర్ఘముగా నాలోచించుచుండెను. ఈతఁ డిట్లాలోచించుచున్న సమయమున సరిగా సుందరరావుగా రరుదెంచిరి.

అట్లు వచ్చిన సుందరరావుగారికి కుందనలాలు "రాం రామ్" జెప్పి యొకచోఁ గూర్చుండఁజేసి:—"అయ్యా! ఒక విషమావస్థ తటస్థించినది. నేనిప్పుడే తమచెంతకు రావలయు నను కొనుచుంటిని. ఇంతలో దైవమువోలె తమరే వచ్చిరి. సంతోషము" అని యనెను.

సుందరరావు వావాక్యము లాలించి:—"ఏమి మఱల నేమివచ్చినది?" అని ప్రశ్నించెను. కుందనలా లిట్లు చెప్ప దొడఁగెను.

అయ్యా! నేను నాదుఃఖమును దిగమ్రింగి యినుప పెట్టెయందున్న కాగితములన్నియు దీసి, యావర్జాతో సరి చూచుకొనుచు, కాలదోషముబట్టుటకు సిద్ధముగానున్నవి- మరతువడ్డీ చెల్లింపఁబడక నిలిచియున్నవి- చూచుకొనుచుంటిని. ఇట్లు చూచుకొనుచుండ నొకదస్తావేజు గాన్పించినది. అది వైద్యశేఖరుండగు కాంతారావు వ్రాసియిచ్చిన తనఖా దస్తావేజు. అది యీఋమానములక్రింద వ్రాయఁబడినది. నేఁటివఱకు వడ్డియైన నీయలేదు. ఇచ్చినచో చిఠాలో జమ యుండును. దస్తావేజుపై చెల్లుగూడ నుండియుండును. నిన్నటి

వఱ కాతఁడొక్క కానియైనఁ జెల్లుబెట్టలేదు. ఇప్పు డావస్తా
వేజు వెనుకపీఠిని యసలువృష్ఠులు బూర్తిగ నిచ్చినట్లు చెల్లు
పెట్టఁబడియున్నది. అట్లు చెల్లుపెట్టినదస్తూరీ నాదిగాని,
మీ మామదిగాని కాదు. నిన్న నేను సినిమాకు వెడలినతరు
వాత సొమ్మిచ్చెనేమో యనుకొన- అదియును సరిగాదు.
కారణ మేమందురా? పాతూరి వీరన్నకు పాతికరూపాయ
లీయఁదలంచి చిత్తుప్రతి వ్రాయుటయు- ఖరలసియుండు
టచే వెంటనే జనుకట్టుకొని హస్తునెత్తి వేయుటయు మీరు
జూచుచే యుంటిరి. పాతికరూపాయిలయెడ శ్రద్ధవహించిన
వాఁడు పాతికవందలయెడ నశ్రద్ధవహించునా? మామయ్య
పద్దు వ్రాయకుండ పైన ముట్టినానికీయఁడు. ఇచ్చి వ్రాసు
కొను పనుపద్ధతిగోని వాఁడు కాఁడు. తనకు వచ్చెడి ద్రవ్య
మైనను సంతే పద్దువ్రాయకుండ బుచ్చుకొనఁడు. ఇట్టిసమ
యంబున నీదస్తావేజుపైకి చెల్లెట్లువచ్చెనదా యని దీర్ఘముగా
నాలోచించితిని. ఇది నాబుద్ధిలోపముచే జరిగిన దొసఁగు ఫోర్జరీ!
అదే పని ప్రశ్నింతురా! చెప్పెద నాలింపుఁడు. నేను మాతోఁ
జెప్పినట్లు కాగితములు జూచుకొనుచుండ నంగన్న నన్నుఁ
బరామర్శించుటకు వచ్చెను. పరామర్శలైన పిమ్మట కాగిత
ము లాతనిచేతి కొసంగి జ్ఞాపకార్థమై వాటివాటి స్వభావ
మొక కాగితముపై వేరే వ్రాసిపెట్టుమని గోరితిని. అతఁడట్లే
యని యంగీకరించి యన్నియు వ్రాసి నాకొసంగి యొక్క

క్షణ ముండి వెడలిపోయెను. తరువాత నాకేమియుం దోపక యాతఁడు వ్రాసిన వన్నియు సరిగా నున్నవో లేవోయని చూచుచుండ నీ కాగితము గనఁబడినది. ఇది చూచునప్పటికి నాగుండె ప్రీలిపోయినది. ఇది నిశ్చయముగా నాగన్నగా రొనర్చిన ద్రోహామే. ఎంత నమ్మికస్వామిద్రోహామో చూడుఁడు. ఇదివఱకే యస్మత్ప్రాణములకు వెలిమైన సాక్షింతగాననే నిట్టియాపద తటస్థించిన భరింపఁగలనా? దీని కేమి చేయవలయునో నాకేమియుం బాలుపోవుటలేదు. తమరే నన్నీయాపదనుండి యుద్ధరించుటకు సమర్థులు. దీనికేదేనొక చక్కని మార్గమాలోచించి నాయాస్తి నాకు రాఁబట్టిపెట్టుఁడు. మీయుపకార మెన్నటికిని మఱువను నన్ను రక్షింపుఁడు" అని యూరకొనెను సుందరరామయ్య యాలోచించి, నాగన్న వ్రాసిన కాగితమును, దస్తావేజుపైనున్న వ్రాతయు సరిపోల్చి చూచి "ఇది నాగన్న చేసిన ద్రోహామే" యని నిశ్చయించుకొని యాతనిజూచి యిట్లనియెను.

"లాలూ! వ్యవహారసంబంధమైన కాగితము లెన్నడితరులచేఁ జూపింపరాదు. అట్లు చూపించుటచే వచ్చిన నష్టమేమియో స్వానుభవమున నీవిప్పుడెఱిఁగియే యుంటివి. గడచినదానికిఁక చింతింపకుము. దీని కేదియో యొక సాధన మాలోచించి చెప్పెద లెమ్ము."

అని సుందరరావు తానువచ్చినపనియేదియో చూచు కొని గృహమునకు బయలుదేఱి వీధిలోనికివచ్చి యిటునటు జూచెను. ఒకవైపునుండి కాంతారావు వచ్చుచున్నట్లు గాంచి సుందరరావు మఱల కుందనలాలు చెంతకరిగి యేమేమియో రహస్యముగా జెప్పి ప్రక్కగదిలోనికిఁ బోయెను.

కుందనలా లేమియు నెఱుఁగనివానివలె యట్లనే కూర్చుండియుండెను. ఇంతలో దైవవశమున గాంతారావచ్చ టికివచ్చి కుందనలాలునుగాంచి "రాంరామ్" అని సమీప మునఁ గూర్చుండెను.

మాధవలాలు నెవ్వరు జంపియుందురాయని యాలో చించుచున్నప్పుడీతఁడే వీరన్నగుట్టు వెల్లడించెను. ఆగుట్టు బట్టబయలగుటచేతనే వీరన్న కారాగారమునకుఁ బోయెను. కుందనలాలున కనలేని యుపకార మాచరించితినను గర్వము కాంతారావునకు హెచ్చిపోయెను. ఇప్పుడు కుందనలాలు కన్న నేకవిధముల బహూకరించుననుతలంపున నేవని లేకు న్నను గాంతారావు వచ్చెను. ఎదుటివారు తన్నుగూర్చి పొగ డుచుండ వినవలెనను కుతూహలము జాలమందికుండును. ఒక్కనిమిషమాగి కాంతారావే సంభాషణ కుపక్రమించెను.

కాంతా—లాలుగారూ! అన్యాయముగా బరులకా ఫదలు తెచ్చిపెట్టువాఁ డెన్నటికిని సుఖంపజాలడు. అందు కు వీరన్నచరిత్రయే నిదర్శనము. చూడుఁడు. వాఁ డాశాపి

కాచపీడితుండై యెట్టియన్యాయమున కొడిగట్టెనో? ఒక నిండుప్రాణమును దీసెను. ఇరువది రెండువేల పైచిలుకు సొక్కమపహరించెను. ధనాశాపీడితుడై యొకనిప్రాణ మప హరించెనేగాని యపహరించినద్రవ్యములో నొక్కరాగిపైస తినఁగలిగెనా? ఎట్లుతినును? తినుట కాతనియబ్బతరమా? పరమేశ్వరుఁడు లేడా? పూర్వజన్మకర్మ మట్లున్నది. కనుకనే మామ చనిపోయెనేగాని మఱియొందుకాదు. ఇప్పు డిరువది యైదురూపాయలు తక్కువగా నైదువందలు దొరికినవి. తక్కి నవికూడ త్వరలో దొరికితీరు"నని సుందరరావుగా రనుచుం డిరి. భగవంతునిదయవలనఁ బోయినద్రవ్యము దిరిగి లభించి హంతకునకుఁ దగినశిక్ష యైనచో మాకందఱకును సంతోష ముదయించును.

"పాప మెన్నటికిని బ్రద్దలు కాకమానదు. న్యాయమైన సొమ్ము నట్టేటిలో బారవైచినను పోదు. నన్నుఁ గన్నకుమా రునికన్న మిన్నఁగాఁ జూచుకొన్న మా మేనమామ యకాల మృత్యువు వాతఁ బడవలసివచ్చెగదాయని విచారించుచు న్నాను." అని కుందనలాలు యొక్కనిమిషమాగి కాంతా రావువైపు జూచుచు నిట్లనియెను.

"రావుగారూ! నే నిచ్చట శత్రుమధ్యమందుంటిని. ఇచ్చట నాయనువా రెవ్వరును లేరు. అందుచే దేశమున కరు గవలయునని యున్నది. ఒకనెలదినములలో సొమ్మువసూలు

జేసికొని వెళ్లెదను. అడుగకతప్పనిసరిచే మిమ్మడుగుచుం టిని. మీరుగూడ మీతనఖాసొమ్ము నొసంగి నన్ననుగ్రహిం చెదరా ?" అని ప్రశ్నించెను.

"అయ్యా ! అట్లేయొసంగెదను. నా స్వామి విక్రయిం చినదో - లేక యింకెవరైన తనఖా వ్రాసినదో - వారను పది దినములలో మీ సొమ్ము మీకు బుర్రవ్వలెపెట్టి యొసంగె దను. ఈపదిదినములును నాకు గడువిండు" అని కాంతారా వనియెను.

ఈవాక్యము లాలకించుచున్న కుందనలాల యెట్టిస్థితికి లోనగునో పరిపరివిధముల [illegible] సలిపెనో గాని వివ రించి చూపుట నాతరముగాదు.

కుందనలాలా లోపలితోషమును గన్పడనీయక లోలోననే యడంచుకొని మాటల నిట్లనియెను.

"కాంతారావుగారూ ! మీకు నాయెడఁగల యభిమానమున కెంతయో కృతజ్ఞుండను. నా మామ సుందరరావుగారి కైదు వేలీయవలసియున్నది. అతఁడు చనిపోవుటతో వారి సొమ్మున కిప్పుడు తొందర జేయుచున్నారు. మీ రిచ్చిన వెంటనే యిచ్చె దనని వార్తఁ బంపితిని. వారు నమ్ముట లేదు. ఒకపక్షముదిన ములలో నాసొమ్ము మీ రిచ్చునట్లు నాకొక కాగితము వ్రాసి యిండు. దానినిజూపి వారిని శాంతింపఁజేయుదును.'' అని యనెను.

కాంతారావా వాక్యము లాలించి యొక్కింతవడి కాలోచించి యేమియో కూడబలుకుకొని—"లాలా! చూచితివా? ప్రాణనష్టమైనదని నీ వేడ్చుచుండ ద్రవ్యనష్టమైనదని వారేడ్చుచుండిరి. ద్రవ్యముకొఱకే లేనిపోని ప్రేమాతిశయములు జూపింతురు గాని యీకలికాలములో నిజమైన ప్రేమ యొక్కని చెంతను లేదు. నీ సంతతివారగు సుందరరావుగారి సౌమ్యపద్ధతి చూచితివా? ఈమాత్రమైనను యాలోచింప వలదా? కాసియున్న కాలము బట్టియే స్నేహముకు నూరుచుండును. దాని కాలోచింప నేమున్నది? నీవు గోరినయట్లే కాగితము వ్రాసియిచ్చెదను. దానిని వారికి చూపింపుము. పదిమంది బుద్ధిమంతులు దానిని చూచినను గ్రహింపజాల నొకవంగి మీవారల్కిద గాను దెలిపెదను. నా కేమియు భయము లేదు"

అని యొక కాగితమును చేతికొసఁ కుందనలాలు గోరినట్లొక కాగితమును వ్రాసి యాతని కిచ్చి సగర్వముగా నాతనివైపు జూచుచుండెను.

ఇంతలో సిద్ధిలోనుండి సుందరరావుగారు లోపలకరుదెంచి యచ్చటి విషయము లేమియుఁ దెలియనివానిచందంబున కుందనలాలును గాంచి "రామ్ రామ్" అని యాతని సమీపమునఁ గూర్చుండి కాంతారావును జూచి—

"అయ్యా! కాంతారావుగారూ! మీరు నిజముగా కుందనలాలునకు మిత్రకోటిలోనివారు. మీరు మీవిధాయక

కృత్యమును నెఱవేర్చితిరి. మీ రారహస్యము వెల్లడింపక పోయినచో నింతలో హంతకుఁడు దొరకియుండఁడు. వాని కొఱకై మేము గ్రుడ్డివారివలె వెదకుచుందుము. ఈలోపున వాఁడు చల్లఁగా జాఱిపోయియుండును. అందుచే కుందన లాలే గాక—మాపోలీసువారుగూడ మీకుఁ గృతజ్ఞులమై యుండక తప్పదు.” అని యనెను.

కాంతారావున కింతకంటె గావలసినదేమున్నది? ఏయాశయముతో నాతఁడిచ్చోటికిట్టిసమయంబున వచ్చెనో యాయాశయము దీరినది. ఆసంతోషమును బైకి గన్పడనీయక మిక్కిలి వినయముతో—

“అమ్మమ్మ! అంతమాట సెలవీయకుఁడు. నాసహాయము లేకున్నను మీ రీరహస్యమును భేదించి తీరుదురు. మీశక్తిసామర్థ్యంబులు నే నెఱుంగనా? తమకు విశేష శ్రమ లేకుండ మాత్రము జరిగిపోయినది. తమరు పురరక్షకులు. అట్టిమీకుఁ బ్రజలెల్లరును దోడ్పడవలయును. దుర్ఘటకార్యములలో మీరు చిక్కులు పడకుండ చేయుటకై యెల్లరును తోడ్పడవలసినదే. ఇంతమాత్రమునకై తమరున న్నభినందింప వలసిన పనిలేదు. నాకధికృత్యము నేను నిర్వర్తించితిని.” అని యనెను.

కుంద—సుందరరావుగారూ! తమరు సామాన్యులై కొండలఁబడకుఁడు. కాంతారావుగా రీయవలసినద్రవ్య

మొకపక్షములో నిచ్చెదనని నాకు స్వయముగా జీటి నిచ్చిరి. వారీయగనే మీ కిచ్చెదను. ఇదిగో చూడు డాచీటి." అని యాచీటి నిచ్చెను.

సుందరరావాచీటినిజూచి యిట్లనియెను.

"కాంతారావుగారు తగుమనుజులు గావున వారిచిత్త ప్రకారమట్లే పక్షమునిదినములును తాళెదను. ఆతరువాత నైనను నాసొమ్ము నాకిచ్చి తీరవలయును."

అని "కాంతారావుగారూ! మీతో నొక ముఖ్యవిషయమును గూర్చి మాట్లాడవలయు నని మీగృహమున కరిగితిని. అచ్చట మీదర్శనముగా లేదు. ఇచ్చటనైనది. ఒక్కమారిట్లురండు." అని యాతని నొకమూలకుఁ దోడ్కొనిపోయి యేమేమియో గుసగుసలాడెను అంతయునైనపిమ్మట "అట్లే! నాశక్తివంచన లేకుండ మీ కిందు సాయము చేయించెదను. మీరు చెప్పినట్లు నాగన్నయిప్పు డిక్కడకు వచ్చునుగదా? రానిండు. వానికి చెప్పవలసినట్లుగాఁ జెప్పి యొప్పించెదను" అని కాంతారావనియెను.

కాంతారావు సంగతిసందర్భము లేమియు నెఱుఁగకుండెను కాని యొకఁడెఱిఁగియున్నట్లు సర్వమును దనకే తెలిసినట్లు గర్వించుచుండెను, కొంచెముబ్బించి ధూపమువైచినచో జిల్లికుండలోని జలమువోలె నాతనిరహస్యము లన్నియు నీవలబడును. సుందరరావు ప్రయత్నమేమియో దెలిసికొను జ్ఞానమాతనికి లేదు.

ఇంతలో నాగన్న యటకువచ్చెను. కాంతారావు నాగన్నను గాంచి యేదియో మాట్లాడవలసి యున్నదని యాతనిని వెంటఁగదిలోనికిఁదోడ్కొని పోయెను. సుందరరావుగారీమధ్య వీధిలోని కరిగి "రెండు జతల జోడీలతో సిద్ధముగానుండి నాకేక వినినంతనే లోనికిరండు." అని తనభటుల కాజ్ఞాపించి మఱల కుందనలాలు చెంతకు వచ్చి కూర్చుండెను.

పదునైదు నిమిషములు నిశ్శబ్దముగాఁ గడచినవి. ఇంతవఱకు కాంతారావుగాని నాగన్నగాని యీవలకు రాలేదు. వారేమి మాట్లాడుకొనుచుండిరో వినవలయు నను కుతూహలముతో సుందరరావు గది చెంత కరిగెను. అచ్చటాతనికి గుసగుసలైనను వినంబడకపోవుటచే మెల్లగా జేరవైచిన తలుపు నించుక దోసి లోనికి దొంగిచూచెను. అందెవ్వరును లేరు. ఆవలిద్వారము దెఱచియున్నది ఆద్వారమువఱకరిగి యచ్చటనుండి తొంగిచూచెను. అచ్చటను నెవ్వరును లేరు. ఏమాయనని సంశయించుచునే పెరటిలోనికరిగెను. పెరటిలోగూడ వారిరువురును లేరు. పెరటితలుపు దీసియున్నది, సుందరరావుహృదయము ఝల్లుమన్నది. ఇంకేమియున్నది. వలలోఁబడుటకు సిద్ధముగానున్న పిట్టలు రెండునుగూడ నత్యద్భుతముగా నెగిరిపోయినవి. ఇంకేమి చేయఁగలడు? ఇదివఱ కెవ్వరిచేతను బరాభవింపఁబడని సుందరరా వీవిధముగా నాగన్న కాంతారావులచే బరాభ

వింపఁబడెను. సుందరరావునకుఁ దల గొట్టివేచిన ట్లయ్యెను. ఏమిచేయుటకును బాలుపోక బిరబిర యీవలకువచ్చి వీధిలో గనిపెట్టుకొనియున్న పోలీసువారిని తలకొకములకును బంపి మఱల కుందనలాలుచెంతకువచ్చి జరిగినసమాచారమంతయు నాతని కెఱింగించి మఱియు నిట్లనియెను.

కుందనలాలూ! నాగన్న కాంతారావు లిరువురును ద్రోహులనియే నాకనుమానముగా నున్నది. ద్రోహులు లేగాక పోయిన వారిద్దరు "పరారీ"యగుట కేమియు కారణము లేదు. నిప్పుడొక దానికొకటి సంబంధము గల రెండు నేరములున్నవి. మీ మామను జంపినవాఁడు నాగన్న యేమోయను సంశయించుచున్నాను కారణ మేమనఁగా? నిన్న సినిమాకు వెళ్ళినప్పుడు నాగన్న గని, యీదస్తావేజు పెట్టెను జెంబపెట్టుటకును, ద్రవ్యమేదైన దొరకినచో బట్టుకొని పోవుటకును, నాతఁ డింటు దూరియుండును. అప్పటికింకుండే పాతూరి వీరన్న మీ మామను గొట్టి కట్టిపడవైచి పోయెను గదా? ఆ కత్తియు, కఱ్ఱయు, తలుపుబాలగుచ్ఛయుఁ గలవానిపై కి యీనేరము పోవునను తలంపుతో నాక త్తితోడనే మీ మామను బొడిచి యినుపపెట్టె నవరించి యందున్న దస్తావేజు పై జెల్లుపెట్టిరు 22176-5-6 లున్నా రొక్కము నపహరించి పోయియుండును. ఇట్లు చేసితినని నాగన్న కాంతారావున కెఱింగించియుండును. కాంతారావు, పాతూరి వీరన్న మీ

యింట మఱచిపోయిన వస్తువులమాట వినియున్నవాఁడే గావున నేర మాతనిపైకి పోయినచోఁ దనకు క్షేమమని దలంచి యీ రహస్యమును మనచెంత వెడలఁగ్రక్కియుండెను. మనమును ముందు వెనుక లాలోచింపకుండ వెంటనే వీరన్నను బంధించివైచితిమి. నాగన్న కాంతారావు లిరువురును గలసి యీదారుణకృత్య మొనర్చిరి గావుననే యిరువురును పాఱిపోయిరి. కాదేని దస్తావేజుపై జెల్లుపెట్టిన నాగన్న పాఱిపోవక—యేపాప మెఱుఁగని కాంతారా వేలపలాయనమాత్ర మవలంబించును. ఇందలి నిజ మేమనఁగా పాతూరి వీరన్న యీ మామ యొనర్చిన యన్యాయమునకుఁ గినలి కొట్టి కట్టిపడవైచి తొందఱలోఁ దనవస్తువులు మఱచి వెడలిపోయి యుండును. ద్రవ్యాపేక్షతో వచ్చిన నాగన్న నేరమంతయు నావస్తువులు గలవానిపైకి పోవునను నమ్మకముతో యీమామను జంపియుండును. అట్లే నిశ్చయించుకొందమనుకొన్నను నన్నింకొక్క గొప్పసందేహము బాధించుచున్నది. అది యేమందువా? కాంతారావుగూడ నాగన్నతో గలసియేయున్నచో దస్తావేజుపై బెట్టిన చెల్లువిషయ మాతఁడెఱింగియే యుండవలయును. అట్లెఱింగియే యుండెనేని యొకపక్షముదినములలో నీదస్తావేజుకాకీ యసలువృద్ధు లిచ్చెదవని నేఁటి తారీఖుతో నీకేల వ్రాసియిచ్చును? అట్లిచ్చినచో నిన్నటి తారీఖుతో దస్తావేజుపైఁ బెట్టిన చెల్లు దొంగచెల్లవి

మన మనుమానింతు రని యనుకొనఁడా? అట్లనుకొనా నేని మనము గోరినట్లు మన కుత్తరమీయఁగలఁడా? అందుచే నాతఁ డీకొంచెము తీరుయు నెఱుఁగఁడని యను కొందమనుకొన్న- వీరన్న రహస్య మెఱింగించిన వాఁ డీతఁడు. రహస్య మంతయు మనకు దెలిసిపోవునని గ్రహించి వీరన్నను వెంటాడించినాఁ డీతఁడు. ఈతఁడు నిజముగా నేరస్థుఁడు గానిచో పాఱిపోవ నేమిటికి? ఈతఁడు నీకిచ్చిన యుత్తరముతో నితఁడు ద్రోహి కాఁడని న్యాయస్థానమునందు నైతము నిరూపింపఁబడునే. ఇట్టి సందర్భంబందున నీతఁడు ద్రోహియని యనవలసి వచ్చుచున్నది. పాపము వీరన్న చెప్పినదంతయు సత్యమే యైయుండును. అతని కీవిషయమునఁ దక్కువశిక్ష బహుశ ఖైర్వాయిఁ జేయవలయును. పాఱిపోయిన నితని నవలిస్సులు బంధించి యురికంబ మెక్కింపవలయును." అని యనెను.

కుముద—అయ్యా! మీరు చెప్పినదంత సరిగా నున్నట్లు నాకు గనఁబడదు. కారణ మేమందురా? పాపూరి వీరన్న నాఁటి రేయి 8, 9 గంటలమధ్యగదా సూరమామను చెంతకు వచ్చెనని సాక్ష్య మున్నది. అంతవఱ కాతఁడు జీవించి యున్నట్లుగదా? వీరన్న తొమ్మిదిగంటలకో, దాఁటిన తరువాతనో, మాయిల్లు విడచియుండును. అతఁడు మామామను చంపెనా? లేదా? అను విషయ మటుండనిండు. నిన్నిటిరా

తి) రెండవయాటకు నాగన్నగూడ వచ్చెను. అతఁ డేసరగ తిలో గూర్చుండెనో నేను చూడలేదుగాని- సినీమాహాలు లోనుండి యీవలకువచ్చుచుండఁగా జూచితిని. అట్లు చూచి నది నే నొక్కఁడనేకాదు. వీరరాఘవరావును సూరయ్యయుఁ గూడ చూచిరి. వీరన్న మాయింటినుండి వెడలినతరు వాతను- సినీమా రెండవయాట ప్రారంభించుటకును మధ్యనిరువది నిమిషములో యరగంటయో సమయ ముండును. ఈమధ్య కాలములో నాగన్న యింతపని చేసియుండుననుట కవకాశ ము లేదు.

సుంద—ఓవెఱ్ఱివాఁడా! నీకు తెలియదు. నీవు మొదటియాటకు వెడలితివని నాగన్న విని నాఁటిరాత్రి యెనిమిది దాఁటినతరువాత మాయింటఁ బ్రవేశించియుండును ఇంతలో వాతని కాటంకముగా వీరన్న వచ్చియుండును. వీరన్న వెడల గనే తనపని ముగించుకొని సినీమానుండి నీవు రాకుండగనే మాయింటినుండి యీవలకు బోవలయు నని యొందే దాఁగి యుండును. వీరన్న మామామను గొట్టి వెడలగనే తనపని సగము దీరినదని వెంటనే యచ్చటి కత్తితో నొక్కపోటుపొ డుచుట కెంత కావలయును? ఇనుపపెట్టె నవరించుట కెంత గావలయును పోనీ దస్తావేజుపై నప్పుడు చెల్లుపెట్టలేదనుకొ నుము. ఈనాఁడు నీచెంతఁ గూర్చుండి నీయాజ్ఞమెయి కాగిత ములు జూచుచు నీవు పరధ్యానముగా నున్నప్పుడు చెల్లుబెట్టి

యుండును. సినీమానుండి నీవు తిరిగి రాకుండగనే కార్యము లన్నియు ముగించుకొని గృహమున కరిగి శుభ్రవస్త్రములను దాల్చి, తాను సినీమాకు వచ్చినట్లు నలువురకును దెలియు టకై యాటకు వచ్చియుండును. ఆతఁడు సినీమాకువచ్చుట నలువురకును గనపడుటకు గాని కథ చూచుటకు గాదు. అందుచే నొకరీ లయినను లెక్క లేదు. ఆతఁడు సినీమాకు వచ్చినట్లు నీవు నగ్గినచో యందఱును నమ్మెదరు సినీమా లో నున్నవాఁడే నిను మునచ్చియుండు నని యెవ్వరనుకొందు రు? ఈకారణములచే మనము ముఖ్యముగ నాగన్న నను మానింపవలసియున్నది. ఆతఁడు ద్రోహి కాకపోవుటచే పాఱిపోయి యుండఁడు. వాని సత్యమో నిరపరాధ బంధం చిన పిమ్మటగాని తెలియదు. ఎట్లైనను పనిమాత్రమునన్నుం ట సుఖముగా నుండనీయరు ఎత్తుకను పైయెత్తు లెత్తుచు నన్ను మాత్రమిప్పుడు బెట్టుటకై యత్నింతురు. యత్నించు టేమికష్టము? పెట్టిరాదురు? చేతనైనపని కల్పింతురు? వీరింక దొరకుట దుర్లభము. కాసిమ్ము పనిని బట్టితిరెద. నేనింక గృహమునకుఁ బోయెద.

అని సుందరరావు కుండనలాలు చెంతనుండి గృహ మునకు బయలుదేఱి యేమేమియో యనుకొనుచు మెల్ల మెల్లఁగా గృహమున కరిగి కచేరీచావడిలోనుండి గదిలోని

కరుగుచుండఁగా బల్లపై నొకమడచిన కాగితము గాన్పించ నది యేమోయని తెలిసికొనఁజూచెను అందిట్లున్నది,

" పంతులుగారూ !

మా సర్వసౌఖ్యములకును మీ రడ్డువచ్చుచుండిరి. మా పాలిటి నక్షత్రకుఁడవైతివి. మేము నీ పాలిటి యమభటులము గాక తప్పనిసరి వచ్చుచున్నది. నీవు మమ్మింక బట్టుకొనలేవు. మేము పాఱిపోవుటచే హంతకులము మేమని నీవు సంశయించియుందువు. కాని మేము హంతకులము గాము. నీవు మా జోలికి రాకుము నీవు మా విషయమై యెట్టి ప్రయత్నమును చేయకూరకుంటి వేని నీతో మాకు సంబంధము లేదు. ఏమందువు? కత్తికట్టెదవా? కాళ్ళంటెదవా? నిశ్చయించుకొమ్ము. రెండుదినములు గడవు— ఇట్లు,

నిన్ననుసరించియుందు,
నీమిత్రుఁడో-శత్రువో
నీవు నిశ్చయించుకొమ్ము"

సుందరరావది చూచి నిర్లక్ష్యభావముతో నావల బారవైచి "సరే కథలో బడితిని. వీరు సాధారణులుగారు. వీరి విషయమై బూర్తిగా నాలోచింపవలసినదే. సాధ్యమైనంత త్వరలో వీరి నామరూపములు రూపుమాపవలసినదే. సహస్రముఖంబుల వీరిచర్యలు గమనింపవలసినదే. వీరు నన్నవతలమాఁటిపెట్టఁగొనిరేమో యుందురా? చూతము."

ఇట్లనుకొని యాతఁడు లోనికిఁబోయెను. పాఠకమహాశయా! మనము మధ్యస్థులమై యుండి యెవరిపంత మెంతవఱకు సాగునో చూతమా?

---

## నాలుగవ ప్రకరణము.

---

### ప్రతిజ్ఞ.

రాత్రి పండ్రెండుగంటలు దాటినది. భూనభోంతర మతినిబిడాంధకారబంధురమై యుండెను. నీలాంగనామణి మేలిముసుఁగుఁదాల్చిన నీలాంబరమో యనునటు లంధకార మెల్లెడ నలముకొని యుండెను నీలాంబరమున జరీపని చేసిన పుష్పములో యన నక్షత్రములు మినుకుమినుకు మనుచు నజ్ఞానభావప్రకటన మిట్లే యుండుననీ చాటుచుండెను. ప్రకృతి యంతయు నిశ్శబ్దమయమై యుండెను. సమస్తప్రాణులును దమతమ ప్రాణములతోఁ సహా సర్వస్వమును దైవాధీనమొనర్చి నిద్రాదేవికి వశ్యులై యామెయొడిలో, హాయిగా నిర్భయముగా గుండెయలపైఁ జేతులుంచుకొని నిద్రించుచుండిరి.

పురపాలకసంఘమువారు కొలబత్తెములతోఁ బెట్టించిన దీపములు "కాంతిలో మీరా! మేమా? ఘనుల" మని నక్షత్రములతో వాదులాడుచున్నట్లుండెను. నక్షత్రములే తమకంటె కాంతివంతములైనవని యొప్పుకొనక తప్పనిసరి వచ్చినట్లు దీపములు నిస్తేజములై యుండెను. వాదమునం

దోఁచిపోయినవారు చల్లచల్లగా నావలకు జారిపోయిన ట్లొక్కొక్క దీపమే యారిపోవుచుండెను.

ఇట్టి సమయంబున నిరువురువ్యక్తు లొకవలనిండ నీలి వస్త్రములఁ గప్పుకొని గారిసంచారమునకు బయలుదేరిరి. వారిరువురును రాజశాలఁ బడిపోవక క్రక్కక్రక్క సందు లఁబడి తిన్నఁగా నుబుడైనను గనిగి. వారిరువురును మెల్ల గా లోపల బ్రవేశించి యొక్కయనుమునమైనచో నిలువఁబడి యేమేమియో గుసగుసలాడుకొని తిన్నఁగా కారాగారము నకు వెనుకభాగమునకుఁ బోయిరి.

రక్షకభటుఁడు మిగుల శ్రద్ధాభక్తులతో బహారా నిచ్చుచుండెను. ఆతఁడు సబుద్ధైన కీయూలనుండి యొకయూ లకును, నాయూలనుండి యీయూలకును దిరుగుచునే యుం డెను. ఒక్కొక్కప్పుడు తనుపని నిర్వర్తించుకొని యొకయూల కం బమును పట్టుకొని నిలుచుండెను. కారాగారమునందు నున్నవారు పరిత్యక్తసర్వసంపత్తులు సంసారసుఖభోగములు గూడ బంధితులే బంధితులమని వారనుకొనుటచేతగాంగనులుగా నుండిరి. రక్షక భటు లీవలనుండిరి. ఈవల నున్నంత మాత్రమున వీరు బంధితు లెల్ల గారు? బంధితులుగానిచో నిష్టమువచ్చినచోటికి కరుగఁ గలరా? అధికారి సెలవులేని దనుగైన నావలకుఁ బెట్టఁగల రా? స్వతంత్రించి యేపనియైనను చేయఁగలరా? ఎట్టి స్వా తంత్ర్యమును లేనివారు బంధితులుగా కింకెవ్వరు?

అట్లు సబుజైలునకు వెనుకభాగమునకు వచ్చినవా రిరువురును మెల్లఁగా నొకమూలకు వచ్చి యచ్చట డాఁగి యుండి బహారావా డామూలకురాగానే యొకఁ డాతనిపై బడి గంభీరుని నోరుమూసి యానోట గుడ్డలు గుక్కి వైచెను. రెండవవాఁ డాతనికి సహాయుఁడై యిరువురును గలసి యాతనిని కారాగారమునకు వెనుకభాగమునకీడ్చి యచ్చటనాతని కాళ్లును, చేతులును గట్టిగా కట్టివైచి యాపెణకకాతనిని నేలఁబడసి యాతని చెంతనున్న తాళమును దీసికొని యొక్కఁడరిగి చడీ చప్పుడు లేకుండ నొక కారాగారమును దెఱచి యందున్న బాషీరు నీవలకుఁ దీసి మఱల దలుపు యథాప్రకారముగా బిగించి తనయనుచరుని గలసికొని వెడలిపోవుచుండెను.

“వరిపైరుఁ దలవడిగిన వడగండ్లవాన” యనునటు లీబాషీ రెల్లకను దాఁటిపోకుండఁగనే యొకరక్షకభటుని కంటఁ బడవలసివచ్చినది. ఇంతవఱకు ‘గస్తీ’ తిరిగి తనసమయమైపోవుటచే రెండవవాని కాపని నప్పగించి తన దినచర్యపుస్తకమునం దా వచ్చినవానిచే సంతకము జేయించుకొని యాతఁడు తనగృహమున కరుగుచుండెను.

ఈ సబుజైలున కత్యంతసమీపముననే పోలీసులైనున్నది. అందుచేతనే యాభటుఁడు దీపాంతమునకు వచ్చుచుండెను. సరిగా నీసమయముననే కారాగారమునుండి తప్పించి

నవాబిని వెంటబెట్టుకొని యీవలకు వచ్చుచుండిరి. దైవ యోగముచే వీరు మువ్వురును గుమ్మము చెంతకు వచ్చునప్ప టికి యారక్షకభటుండును గుమ్మము చెంతకు వచ్చెను. వీరిని గాంచి "ఎవరు వారు?" అని రక్షకభటుండనెను. దానికి సమాధానమీయక వీరుమువ్వురిలోనను మొదటి యిరువురును వారక్షకభటునిపైఁ బడిరి. కాని యారక్షకభటుండు మిగుల చాకచక్యముతో దప్పించుకొని యాచీఁకటిలో మాయమ యిపోయి చెవులు గింగురులెత్తున స్త్రీల వైపు జొచ్చెను.

ఆ సబుజైలున్న కచేరీలోనే పెక్కుకేకలు గలవు. వాటి సప్పుడుకు మహారాజాంప్రి గలగు ఈమహారా వాండ్రును, జైలులోనున్న పోలీసువారును సీయాలని బిల బిలలాడుచు నీవలకు వచ్చిరి. అందుచే నీచోటి శిఖామణులు మువ్వురు జైలువెనకనుండి పాఱిపోవుట కవకాశము చిక్క నదిగాదు. చామర్లకోట వైపునకు బోవుదమని యాలోచిం చిరి గాని యచ్చటికనతిదూరములోనున్న "బల్లకఫోంటీ"ని జూచి భయపడి యటుపోవుట కిచ్చగింపక గాఢిపములోని కేపోయిరి. ముందు తస్కరులును వెనుక పోలీసువారును నొకరినిమించిన చాకచక్యముతో నొకరు పరుగిడుచుండిరి. పట్టుబడకుండ బోవలయునని బంధితుని విడిపించినవారి యాశయము. పాఱిపోవుచున్నవారినిఁ బట్టి బంధించి పరిఖ్యా తివహింపవలయునని రక్షకభటుల కోర్కె. ఇం దెవరియాశ ఫలించునో చూడవలయును.

ఇం దెవరికైనను దృష్టము మూత్రీభవించినచో తప్పుట కవకాశము లేదుగాని యతిరహస్యమగు నీకటిచీఁకటికిఁ దోడాకస్మికముగా గాలియు వానయుఁ జెలరేగినచొ ఇక్కడ నతే కన్న మిన్న గాన్పించుట లేదు. ఒకలు దెనియుని యూవేశముతో బరుగిడుటలో దేనిమీఁదఁ బడుదురో- ఏగోతిలో బడుదురో- ఏబండిమీఁదనైన- ఏతూముమీఁదనైన- ఎచ్చటనైన- పడినచో బ్రిగానము వచ్చినదనుకొందు రేమో. ఆ తవర్గములోనను- ఆ చీఁకటిలోనను గూడ- దస్యులుగాని- రక్షకభటులుగాని సిరుత్సాహులుగాక యోకబిగని బరుగిడుచునే యుండిరి. పాప మొక్కరైన నూపిరి విడుచు కొనుట కవకాశము లేకుండెను అన్ని వడిగా బరుగుచుండిరి. దస్యు లెవ్వరియో సందులలోనికి మాటకిరి. పోలీసువారు దేనాంతికులు త్రోవదప్పినందున వారిని వెన్నంటి తరుముచుండిరి. ఎట్లయిన నేమి? దస్యులు మెల్లగ తప్పుకొని పోలీసువారు వారినను సరింప లేకపోయిరి గాని మార్గముగుండ వెడలిరో గమనించుటయే భటులకుఁ గష్టమయ్యెను. ఇట్టిసందడియు మా పోలీసువారికి గల్గుటకుఁ గల కారణమేమందురా? నాల్గుసందులు గలిసిన మొగదలకు నిర్యాణము సమముగాసే వచ్చెను. అచ్చటనుండి యేసందులోనికిఁ జోరులు మరలిరో యెట్లు తెలిసికొనఁగలరు? ఒకని కొకరు మాలోచించి నలువురును నాల్గువైపులకు బరుగిడిరి.

అట్లు సందులలోఁబడి పోవుచున్న దస్యులు మువ్వరును రక్షకభటుల కండ్లలోఁ గారమును జల్లి పెద్దచెఱువు సమీపమునఁ గలసందులోనికి వచ్చి యొకతాటియాకులపంచఁ జేరిరి. వర్షములో నింతవఱకుఁ దడిసి యిప్పుడు పంచకరుగుటచే వీరికి చలిబాధ యెక్కువయ్యెను. ఆచలిచేతనే వీరు గజగజ వడకిపోవుచుండ వెనుకవైపాకంబున వరుసఁగా వారిలో నొకఁడు తుమ్మిన రెండుతుమ్ములవలన వాకిటిలో వారికి మెలకువ గల్గుటయు నింటిలోనివారు 'దొంగలు, దొంగలు'' అని యార్చుటచే నుఱింత గడగడ నడకిపోవుచుండిరి. భయపడుటవలన లాభము లేదని వారిలో నొకఁడు ధైర్యముఁ దెచ్చుకొని యింటికమ్మను చెంత దరిగి మిక్కిలి సన్నని గొంతుకతో — అక్కా! సీతమ్మక్కా!! — అని పిలచెను.

ఇంటిలోనివారు — ఎవరు వారు ?

'' నేనక్కా! వీరన్నను. చలిబాధ మిక్కుటముగా నున్నది. తలుపుదీయుము!'' అని వారిలో నొకఁ డనెను. "ఆఁ. వీరన్నవా! నీవా! దొంగలనుకున్నాను. ఇట్లు వచ్చితివేమి?" అని సీతమ్మ యనుచు లేచివచ్చి తలుపు దెఱచెను. వీరన్నయు లోగుమ్మములో నడుగుఁబెట్టి తనకు దాపురించిన పెనుముప్పుమెకు దాఁచికొనకుండ నంతయుఁ జెప్పి తెల్లవారువఱకు దమ్మిందు దాఁచుమనియు, కనుచీకటి యుండఁగనే

గాని- మఱునాఁటి రాత్రిగాని వెడలిపోవుదము గాన నంత వఱకు రక్షించుమనియు బ్రార్థించెను. సీతమ్మ యొక్కక్షణ మాగి యిట్లనియెను.

"వీరన్నా! మీ బావ గ్రామములో లేరు. నేను నిన్ను దాఁచుట కవకాశము లేదు. నీవు నరహత్య యొనరించితివి. నిన్ను నేను దాఁచితినని పోలీసువారికి దెలిసినచో నాకొంప మునిఁగిపోవును. ఉరిపోసి యిబ్బందులలోఁ బడిపోవుటకు నా కిష్టములేదు. ఉత్తరక్షణమే వెడలిపొమ్ము. లేదేని నేను స్వయముగా బోలీసువారిని బిలిచి నిన్ను బట్టించెదను." అని సీతమ్మ యనెను.

వీరన్న కీపల్కులు పెనుపిడుగులగా రై. ఈమెకు బంధుప్రేమ యెట్లు తల్లడిల్లిపోవుచున్నదో చదువరీ! గమనింపుఁడు. అవస్థాభేదము వచ్చినప్పుడు దాయాదులును విరోధులగుదురుగదా?

వీరన్న యీ వాక్యములాలించి మఱి యచ్చట నిలువ లేమి వారి యాజ్ఞను గూడ నాసిననుసరించిరి. వెంటనే యాగ్రామమునుండి యీయిద్దరు వచ్చి గ్రామము విడచి పొలములలోఁబడి యొక్క పెద్దదూరమువఱకుఁ బోయిరి. ఇప్పటికి దైవకృపవలన బోలీసువారికండ్లలో కారముగొట్టి తప్పించుకొనఁగలిగితిమని యొక్కసారి నిట్టూర్పు విడిచిరి. పాపము వారి కెక్కడకు బోవుటకును నవకాశము లేకుండఁ

పోయినది. తడివస్త్రములు విప్పినచోఁ గట్టుకొనుటకు పొడి వస్త్రములు లేవు. అందుచే నతఁడే పిండుకొని మఱలఁగట్టుకొనిరి. పిమ్మట వారిట్లు మాట్లాడిరి.

వీర—గోవిందా! నాయభిప్రాయము దీసికొనకుండ మిగులఁ జెడుకార్య మాచరించితివి. నన్నా జైలునుండి తప్పించినప్పుడే రా ననవలయు ననుకొంటిని గాని నే నక్కడ భీష్మించినచో మీ రిరువురుఁ గూడ నాపదలలోఁ బడిపోవుదు రేమో యని శంకించి వచ్చితిని. నన్ను విడిపించుటలో మీ యభిమత మేమి?

గోవిం—బావా! అభిప్రాయ మేమియో నీ వెఱుఁగవా? నీయట్టి సత్యసంధునకు శిక్షాప్రధానము దటస్థింప నూరక బడియుండఁగలమా? ఇం దెవ్వరి యపకృతమున్నదో- ఎవ్వరా మాధవలాలును సంహరించిరో- ఏమో తెలియుట లేదు కాని- తొలుత నీవపరాధి వని నిన్ను బంధించిరి. కుందనలా లింకొకనేర మేదియో నాగన్న కాంతారావులపై మోపెనట. అది యించుమించుగా ఋజువైనదఁట. ఆకారణమున వారిరువురును బట్టబడుదురేమో యనుభయంబునఁ బలాయనసూత్ర మవలంబించిరి. వారే యొక యుత్తరమును వ్రాసి సుందరరావుగారింటఁ బడవైచిరఁట. ఇప్పుడు వీరే మాధవలాలును జంపియుందురా యని సుందరరా వనుమానించుచున్నాఁడట. ఎవ్వ రెట్లనుమానించిన మన కేమి? నీవు

నిర్దోషివని లోకమునకు వెల్లడిగావలయును. అందుకు మన మే విశ్వప్రయత్నము జేయువలసియున్నది. నీవు కారాగారమునందే యున్నచో నీనిర్దోషత్వము లోకమునకుఁ దెలియుట కవకాశము లేదు. మిగుల సత్యవ్రతుఁడ వని యింతవఱకు బ్రసిద్ధికెక్కిన నీ వకారానుమపుఁడాపు చావవలసివచ్చును. నీ కీర్తి వ్యర్థమైపోవును. నీ వివలకు వచ్చినచో నీవు సత్యవంతుఁడవని నిరూపించుకొనుటకుఁ బెక్కవకాశములు లభింపవచ్చును. కావున నిన్నుఁ విడిపించితిమి. కావున నీవు మాపోత్సాహమున నకార్య మాచరించితి నని వగవక- నీ పైనున్న నేరమును బోగొట్టుకొని మాకు సంతోషమును గూర్పుము.

వీర——కానిండు. మించినదానికి విచారించిన నేమి ప్రయోజనము. నాజనని యెట్లున్నది ?

గోవిం——విచారింపకుము. ఆమె నీస్థితి విని గుండె పగిలి యీలోకమును విడిచినది. చేత రాగిపైస లేదు. దహనాదిక క్రియ లెట్లా యని యాలోచించి యేమైనను సరే యని మా చెల్లెలిచెంత కరిగి సంగతి విశదముగా దెల్పితిని. ఇదివఱకే నికీదురవస్థ వచ్చినదని కంటికిని మంటికిని నేకధారగా నేడ్చుచున్న మాకాంతమ్మ నీజనని మృతినొందుట విని యడలి- యనేకవిధముల విచారించి- దహనాదిక్రియల కిరువది రూప్యము లొసంగినది. వెంటనే యామెను

లన్నియు నిర్వర్తించుకొని- నిన్ను నేఁడే విడిపింపవలయునని నిశ్చయించుకొని విడిపించితిని.

తనతల్లి దుర్మరణము విని వీరన్న మిగులవిచారించెను. ప్రత్యక్షదైవం బగు మాతృదేవత గతించినప్పుడు- అందునఁ దనదుస్థితిని విని గుండెపగిలి మరణించిన దని వినినపుడు- ఆత నికెగల్గు విచార మిట్టిదని వర్ణింప నేరితరము?

అట్లు విచారించుచున్న వీరన్నను గోవిందుఁడును, వానిమిత్రుండగు సుబ్బన్నయు నూరడించిరి. వెంటనే వీరన్న "మిత్రులారా! నాకీవిపులప్రపంచమున నా యనువా రు మీ రిరువు రేయున్నారు. మీ యిష్టమువచ్చినట్లే చేయుదును. నాతల్లిని దహనపఱచిన స్థలమునకు దోడ్కొని పొండు. ఒక్కమా రాస్థలముజూచి నామాత కొక్క వందన మాచ రించి వచ్చెదను." అని యనెను.

తరువాత నాముగ్గురును బయలుదేఱి శ్మశానమున కరిగిరి. వీరన్న తల్లిని దహనపఱచిన స్థలమును జూచి యచ్చట గూర్చుండి యనేకగతుల విచారించి విచారించి చేయునది లేక తల్లి గుడిహాస్తము భస్మమును దీసి—

"ఓ స్వర్గలోకమందున్న నాతల్లీ! ఎట్టి విచారమును లేక దివంబలంకరించుటకు సిద్ధముగా నున్న నీకు నావలనఁ దీఱనిదుఃఖ ముద్భవించినది. విచారము తోడనే నీవు దివికేగి తివి. కాని తల్లీ! నేనట్టి ద్రోహమును నీపాదములాన చేసి

యెఱుంగను. ధనముపోయినను- ధవుండుపోయినను- తగని తప్పని కష్టములు వచ్చినను- నన్నుం జూచుకొని యాకష్టము లెల్ల మఱచి హర్షప్రఫుల్లవదనముతో గాన్పించెడిదానవు. అమ్మా! ఇప్పుడట్లు గాన్పించి నీసుతుని మనోవ్యథ నించుక తగ్గింపవా? అయ్యో! నిన్నుం జూచు ప్రాప్తమింకీజన్మమున నాకు లేదా? నేను మందభాగ్యుండను. అమ్మా!... అమ్మా!... అమ్మా!... స్వర్గమునుండియే నీతనయు నాశీర్వదింపుము. ఇదిగో! నీ భస్మమును బట్టుకొని ప్రతిజ్ఞజేయుచున్నాను. నాకు వచ్చిన యాపత్పారావారమునుండం దొలంగంజేసికొనుటకై యీశ్వ ప్రయత్న మొనర్చి జయమును గాంచెదను నాకు జయముగ లుగునటు లాశీర్వదింపుము. నా నిర్లోభిత్వమును లోకమునకు వెల్లడించి నీ యాత్మకు శాంతిం జూర్చెదను. నాప్రయత్నము నకు నీ యాశీర్వాదబల మిమ్ము. నాకు సెలవొసంగుము."

అని నిమీలితనేత్రుండై కొంతవఱకు మనఃపద్మమునం దనతల్లి దివ్యమూర్తిని ధ్యానము చేసికొని—నమస్కరించి— మున్నాత్రా కాష్టముచుట్టును ప్రదక్షిణమాచరించి- సాం గిలి మ్రొక్కి కొంతభస్మమును దీసి కండ్లకద్దుకొని యొక చెంగున ముడివైచుకొని కొన్ని యస్థికలను దీసి రెండవచెం గున ముడివైచుకొని—మఱల నమస్కరించి—

"బావా! ఇంక పోవుదమురమ్ము. మన మీపరిసర ప్రాంతముల నున్నచో బోలీసు వారికి మఱల బట్టుబడుదుము.

కావున బోదము రమ్ము. తరువాత దానికిఁ దగిన విషయము లాలోచించి కార్యరంగమున కుటిలకి సామర్థ్యమును వెల్లడించుకొనుటకై ప్రయత్నించెదము. అంతవఱకు మనము ప్రచ్ఛన్నులమై యుండక తప్పదు. రండు పోదము" అనెను.

తరువాత నాయకద్వయము గలసి యేమేమియో మాట్లాడుకొనుచు నింకను జీఁకటియుండఁగనే పరులకంటఁ బడకుండ వెడలి పోయిరి.

---

## అయిదవ ప్రకరణము.

---

### కుందనలాలు.

"చేతినుండి పోగొట్టుకొనిన వస్తువు మరల దొరకుట మిగుల దుర్భరము" అని యుర్దూభాషలో నొకసామెతగలదు. ఒక్కయుర్దూలోనే యనుమాటయేమి ? ప్రతిభాషలోను గలదు. కాని సామెతగాగలదా? లేదా? యనునదియే చూడవలసినది. సామెతగా లేకున్నంతమాత్రమున సత్యమునకు దూరమైపోవునా?

పోలీసువారి కనుఁబ్రామి కారాగారమునుండి వీరన్నను గోవిందునును, వాని మిత్రుండును గలసి తప్పించి రెండుమాసములైనది. అనఁగా నాగన్న, కాంతారావులుగూడ పాఱిపోయి రెండుమాసము లైనదనుమాటయే గదా? వీరందఱు కొఱకును గూడ సుందరరావు ప్రయత్నించుచునే యుండెను.

పిరిబాదనమే కొనసాగవలెనని తాత్ప్రయుక్తించిన నేమిలాభ ము? ఇప్పుడు పిరిబాదనము, నటువారిబాదయుఁ గూడ గానవ చ్చుట లేదు. కొందఱు సాహసముతో ప్రయుక్తించినను వారిబా ధలు గానరాకుండుటచే పరిహాసకర ప్రయుక్తములు మాను కొని సహాయక్రియుక్తము లోపించియుండెను. ప్రాణభీతి మాయి పారిపోయినవారు సాధారణముగా మఱలఁగాన్పిం తురా?

చతురశ్రీ! కుందనలాలు స్థితిగతు లెట్లుండెనో గమ నింతము రమ్ము.

కుందనలాలు సుందరగా ప్రవదేశించినట్లు మువ్వురు సేవకులను నియమించుకొనెను. ఒకఁడు పగలెల్లఁ బనిచేయు టకును, మిగిలిన యిద్దరును రాత్రి తనగృహమునకుఁ 'బ హారా' యిచ్చుటకును నేర్పాటు గావించెను. అన్నివ్యవహా రములను దానే చూచుకొనుట మిగుల కష్టము గావునఁ బని తెలిసినవాఁడనియు పరిచయస్థుఁడనియు నాకుల వీరరా ఘవరావును "గుమస్తా"గా నియమించుకొనెను. గతమైన మామ పోయిన గృహము తన 'కచ్చేరి' గా నేర్పరిచి యొకొక చక్కనిగృహమునకు బసమార్చెను. మాధవరావు వ్రాసిన విల్లుప్రకారము కుందనలాలు లాయాస్తికి సర్వస్వతంత్రుఁడై పోయెను.

వెనుక కుందనలా లనిన మహావాక్య మొకటి పాఠక మహాశయులకు జ్ఞప్తియుందుండవచ్చును. అయినను మరల జ్ఞప్తికి దెచ్చుచున్నాను.

“గజము పదిరూపాయలకుఁ గొన్నను-పదిగజములొక రూపాయకుఁ గొన్నను నుపయోగ మొకటియేగదా? లక్షలున్న వని లక్ష్యము లేకుండ ఖర్చు పెట్టినచోఁ గ్రియా క్షయపాత్రి సిద్ధము. ఎంతపొదుపుఁగా నాడుకొనిన నంతమంచిది” అని యనెను. కుందనలాలనినవాక్యమును గుందనలాలే మఱచిపోయెను. ఈతఁడు మిగుల విలువగల వస్త్రములకై విశేషధనము వినియోగము జేయుచుండెను.

బుద్ధులుగఱపువారు లేకుండుటచేఁ గుందనలాలునకు దుర్వ్యయము నానాఁట హెచ్చిపోవుచుండెనేగాని తగ్గెడి సూత్ర మేమియు గానవచ్చుటలేదు. నేఁటివఱకు తాంబూల మెఱుంగనివాఁ డిప్పుడు పుక్కిట ‘కిళ్ళీ’ లేకుండ నుండలేకుండెను. గడియారముమార్కు-సిగరెట్టు కాల్చుకొనుటకు గతిలేక యెన్నియోమారులు వీరరాఘవరావును యాచించినవాఁ డిప్పుడు వీరరాఘవరావునకుఁ గత్తెరమార్కు- సిగరెట్లే యొసంగుచుండెను. ఇల్లు గదలవలసివచ్చినచో బండి. ప్రతినాటకమునకు- ఉన్నచో సినీమాకును హెచ్చుతరగతి టిక్కట్లతో వీరరాఘవరావును వెంటఁబెట్టుకొని వెడలవలసినదే. పక్షమున కొకమారు బట్టలుమార్చుటకవకాశము లేని

వాఁడు దినమునకొక్కమారు మార్చుచుండెను. ఆ త్తరువుల లో నాణ్యమైనవానినే యుపయోగించుచుండెను. కుంకుడు కాయలకు హెచ్చుడబ్బగునని శీకాయయే గతియైనవాఁడు పి. యర్సు, వైటురోజ్, శాండిల్ వుడ్, మొదలగు రకరకముల హెచ్చుసబ్బు లుపయోగించుచుండెను. మాధవలాలు బరుండు స్థలమునకు బ్రక్కగదిలో గోట్లకొలది నల్లులతో నుండు తుంగచాపయే గతియైనవాఁ డిప్పుడు పందిలిపట్టెమంచము, దానిపై పీచుపరుపు, దానిపై రెండు దూదిపరుపులు, దానిపై మొకమలు టెక్కాలు, దివ్యమైన జాలరు, మంచముననిరుప్రక్క లద్దములు, గదిలో రెండు నిలువుటద్దములు, తిరుగుకుర్చీలు, ఊగుడుకుర్చీలు, నేలపయి బల్లాకృతివాచీ, ఒకపంకా- దానిని లాగుట కొకకూలివాఁడు.

చేతికొకరిష్టువాచి, ఒక జేబుగడియారము, పనిలేనప్పుడు తిరుగుట కొకద్విచక్రశకటము, పట్టుకండువాలు, ఒకటేమి? ఎన్నివిధముల దనకు సౌఖ్యముగావలె ననుకొనెనో- ఎన్నిమార్పులవలనఁ దనకు సౌఖ్యముగలుగునని తోచెనో- అన్నిమార్పులను జేసెను. అన్నిప్రయత్నములును చేసెను బొంబాయిలోనున్న తన స్నేహితున కొకయుత్తరము, నాలుగైదు వేల మధ్యధరలోఁగల సర్వోత్తమమైన చలనహేతుకశకటము (Motar Car) ను బంపించుమనియు, దగ్గఱుండి మంచిదిచూచి పొగబండిలో బంపించుమనియు, మఱువవల

దనియు వ్రాసెను. ఇట్లెన్నియని వర్ణించిచూపఁగలము. ఈ రెండు మాసములలోనను గుందనలాలునకుఁ గల్గినమార్పు లత్యద్భుతములు. లక్షలు చేతికివచ్చినప్పుడు మార్పుమాత్ర మేలరాకబోవును. ఐశ్వర్యమే సర్వసౌఖ్యములకును మూలాధారముగదా?

గుమస్తాకు స్వాతంత్ర్యము హెచ్చెను. యజమానికి బద్ధకము హెచ్చెను. అవసరమైన పద్దులమీద యప్పుడప్పుడు సంతకము లొనర్చుటయే కష్టముగా నుండెను. అట్టి కాగితములున్నప్పుడు యజమానికి జూపుట గుమస్తాకును గష్టముగానే యుండెను. యజమాని ధనమదాంధుండై పోయెను- గుమస్తా గర్వాంధుండై పోయెను. యజమానిదృష్టి జగన్మోహినులగు మదవతీమణులమీఁదకును- గుమస్తాదృష్టిజగన్మోహన మగు కనకముమీఁదికిని పోఁజొచ్చెను. ఇందెవ్వరి యాశయము లెంతెంతవఱకు ఫలించునో ముందుముందు జూడవలసియున్నది. నేఁటిస్థితి యెట్లున్నదో యట్లే నిర్మించితిమి.

పెంకిసేవకునివలన యజమానికిని హీనపుదీపమువలన నింటికిని మొగమాటపు బెండ్లామువలన మగనికిని- అవిధేయుం డగు పుత్రునివలనఁదండ్రికిని 'దూబరా' కర్చుగల యజమానివలన గృహమునకును- రోగనిదాన మెఱుఁగని వైద్యునివలన రోగికిని- దుర్బుద్ధిగల గుమస్తావలన నధికారికిని- ఎన్నటికైన సేమముగలదా? సర్వనాశన మగుట కథ్యం

తరమున్నదా? రాత్రి మెత్తనివాడైన గట్టి పొన్నికాళ్ళతో నడచును

ఇట్లున్నను కుందనలాలు వ్యవహారమునందుమాత్రమింకను నంతగా శ్రద్ధ వహింపలేదు. వ్యవహారమిప్పటి వఱకు గుమస్తాచేతిమీదుగా యథాప్రకారముగా నడచుచునే యున్నదని చెప్పవచ్చును.

కాంతారావు పాటిపోస్టుచే యాతనిపై న్యాయస్థానమున దావా దెచ్చెను. దావా దాఖలైనగి ప్రతివాది పలాయనముచేయ్యెను. విచారణ యెట్లు జరుగును? ఒకన్యాయవాదిని బెట్టి నాగన్న కాంతారావు లిద్దరును గలసి చేసిన ఫోర్జరీ పత్రముగా ఋజువుగా తేలంగించి యీభూములు తనఖాదీరునట్టి కేవలముగానైనను న్యాక్రాంతము జేయుట కవకాశము లేకుండునట్లు చేయించెను. వీరరాఘవరావును బంపి యాభూములను జూచిరమ్మనెను. ఆభూములెవ్వరును దిరిగి తనఖా బెట్టకూడదనియు, కొనగూడదనియు జాటింపించెను. వీరరాఘవరావు మొదలి మునసబు కరణములను గలసికొని- కాంతారావు తనఖాదస్తావేజులో వ్రాసినభూములనెంబర్లుజూపి యాభూములెట్టివని యడిగెను. అట్టినెంబర్లుగలభూములే యాగ్రామమున లేవని వారనిరి. వీరరాఘవరావింకను బెద్దలగలసికొని యాభూముల విషయమై చర్చించెను. కాంతారావెవ్వరో యెఱుంగమనిరి. ఆవాక్యము లాలించి వీరరాఘవరావు నెత్తిని చెంగువైచుకొని- వచ్చినదారినే

పెద్దాపురమున కరిగి యీసంగతి కుందనలాలునకును- న్యాయవాదికినిఁగూడ చెప్పెను. ఈసంగతి విని యందఱును నిర్విణ్ణులైపోయిరి.

ఇంకా విషయమై లాభములేదనుకొని పెద్దాపురములో గాంతారావు కట్టించినగృహమైనఁ దన బాకీక్రింద నిలుపవలయునని ప్రయత్నించెను. కాని యాగృహ మాతని గృహిణిపేర లెక్కలలో నమోజు యున్నది. కాంతారావు భార్యయగు సుబ్బలక్ష్మికి పుట్టినింటివారు పసుపుఁ గుంకుము క్రింద నిగృహము గట్టించిరఁట. అనఁగా నది స్త్రీధనము. ఆధనము కుందనలాలున కెట్లు స్వాధీనమగును ?

కుందనలా లెన్నివిధములనో ప్రయత్నించెను. న్యాయవాదు లెందఱితోనో గలసికొని యావిషయమై ప్రయత్నించెను. కాంతారావునకు స్థిరాస్తి లేకున్నను చరాస్తి యేమైన నున్నదేమో యని చూచెను. ఏవిధముగను లాభింపక పోవుటచే మూఁరాడ కింట దూరెను.

పాప మూరెండువేల యైనువందలకొఱకును నైదారువందలు ఖర్చుపెట్టి న్యాయస్థానమునకు నెడలి నిరాధారుఁడై—పరారీ యైనవాని నేమియుఁ జేయఁజాలక సిగ్గుపడి చల్లగా గృహమునకు వచ్చి కూర్చుండెను. పాపము! చెంప పెట్టు గోడపెట్టుకూడ తగిలినది. కాని యాతని కంతగా బొప్పి కట్టినట్లు మాత్రము గానరాదు.

# ఆ ఱ వ ప్ర క ర ణ ము.

## బుడబుక్కలవాఁడు.

పారిపోయినవా రెవ్వరును గాన్పించుటలేదని సుందరరావూరకొనలేదు. పారిపోయినవారి నామ, రూప, విలాసాదు లన్నియు విశదముగా వ్రాసి ప్రతిపోలీసుస్టేషనునకును బంపించెను. ప్రతితాలూకాకును, ప్రతిజిల్లాకును వారి వారి చహరా (పోలిక) తెలియురూపపటములఁ బంపించెను. ప్రాణభీతిమెయి యాంధ్రదేశమే విడచి యుత్తరహిందూస్థానమునకో- దక్షిణహిందూస్థానమునకో పోయి-యేభిక్షుకుని రూపమునో- యేసన్యాసిరూపమునో జీవయాత్ర జరుపుకొనుచుండిరేమోయని తలంచి పైఁజెప్పిన స్థలంబులకుఁగూడ వారివారి చహారా బంపించెను. చేయవలసిన ప్రయత్నములలో లోపమేమియు జేయుటలేదు. "మీరుజెప్పినపనికై బ్రయత్నింతు" మని కొన్నిచోట్లనుండియు, "ప్రయత్నించుచున్నా" మని కొన్నిచోట్లనుండియు, సమాధానములు వచ్చినదిగాని కార్యసాఫల్యమైనట్లెచ్చటనుండియు వార్తరాలేదు. వారియునికియే దెలియకుండునప్పు డాతఁడేమి చేయఁగలఁడు? వారిఁ బట్టుట కెట్లు ప్రయత్నింపఁగలఁడు? రవంత వారియునికి దెలిసినచో వారిని మట్టుబెట్టవలయునను నుబలాటముమాత్రమున్నది. వారి యు

నికి దెలియుటయే గగనకుసుమమై పోయినది. అతని కీయాలోచనములోననే మైదారుమాసములు దొర్లిపోయినవి. నేర మంతకంతకు పాతబడిపోవుచున్నది. వాని కింక దొరకుదు రనునాశమాత్రి మేవియు లేకుండ బోవుచుండెను. వారింక దొరకరని సుందరరావు పూర్తిగా నిస్పృహ వహించెను. కాని ప్రయత్నమును మాత్రము [illegible] మానదలంచుకొనలేదు. తుద కేమగునో?

సుందరరా వొకదినంబున [illegible] గంటలవేళ దినపత్రికా [illegible] డి నాంటి టపా చూచుకొనుచుండెను. [illegible] నొకయుత్తర మాతని కంటబడెను. దానిని విప్పి యొకసారి చదివెను. ఆయుత్తరము [illegible] రొక్కనిమిషము యూరకొని 'అహా! [illegible]' యని మరల నిట్లు చదివెను.

ఆర్యా !

నమస్కారములు. నేను మీకపరిచితుండను. నా పేరు హరిపురుషోత్తమరావు. అంతమాత్రమునంగూడ నన్ను దమరు దెలిసికొనంజాలరు. నే నొక యపరాధరహస్యపరిశోధకుండను. నెం 164 రు G. D. క్రాసుమార్కు గుర్తు నాది. ఈ చామర్లకోటపోలీసుసబుయిన్స్పెక్టరువారికి మాత్రము నాయుద్యోగము దెలియును. వారే మీకు తెలియంజేసిన

చోరుల విషయమై నాకుఁ జెప్పి ప్రయత్నించుమని యా జ్ఞాపించి వారివారిచహరాలొసంగెను. నేనును బ్రియత్నించుట కుత్సాహప్రపూరితుఁడనై యుంటిని నేఁటి కైదు దినముల క్రిందట నాయత్తగారి యూరగు జగ్గాపురమునుండి, నా భార్యతోడను, నా బావమఱఁదియగు గంగాధరరావుతోడను చామర్లకోట వచ్చుచుంటిని అట్లు మేము వచ్చుచుండఁగా బాటమధ్య దొంగలు మమ్ము జుట్టుకొని బావమోఁద గొల్లగొట్టిరి నేను నిస్సహాయముగా చేయునదిలేక లొంగిపోవలసివచ్చినది. నాయూసిత్తోఁబాటు నావస్త్రము, నా సొమ్ములను పిస్తోలును గూడ నపహరించిరి. నాభార్యను, నా బావమఱఁదిని గూడ దోడ్కొనిపోయిరి. ఏ కారణముననో నన్ను మాత్రము విడచిరి. నేను నాయుద్యోగలక్ష్మిని, నా బావమఱఁదిని నాసర్వస్వమునుఁ బోఁగొట్టుకొని నిరాధారుఁడనై చామర్లకోటవచ్చి దొరతనమువారి కీయుదంతమును దెలియఁజేసికొంటిని. ప్రతి పోలీసు స్టేషనకును యీసంగతి తెలియఁజేసి నెంబరు స్పష్టముగా వ్రాసి మోసపోవలదని హెచ్చరించితిని. తమ రా ప్రాంతమం దన్వేషించినచో దస్యులు దొరకవచ్చును. వారు మీరు చెప్పిన దస్యులేయని నా కనుమానముగానున్నది. వారు మాట్లాడిన మాటలలో నట్టియర్థము స్పష్టముగా గనఁబడుచున్నది. తమకుఁ దీరుబడియైనచో నొకమారు దర్శన

మిప్పింపుడు. చామర్లకోటపోలీసుస్టేషనులో నడిగినచో నాబస తమకు తెలియఁజేతురు.

ఇట్లు మీదర్శనాభిలాషి,
చామర్లకోట. హరిపురుషోత్తమరావు,
దేవాలయంవీధి.

తప్పకానాఁడే హరిపురుషోత్తమరావును గలిసికొని సంగతి సందర్భములు కని యాదస్త్రులను పట్టుకొనుటకై ప్రయత్నించి తీరవలయునని నిశ్చయించుకొని గడియారమువంక జూచెను. నాలుగు గంటలు గావచ్చినది. వెంటనే దుస్తులు దగిలించుకొని ద్విచక్రశకటము దీసికొని వీధిలోనికి వచ్చెను.

ఇంతలో నొక బుడబుక్కలవాఁడు చేతిలోని డమరుకమును వాయించుచు "అంబా పలుకు-జగదంబా పలుకు-కాళీ పలుకు- మహాంకాళీపలుకు- (ఒకసారు గువాయించి) ఖామందు లిప్పుడు ప్రయాణము దలపెట్టినారు- ప్రయాణ దలపెట్టినారు- కాని లాబం లేదు- మోసం జరుగుతాది. మోసంజరుగుతాది- నిజంసెప్పుదేవి!— నిజంసెప్పు తల్లీ! (మరలవాయించి) బాబుగారొక కార్యంతల్చారు— అదేంటవుతదో సెప్పుతల్లీ! సెప్పుతల్లీ! (వాయించి) అదికానదం కట్టం మీఁదబాబూ! ఒకదుష్టగ్రహంమిమ్ముసూత్తోంది. మిమ్ము పైకిరాకుండా సేత్తోంది. గ్రహశాంతిచేయిత్తె జయము కలుగుతాది. జయముకలుగుతాది. అంబాపల్కవే- జగదంబా

పల్కవే. (వాయించి) గొప్పకట్టాలు రాబోవుతున్నాయి. రాబోవుతున్నాయి. ఎన్నొచ్చినా గెలుస్తారు. చందేహం లేదు. ఊరికి ఉత్తరాన్న భూమి కొంటారు, గొప్పమేడ కడతారు. కాళీయోగముంది. రామేశ్వరం వెడతారు. పాలాఅదృష్టముంది. కాళీపలుకు—మహంకాళీ పలుకు— (వాయించుచుండెను.)

అంతఁ దక్కికను వాయించుచుండఁగనే సబుయినస్నిక్తరగు కామేశ్వరరావు వచ్చి ప్రయాణమయి యిప్పుడే వీధిలోనికి వచ్చిన సుందరరావుగారిని జూచి నమస్కారమాచరించి "నాకుమే సమయమునకు వచ్చితిని. స్నేహమున కొక యుత్తరము వచ్చినది. మీరు వెడలినచోఁ జాల చిక్కులు పడియుందురు. బాధుణమైన లేఖ. మీరుఁ జూపవలయునని యు, దీనివిషయమై నేను గట్టిప్రయత్నము మొనరింపవల్లయు ననియుఁ దెచ్చితిని" అని యుత్తరమిచ్చెను.

"నిజంసెప్పు తల్లీ! సత్తెంసెప్పుతల్లీ! సర్వదిగ్విజయమవుతాది—"

"ఛిఛీ! నీకు శిక్షా హాశా లేదు పెద్దాపిల్లా లేదు మధ్యాహ్నమున మస్తి నొకరువేగుపరముగా ట్రిం. పో పో" అని సుందరరావుగారాయుత్తరము జూడఁబోయెను.

"ఒక పత్త్రమెయ్యుంటి బాబూ! వేసుంటిఁ వేసుకుంటాను. దేశదేశాల మీపేరు చెప్పుకొంటాను. దారావా

దీకోటిచ్చారు. రెడ్డిగారా దీజదీక్షా దత్త యిచ్చారు. చినిగిపోయిన పాతగుడ్డ ప్రభుత్వవారు చెపటూడ్చినదైనా సరే." అని బుడబుక్కలవాడనుచుండ "ఛీఛీ! పొమ్మని చెప్పుచుంటి నీకుగాదు. పోపో! సత్రము లేదు గిత్రము లేదు" అని సుందరరావన బుడబుక్కలవాండు మాటాడక ప్రక్కయింటికి పోయెను. తరువాత సుందరరావు యుత్తరమిట్లు చదివెను.

"సుందరరావూ!

నీవు మాయింటికి దెబ్బతీయ కొల్లగొనుచున్నను, ఇంత వఱకు నీతోఁ బోరుటకు మా కవకాశము లేక యూరకొంటిమి. ఇప్పుడు సర్వసిద్ధముగా నుంటిమి. నీ చాతుర్యము జూపుము. నాంటిరేయి నిన్నుగొల్లగా లాల్చంద గృహము దోంచుకొనదలంచితివి. నేలకు నిల్చుటతో వచ్చి నీదుర్భాగ్యము మా కుంగలుగఁజేయుము. నన్ను బట్టుటకై నీయిష్టము వచ్చినన్ని ప్రయత్నములు జేసికొమ్ము. ప్రయత్నలోప మొనరించితివని విచారింపకుము. నాంటిరాత్రి దోచుకొనిన ద్రవ్యమెల్ల బీదలకు దానము చేయనెంచితిమి. నీకు ధైర్యమున్న—శక్తియున్న—లాల్చందును గాపాడుము. నిన్నింక మాత్ర మింటుఁబడి యుండనీయము. నీవు వేయిమందితో వచ్చినను నేను వెఱవను. ఇందు నేను దిగ్విజయమునుగాంచి నీ కవమానము కూర్తును.

వీరేంద్రకేసరి"

అట్లున్న యుత్తరమును జదివి యొక్కనిముషమాగి కామేశ్వరరావును గాంచి యిట్లనియెను.

"అయ్యా! నే నిప్పు డొకసారి చామర్లకోట వెడలి వచ్చెదను. అక్కడ నెంతయో పని లేదు. ఒకగంటమాత్ర మక్కడనుండి వచ్చెదను. మీ రీలోపున లాల్‌చంద్ గృహమున కరిగి వాని యావత్తాస్తియు దాఁచుకొమ్మని హెచ్చరింపుఁడు. తరువాత మనరక్షకభటుల నెల్ల దూరదూరములం దుంచి యాయిల్లు చోరగ్రస్తముగాకుండ, గాపాడుట కాజ్ఞ యిండు. నేను వెంటనే వచ్చెదను. ఇది యార్భాటమేగాని మఱియొకటి కాదు. మనలను భయపెట్టుటకై యిట్లు వ్రాసి యున్నాఁడు. ఇంతబహిరంగముగా మనకుఁదెలియఁజేసి యాతఁ డంతపని చేయఁగలఁడా? మాతము. మీరు మీపనిమీఁద వెడలుఁడు. నే నత్యంతశీఘ్రముగా వచ్చెదను" అని సుందరరావు ద్విచక్రశకటముపై వెడలిపోయెను. ఆవెనుకనే కామేశ్వరరావు వెడలిపోయెను. ఆసమయమునఁనే బుడబుక్కలవాఁడు మఱల వెనుకకుఁ దిరిగి యింకొకయింటికి బోవుచుండెను. ఆతఁ డీవాక్యము లాలించెనో లేదో తెలియదు. ఆతని కీవాక్యములతోఁ బని యేమిగలదు? అందువలన నాతని కేమిలాభమున్నది?

తీసియున్న వీధితలుపు బిగించుటకై సుందరరావుగారి భార్య వచ్చుచుండెను. బుడబుక్కలవాఁ డామెను గాంచి

యా యింటియింగల కరిగి "అంబాపలుకు జగదంబాపలుకు మీరొక కార్యం తల్పారు. ఆకార్యం నడిపటిసుఖముగా వెడితే జరుగుతుంది——(వాయించి) కాని కష్టము. జయము తప్పదమ్మా! జయము తప్పదమ్మా! శుభదేవతలు మిమ్మ చూస్తున్నారు. మీయజమాని కష్టములోనున్నారు. వారి క్కడికీ వెళ్ళకుండా చేస్తే మేలవుతాది- మేలవుతాది- లేక పోతే చిక్కులొస్తాయి- కాళీ- పలుకు- పలుకు- మహం కాళీ- (వాయించును.)

బుడబుక్కలవానిని గాంచి సుందరరావుగారిభార్య లోనికరిగి దోసిలితో బియ్యమును దెచ్చి బిచ్చమిడబోయెను. వాఁడా బిచ్చము గైకొనక యేమేమియో జెప్పుచు నొక వస్త్రమిమ్మని కోరెను. వస్త్రము లేదని యామె యెంత చెప్పి నను వాఁడు వినక పదేపదే యాచించుచుండుటచే మనసుకరగి చినిఁగినచొక్కా యేదియైన నీయవలయునని తనభర్తగది లోని కరిగెను.

ఇదివఱకే యొకదుర్మార్గుఁ డాగదిలో నెట్లో ప్రవే శించి యాగదినంతయు సవరించి వెడలుటకు సిద్ధముగానుం డెను. వాని నాయిల్లాలు గాంచి "దొంగ దొంగ" యని యఱ చెను. ఆదొంగయు నామెనొక్క చఱపుఁజఱచి గబగబవీధి లోనుండియే పాఱిపోయెను. బుడబుక్కలవాఁ డడ్డుకొనఁబో యెను గాని లాభించినదికాదు. ఇరుగుపొరుగువా రాకేకలు

కని విసవిస వచ్చిరిగాని యీలోపుననే యాచోరుఁడు జాగిరిపోయెను. బుడబుక్కలవాఁడు నిష్ప్రహాణో వెడలిపోయెను.

సుందరరావొకపావుగంటలో ద్విచక్రశకటముపై చామర్లకోటవెడలి రక్షకభటాలయమునకరిగి యొకభటుని వెంటఁబెట్టుకొని పురుషోత్తమరావుగారి గృహమునకరిగెను. ద్వారముచెంతనున్న సేవకునిఁ గాంచి "పురుషోత్తమరావుగారున్నారా?" అని సుందరరావు ప్రశ్నించెను. "ఉన్నా"రని సేవకుఁడు చెప్పగనే సుందరరావుగారు తనవిలాసమును దెలియఁజేయు చీటీనొకటి సేవకుని చేతిలోనికి బంపి రక్షకభటునిఁబొమ్మ్మని యానతిచ్చెను. ఇంతలో సేవకుఁడువచ్చి "లోనికి దయచేయుఁ"డని సుందరరావుగారిని దీసికొనిపోయెను.

పురుషోత్తమరావు మంచముపైఁ బరుండియుండెను. నిర్దాక్షిణ్యహృదయులగుదస్యులాతని జావమోదినట్లున్నారు. పాపము చాల చిక్కిపోయినట్లున్నారు. ఒకరినొకరు పలుకరించుకొనుట యైనపిమ్మట యిట్లు మాట్లాడుకొనిరి.

సుం—అయ్యా! మిమ్ముదోఁచుకున్నవారే నాకనుమానముగానున్నవారని మీకెట్లనుమానముగలిగినది ?

పురు—మమ్ము ముష్కరులుఁగూడ దోచుకొనినపిమ్మట బంధించిరి. ఆతరువాత 'మననాయకుండగు వీరేంద్రకేసరి చెంతకు దోడ్కొనిపోద'మని వారిలోవారనుకొనిరి. మా కానాటితో నాయుర్దాయము సరియని యనుకొంటిమి. ఇం

తలో వీరేంద్రకేసరియె యటకు వచ్చెను. ఆతఁ డేకళముండె నోగాని నాకట్లన్నియు చెప్పి నాపేరడిగి, నాయూరడిగి, నా యాదాయమడిగి, నాసంతాన మడిగి యెన్నెన్నియో ప్రశ్నించి నానుసంధానములన్నియు వినికొని తుద కిట్లనియెను.

"పురుషోత్తమరావుగారూ! మీయుదంత మంతయు మాకు జాలిగొలుపుచున్నది. మీయట్టి సామాన్యసంసారులను దోఁచుకొనవలయునని గాదు మనుద్దేశము బీదజనుల నేడ్పించి వారియావదాస్తియు 'వడ్డీ' క్రింద నపహరించి భాగ్యవంతులైన వర్తకులను, మారువాడీలను దోఁచి బీదలకు దానమొనరించుటకై నే నీతస్కరవృత్తి నవలంబించితిని. తక్కినవిషయములు మీకిప్పుడు చెప్పవలసినపని లేదు. మీరు పోలీసుశాఖలో బనిచేయుచుండిరి గాన మీయాస్తి మీకిచ్చుట కంగీకారము లేదు. ఇంకముం దాయుద్యోగము విడిచిబెట్టి యొకవత్సరము మాకునమ్మకముగా నడచుకొంటిరేని వడ్డీతో మీయాస్తి మీకొసంగెదను. అంతవఱకు మీయర్ధాంగియు, మీబావయుగూడ మాచెంతనే యుండవలయును. ఆమెను నాసోదరియట్లు గాపాడెదను. పోలీసువారితో మీరేమాత్రముగూడినను మీయాశలన్నియు నడుగంటిన వనుమాటయే. మీయాయుర్దాయము సరి. మీ రెప్పుడైనను దైవవశంబున సుందరరావుఁ గలసికొంటిరేని నీమిత్రులు క్షేమముగా నున్నారని దెల్పుము. ఇప్పటికి నీవొక్కడవే నీయూరునకుఁ

బోయి వీరేంద్రకేసరి శ్రీభావమును పిల్లడిచేయుము. సంవత్సరము వరకు మూడు నెలల సమ్మోకముగా వర్తించి, వడ్డీతో నీయాస్తిని, తనుష్ఠ గుమాస్తాతో నీ ముఖ్యాంగిని, నీ బావను వెంటఁగొనిపోయెను" అని చెప్పి నా పోయిన యాస్తినంతయు జాపితా [illegible] బడి నాకు వ్రాసి [illegible] గి వారు వెడలిపోయిరి. నా కాజెప్పినట్లు మనుకొనుటకేమి యభ్యంతరముండును.

సుంద — అగును. ఇది నిశ్చయముగా వారే. సందేహము లేదు. ఎతఁడే బీదవారియెడ దయయునఁ గనికరముగలవాఁడు. ఆతఁడు కులగుల సత్యసంధుఁడని ప్రతీతి అట్టియెడ నాతఁడు హంతకుఁడని ప్రబలమైన సాక్ష్యములు వచ్చుచున్నవి. దానికితోఁ డాతఁడు రాజాగారి మనుమండిని తప్పించుకొనిపోయెను. అఱువరాశకొనిపోయెనది. నేఁడే యూతని దొంతముండి నా కొక యుత్తరము వచ్చినది. ఆగుణ మీ ఆస్తియు మేము మునుదహరింపఁబడియుండలేదు. ఇంక మీ గాస్తిని బాధించుటకై నేను బ్రయత్నించెదను సరే! దానికేమి గాని మీ పోయిన యాస్తి యెంత?

పురు — నా భార్య యొడలిపై సుమారు మూఁడు వేల రూపాయీలనగలు. నా చేతనున్న రొక్కమొకవందరూపాయులు. నె 1 కి 100 కి 0-8-0 ధర్మవడ్డీతో పత్రరాతయుండిచ్చెదనని చెప్పినాఁడు.

సుంద—అట్లయిన మీరుభాగ్యవంతులవలె నుంటిరే.

పురు—మా కంతభాగ్య మెక్కడిది. ఆవస్త్రములు మావికావు. పుట్టింట జరుగు వివాహమునకై వెడలుటకు నిరుగుపొరుగువారిచేత మాయాబిడ యెరవు దెచ్చినది.

సుంద—అయ్యయ్యో! అట్లయిన నాసంగతి యాతని కెఱింగింపకపోయిరా?

పురు—ఆతండంతధర్మముగా మాట్లాడునప్పుడు చెప్ప కూరకుందునా? ఎన్ని చెప్పినను సరే ఎన్ని వేసినను సరి యే—సంవత్సరమునకాఱు కడుగవలదని హెచ్చరించినాడు.

సుంద—అట్లయిన మీ రిప్పు డేమి చేయదలంచితిరి?

పురు—చేయుటకేమున్నది? నాకు స్వస్థత గలుగగనే వారిపైకి దాడి వెడలవలయునని యున్నది.

సుంద—మంచి యుద్దేశము. నన్నటకు బిలిపించినపని యదేమి?

పురు—నేను పోలీసువారితో మాట్లాడుదునో లేదో గమనించుటకై వారు నిత్యమును వచ్చుచున్నట్లున్నది. నేను లేచుట కశక్తివంతుండనై యున్నాను. వాం డెవ్వండో మీరు గనిపెట్టంగలరనియు, అటుపిమ్మట యేమొనర్చిన బాగుండునో యాలోచించి యట్లొనర్తురనియు బిలిపించితిని.

సుంద—మీ కాయనుమాన మెట్లుగలిగినది?

పురు—పోలీసుశాఖలో మఱల బ్రవేశింపవలదని హెచ్చరించినవాఁడు నేను ప్రవేశింతునో? ప్రవేశింపనో? గమనింపకుండ నుండఁగలఁడా? అతఁడో—అతనియనుచరుఁడో—ప్రచ్ఛన్నవేషధారుఁడై నన్నుఁ గనిపెట్టికొనియే యున్నను నాకు బలమైన దెబ్బలు తగులుటచే లంఘనములే కుఁడ బోవుచున్నది గాని లేకున్న నేనే గమనించియుందును.

సుంద—పురుషోత్తమరావుగారూ! మీ సందియము దెలిసినది. మీరు కొంతకాలమువఱకు మఱల పోలీసుశాఖలో బ్రవేశింపనట్లే నటించుచుండుఁడు. నాకు వారముదినములవఱకుఁ దీసుబడియుండఁగ మీ జెప్పిన వీరేంద్రకేసరి నేఁడు సూపోలీసువారి కొకబహిరంగలేఖ వ్రాసియున్నాఁడు. అందు నేఁటిరేయి యెంతమంది రక్షింపఁదలఁచుకొన్నను పరమే లాల్‌చందుగృహము దోఁచితీసుదుననియు, మగవాఁడైనచో లాల్‌చందును రక్షింపుఁడనియు వ్రాసియున్నాఁడు. వాఁడు బెదరించినంతమాత్రమున వెనుకంజవేయువాఁడను గాను. మీయుత్తరముఁజూచి యిటు వచ్చితిని గాని యక్కడ చేయవలసినపనులు విశేషముగా నున్నవి. మీవలనఁ గొన్నిరహస్యములు బయటఁబడినవి. నే నిప్పటికి వెడలి యచ్చటి వ్యవహారమును జూచుకొని మఱల రేపు వచ్చెదను. వారముదినములలో దగినయేర్పాటులన్నియు గావించుకొని వారిని బట్టుటకై వెడలుదము. ఇప్పటికి నాకు సెలవొసంగుఁడు.

పురు—చిత్తము. కాని యొకసంగతి. వారి లక్షణములు గమనించి వారు సామాన్యముగాఁ జేఁ జిక్కువారుగాఁ గానరారు. త్వరపడుటవలన బ్రమాదమున్నది. నాకుఁ గూడ నెమ్మదించువఱకుఁ దమరోపిక బట్టుఁడు. ఇంతలో మించినదేమి ? ఆఱుమాసములనుండి లేని తొందఱ నేఁట రేపటనే వచ్చినదా ? వారము పదిదినములలో నాకు నెమ్మదించునని వైద్యుం డనుచున్నాఁడు. తరువాత మనము సంప్రదించుకొని వెడలుట మంచిదని నా యభిప్రాయము. ఏమందురు ?

సుంద—అట్లే చేయవచ్చును ఒకరికొకరు తోడుగా నుండు టెందులకైనను మంచిదే గాని యీరహస్యమంత మితరులకుఁ దెలియనీయకుఁడు. మూఁడవచెవికి రహస్యము దెలిసినచో ముల్లోకములకును దెలియుట కవకాశ మున్నది. నాకింక సెలవొసంగుఁడు. రేపుగాని యెల్లుండి గాని తప్పక వచ్చి మీరు చెప్పినట్లు ప్రయత్నించెదను.

అని పురుషోత్తమరావు చేత సెలవుదీసికొని సుందరరావు వీథిలోనికి వచ్చి వెడలుటకై ద్విచక్రశకట మారోహింపఁ బోయెను. కాని రెండు చక్రములలోనను గూడ గాలియున్నట్లు కనఁబడను. వెంటనే గాలిఁగొట్టి చూచెను. నిలువలేదు. ఎందుచేత నిలచుట లేదో చూచి, దాని కేమైనఁ జిల్లులుపడినచో నతికి పిమ్మట గాలిఁగొట్టి వెడలుటకుఁ దగిన

యవకాశము లేదు. అప్పటికే రాత్రి యేడుగంటలైనది. ద్విచక్రశకటము జిల్లులుపడినమాట యథార్థము. అనఁగా వీరేంద్రకేసరి జట్టులోనివాఁ డెవ్వఁడో తా నిక్కడకు వచ్చినట్లు కనిపెట్టియుండు నను ననుమాన మాతనికి బొడమినది. కాని యాతఁ డెవ్వఁడో గనిపెట్టుటకుఁ దగిన యవకాశ మిప్పుడు లేదు. పురుషోత్తమరావుసందియము సమూలకమైనది గాదని నిశ్చయించుకొని సుజాల లోనికరిగి పురుషోత్తమరావుతో నాసంగతి యంతయుఁ జెప్పి సుజాల వచ్చి యాగస్తుని బట్టుకొని బాధించితిరేని. భయపడకుమని పురుషోత్తమరావునకు ధైర్యము నుపదేశించి యింటికి వచ్చి మోటారుశకటముతో బోలీసుస్టేషనునకుఁ బోయి యచ్చట రక్షకభటునకు శకటము సంగతియంతయు జెప్పి పెద్దాపురములో దన గృహమున కాబండి తేపుదయమే బంపునట్లు యాజ్ఞాపించి, యొక జట్కాబండిని బిలిపించి దానిపై సుందరరావు పెద్దాపురమునకు బయలుదేరెను.

జట్కాబండి గ్రామమును విడచి రాజబాటపైకి వచ్చినది. నోటిలో శిగయున్న బండి చురుకుఁగా దోలుమని సుందరరావు జట్కావాలా కాజ్ఞాపించెను. వాఁడును చిత్తమని గుఱ్ఱము నదలించెను. నిమిషములో ముందుఁ బోవుచున్న బండ్లను గలిసికొనెను. బండివాఁ డంతతోఁ దృప్తి వహింపక నాబండ్లను దప్పింపవలయునని తనబండి నెడమచేతివైపునకుఁ బట్టి చేతనున్న కంచీతో గుఱ్ఱమును గొట్టెను.

ఈ బండ్లకెదురుగా నైదాఱుబండ్లు వచ్చుచున్నవి. సుందరరావుగా రున్న బండికి ముందైదాఱుబండ్లు నడచుచున్నవి. తనబండిని దప్పించుటకై బండివాఁడు విశేషముగా బ్రయత్నించుచునేయుండెను. బండి రాజబాటకుఁ జాలప్రక్కగాఁ బరుగెత్తుచునే యున్నది. సుందరరావుగారీ యుడాపుడియేమియు గనుపించుటయే లేదు. నాఁటిరాత్రి లాల్ చందుగృహమున నిర్వర్తింపవలసినపనులనుగూర్చి యాలోచించుచుండెను. నేఁడా హంతకునిఁ బట్టి తీరవలయుననుశపథము నొనర్చుకొనుచుండెను.

ఇంతలో గుఱ్ఱము చాలపెంకిగుఱ్ఱమో—ఏమి జరిగినదో యేమో గాని బండి తప్పించుకొనఁ బోయి [illegible]మునకుఁ దగిలి చటాలున బోరగిలఁ బడినది. బండివాఁడు దాపాటుకకు సిద్ధముగా నుండెనో యేమో గాని యాతఁడా బండి పడిపోవునప్పటికే తూముప్రక్కనున్న కాలువలోని కురికెను. బండి తూమునకుఁ దగిలి పల్లములోనికి రెండు మూఁడు మొగ్గలు వైచినది. కట్టు తెగిపోయి గుఱ్ఱము కూడ తప్పించుకొని పాఱిపోయినది పాపము మన సుందరరావు మాత్రము మహాపాయమును దప్పించుకొనలేక—దైవయోగంబున నాపాటునకు గుఱి యయ్యెను.

సుందరరావు బండితోఁబాటొకరాళ్ళగుట్టపైఁబడి యింకను బల్లమునకు దొరలిపోయెను. ఒడలెల్ల గొట్టుకొని పోయెను. స్పృహ తప్పి పడిపోయెను.

బట్టలన్నియు నాగిపోయినవి. పడిపోయినబండిని కొందఱు రాజబాటపైకి దీసిరి. కొందఱు సుందరరావును జేతులపైదీసికొనివచ్చిరి. ఒకరుదీసికొనిరాఁ వలసినయగత్యము లేకుండ బండివాఁడు [illegible] తటవాఁడే యీవలకువచ్చెను. బండిచక్రమొకటి విఱిగిపోయెను. సుందరరావునకు విస్తారము దెబ్బలు తగిలెను. ఇతరబండిలోని వారాతనిఁ బోల్చుకొని వెంటనే బండిపై నెక్కించుకొని పిఠాపురమునకుఁ దోడ్కొనిపోయి [illegible] ధరావువైద్యాలయమునకు దోడ్కొని పోయిరి. [illegible] పించి సుందరరావును జూపి యాతని [illegible] నెత్తింగించి [illegible] జేయుమని కోరిరి. ఇప్పటికి రాత్రి [illegible] గంటలైనది. సుందరరావునకు [illegible] వెంటనే యీబండిలోనిధర్మాత్ములు సుందరరావుగారింటి కరిగి యీవృత్తాంతమెఱిగించిరి.

సుందరరావుగారిభార్య యిదివరకే దస్యులచే దెబ్బలు [illegible] రామెకుఁ గట్టుఁగట్టి యుపచారము లొనర్చుచు సుందరరావు వచ్చువఱకు వేచియుండిరి. ఇంతలో [illegible] యీయవాంతరము వచ్చిపడినది. కొందఱచ్చోటనుండి, కొందఱు వెంటనే వైద్యాలయమున కరిగిరి. ఇప్పటికిని సుందరరావు సొమ్మసిలియేయుండెను. వైద్యుఁడింకనంతయు సందేహింపకుండ బ్రాండిఁ

ద్రాగించివైచెను సుందరరావుడును దెలియకయే యవస్థలో నట్లే పడియుండెను. ప్రాణభయముమాత్రము రాదని వైద్యుడనుచుండెను గాన నోచదువరీ! లాల్‌చందుగృహమున కరుగుదము రమ్ము.

---

## ఏడవ ప్రకరణము.

---

దీనభావమేమి తిరుపతి.

లాల్‌చందు మొదటే పితూరీవాండ్రు అంపిన యంత బహిరంగముగా దోచికొందుమని వచ్చిన యుత్తరము జూచి నపిమ్మట కొంచెమనో యుపకరించుకొనెను. సుమారేబది మంది పోలీసుభటులు తనకు సహాయమొనరింపగలరు యని ధైర్యముతోనే యుండెను గాన యారాత్రి మొత్తము జాగరణము నిలచుటలేదు. ఒక్కండే లోపలదూరి తలుపులన్నియు బిగించి యొక్కొక్కదానికి నాల్గేసితాళములు బిగించి తనభార్యతోడను, కుమారునితోడను దన పడకగదిలోఁ జేరి భీతిచే నిద్రించుటమాని మెల్లఁగా హరినామస్మరణ జేయుచు కూర్చుండెను. వానితోబాటాతని సతియు గుమారుండును కూడ మేల్కాంచియే యుండిరి

వీధిలో సబినస్పెక్టరుగారు మిక్కిలి కట్టుదిట్టమైన యేర్పాటులు గావించిరి. వీధి కిరుమొగలయందును గూడ రక్షకభటులను గాపుంచిరి. ఆవీధిని బరులెవ్వరును రాకుండునట్లే

ర్పాటులు గావించిరి. ఎవ్వరావీధిని వచ్చినను సరియే; తొడలకు దిగువభాగమునఁ దుపాకితో గాల్చి వేయుఁ డని కఠినముగా రక్షకభటుల కాజ్ఞాపించెను. పెరటిలోఁ బెక్కుమంది రక్షకభటుల నుంచెను. వీధిలో లెక్కయే లేదు.

రాత్రి పదిగంటలవఱకును సుందరరావుగారికవత్తురో యిక వత్తురో యని కామేశ్వరరావు ఎదురుతెన్నులఁజూచెను. సుందరరావెంతకును రాలేదు. సుందరరావును దోడ్కొనిరమ్మని యొకభటుని బంపించెను. తానుఁ జేసిన యేర్పాటులన్నియుఁ గాంచి తనపై యజమాని సంతోషించునని యతని యాశ. ఇంకొకవిధముగా సుందరరావు రాకుండుటయే సర్వోత్తమమని యెంచుకొనుచుండెను. కారణమేమనఁగా? పైయజమాని వచ్చిన నో దస్యులనుబట్టినగౌరవ మాతనికి దక్కును. ఆయనరాని యాతనికి దక్కును. అతఁడే రాకున్నచో దస్యులనుబట్టినగౌరవ మీతనికే దక్కును. అప్పుడాయాతనకుఁ [illegible] నగపడును. వేతనాభివృద్ధి యగును. దొంగతనమువారివలన బహుమానము వచ్చును. ఇంతయాస్తి చోరగ్రస్తముగాకుండ కాపాడినందులకు లాల్ చందుమాత్ర మూరకొనునా? కొంచెమో గొప్పదో బహుమాన మిచ్చియే తీరును. ఇన్నియాశలలోఁబడి తనపై యధికారి రాకుండ నుండవలయునని యే మనములో నాతఁడు వేయిదేవుళ్ళకు మ్రొక్కుకొనుచునే యుండెను ఆశాపిశాచము చాలచెడ్డది.

ఇంతలో సుందరరావుగారికొఱకు కదిలిన రక్షకభటుండు వచ్చి సుందరరావుగారికి సంభవించినయాపద జెప్పెను. కామేశ్వరరావు ఆసంగతి విని దైవయోగమునకు విచారించి సుందరరావు లేనిలోపము కనపడకుండఁ జేయువలయునని యాతఁడు నిశ్చయించుకొనెను ఆవెంటనే ప్రతిరక్షకభటునిఁ గూడ హెచ్చరించెను. చోరులరుదెంచుసమయము గావచ్చినది సిద్ధముగానుండుఁడని యందఱను హెచ్చరించి తానును సిద్ధముగానుండెను. సరిగా సర్ధరాత్రి కి చోరు లరుదెంతురని వారియాశ.

ఇంకొకగంట యాత్రే యతిక్రమించినది. తమయోగ్యాటులన్నియు గ్రహించి కాబట్టి పోయెనేమో యను సందియమున నాఁటికా దస్యులు రారని రక్షకభటులెల్లరును సి... హావహించిరి. కామేశ్వరరావుగూడ యటులే తలంచి యొకచో జతికిలబడియెను. ఏమో? నిజముగా వారు పదలంచి రాఁదలఁచుకొనలేదేమో? లేక పోలీసువా రేమరుటకె యాతఁడాలస్యముగా వచ్చునో మన కెట్లు తెలియును?

ఉన్నట్లుండి లాల్ చందు లోపలనుండి కెవ్వన నార్చెను. అప్రాంతములఁ దిరుగుచున్న సబిన్స్పెక్టరు రాయార్పు విని నిర్ఘాంతపడిపోయెను. ఇంతలో లాల్ చందేర్చుచు వీధి తలుపులుదెఱచి "దొంగలు, దొంగలు. నా సర్వస్వమును దోఁచుకొనిపోయి" రని గోలఁబెట్టెను. పోలీసువారెల్ల గుడి

మీరందిబొమ్మలవలె కదలక మెదలక యట్లెయుండిపోయిరి. వారెఱుంగకుండఁగనే వారివారి యాయుధములు చల్లఁగా భూమిపై కొరఁగినవి. కామేశ్వరరా వాశ్చర్యభరితుఁడై యుండి నిముషమూగి లాల్ చందును సమీపించి యించుకోదార్చి “యేమిజరిగినది. దస్యులెట్లు లోపల బ్రవేశించి” రని యడిగెను.

“[illegible] చూచుచుంటిని మీ యార్భాటములు గాంచి నా [illegible] వ్వబుద్ధితో నేనూహించుకొని నట్లు నాసొమ్ముల్ని [illegible] తాలూకాకచేరిలో భద్రప రచుకొనిన నా కీనష్టము రాకుండ నుండి యుండును. ఇంతలో నాపాలిటి [illegible] కాపాడెదమని యనుటచే ‘[illegible] గా? భయమే’ మని బుద్ధిలేక నే నిట్లు మోసపోయితిని. వాడై పోయితిని. మీరు కూడ దొంగలలోని వారే గావలయును. లేకున్న వారట్లు లోపల బ్రవేశించి నా సర్వస్వమును దోచుకొనిపోవుచుండ చేతగాని వారివలె మీ రూరకుండఁ గలరా? మీరు రాకున్న నా దొంగసొత్తయిన బోకుండ నుండియుండును.” అని యాతఁ డూరక వాపోవఁదొడంగెను.

కామేశ్వరరా వా లాల్‌చందును మరల నూరడించి దస్యులెట్లు లోనికివచ్చిరని యడిగెను.

"వారు మిమ్ముఁ జేతకానివారిగాఁ జేసివైచినారు. మీరు కేవలము దృష్టిపిడతవే. మీరిట్లు వీథులలోఁబడి యేడ్చుచుండ వారింటిపైఁ బెంకులుదీసి తడకగోసి చల్లఁగా ముగ్గురుమాత్ర మింటిలోనికి దిగి పిస్తోళ్ళఁజూపి మాటాడినఁ గాల్చివేయుదుమని బెదరించిరి. ప్రాణాలపైఁ దీపిచే మేము మాటాడక మిడుతు మిడుతుఁ జూచితిమి. వెంటనే యొకఁడు మానోట గుడ్డలు గుక్కి మా చేతులు వెనుకకు విఱిచి కట్టెను. అంతయైనను వెనుక సొమ్మెక్కడ నున్నదో జూపిం పుమని నిర్బంధించిరి. మేము మాటాడక సొమ్ముజూపింప కట్లనే నిలువఁబడితిమి. ఆ దొంగ నిర్దాక్షిణ్యహృదయుఁడగుట దహనాం తముగా నానూనె నెక్కైచి మావక్షస్థలముపై గత్తి వాఁపి సొమ్ము జూపెదవా? నీప్రాణము పోఁగొట్టెదనా? అని యడిగెను. అప్పటికిని నేను మొండికెత్తి మాటాడ లేదు. నాభార్య యంతట మాదారుణావస్థను జూడఁజా లక సొమ్ము జూపించెను. ఇనుపపెట్టెతాళము తీసివైచెను. ఇనుపపెట్టె తెఱచి యందున్న లోపలి వస్తువులనెల్లను దర లించుకొని, సొమ్మంతయు బట్టుకొని నాయింటి శస్త్రాలను బట్టుకొని వచ్చినత్రోవనే ఆ ముగ్గు రరనిముషములో నం తర్ధానమై పోయిరి. వారందఱును వెడలినపిమ్మట మే మొ కరిసహాయమున నొకరము కట్లు విప్పుకొని నోట గుడ్డలుదీసి వైచితిమి. ఏమిలాభము? "దొంగచచ్చిన యాఱునెలలకు

ఘుక్క బొయ్యె" మని యేడ్చినట్లు వారు విడలిన పావుగం
ట కాల్చితిమి. మే మూర్ఛపిన్నంత మీరు గండ్లు తెఱచితిరి.
ఇంత జేసిన వా రొకటిద్దఱు నింటిపై నుంచిన నాకిట్టియవస్థము
వచ్చునా ? ఆ తెలివి తేటలు నాకును లేకపోయినవి. నాకంటె
ప్రజ్ఞాశాలురగుసుకొని ... ఊకను లేకపోయినవి!
నాదురదృష్టవశంబున సుందరరామయ్యగారు రాకున్నట్లున్నది వా
రరుదెంచినచో నట్టియేర్పా టేదియేని చేసియుందురేమో ?
ఇంకిప్పు డెంత యేడ్చిన నేమిలాభము ?. నాగతి తుదకిట్లైన
ది.'' అని యాతఁ డూరక యూరకుండు దానివోలె విచారింప
జొచ్చెను.

పోలీసువారింకిప్పు డేమి చేయఁగలుగుదురు ? దొంగ
లింకను నింటిపైఁ గూర్చుండిరా ? అప్పుడాయిల్లు పరిశోధిం
చుటకై పోలీసువారు లోనికరిగిరి. లాల్ చందు చెప్పినట్లా
తన్నిపడకగదికిఁ బైన మిగుల సులభముగా మనుజుఁడు దూరు
టకు దగినంతవఱకు మిడత గోసివేయఁబడియున్నది. అచ్చట
నుండి బలమైన త్రాడొకటి వ్రేలాడుచున్నది కొంతారా
వొకని నాత్రాటిగుండ బైకి బంపించెను. వాఁడు మిగుల
ధైర్యముతో బైకి పోయి చూచెను. అచ్చ టెవ్వరును
లేరు.

వారెల్ల రది యేదియో మాయఁగా దలంచిరి. నిజ
మే. మాయఁ గాకున్న నిది యేమగును? ఏమి జరిగినదో ?

ఎట్లు జరిగినదో ? యేమో యూహించుట కవకాశిని సాధ్య పడుట లేదు గాని లాల్‌చందు ద్రవ్యముమాత్ర మపహారిం పఁ బడిపోయినది.

కామే—చందూ ! మీరెల్ల నీగదిలోఁ బరుండి నిద్రించుచుంటిరా ? మేలుకొని యుంటిరా ?

లాల్—మేలుకొనియే యుంటిమి.

కామే—మీరు మేలుకొనియే యున్నచో దొంగలు వెనుదవేళ్ళతడకను గోయుచున్న చప్పు డేల మీకు వినఁ బడలేదు ?

లాల్—వినబడకపోవుట మాదోషమా ?

కామే—చీమ చిటుకుమనిన మీరు గమనింపవలసిన సమయంబున దస్యులా తడక గోయుచుండ మీరు గమనింపక పోవుట దోషముకాదా ? మెలకువగా నున్నవారికి నైతము వినబడకుండ నడతగోయుట కష్టముగాదా ? ఏమాత్రమైన ను ధ్వనిగాకుండ నుండునా ?

లాల్—వా రింటిపైనుండి వత్తురనుకొంటివా ? ఏ గుమ్మమునుండి వచ్చెదరో యని గుమ్మములవైపే చూచు చుంటిమి. ఇంతలో మెఱపు మెరసినట్లొక్కుమారుగా బిస్తో ళ్ళతో దస్యులు ప్రత్యక్షమైరి. మాప్రాణములు పైకెగసి పోయినవి. మే మేమిచేయఁగలము ?

కామేశ్వరరా వింకేమియు లాల్‌చందును బ్రశ్నింపక

హెడ్ కానిస్టేబులును బిలచి యిట్లనియెను. సందేహము లేదు. ఈ లాలచందుగూడ నిందున పాత్రధారుఁడై యుండవలయును. అట్లుకానిచో బైటివాఁడు వచ్చి యింతపని చేయుట కవకాశము లేదు. ఈదౌర్భాగ్యుఁడే యిట్టియుక్తిఁ బన్ని తాకట్టువస్తువు లన్నియు సవరించి, యెందో దాచి, దొంగ లెత్తుకొనిపోయిరని యేడ్చి నిరాధారుఁడైనట్లు నటించి దివాలాదేవీవ్రతమాచరించి, చల్లగా దాచిన ధనముతోఁ దనదేశమున కేగి సుఖింపవచ్చును గదా యని తలంచి యీ మాయవేషమును బన్నినేగాని—దస్యు లేమి ? బహిరంగముగా దోఁచుకొందుమని నిర్భయముగా నుత్తరము వ్రాసి వ్రాసినట్లు దోఁచుకొనుట యేమి ? ఇన్నివిధముల మన మెల్లరము గనిపెట్టుకొని యుండగా జరిగిన విపరీతచర్య జూడఁగా నాశ్చర్యము దయించుచున్నది. నిజముగా నీతఁడు ధనాశాపీడితుఁడై యిట్టి మాయ జేసి లోకు లెఱుంగకుండుట కిట్టి బహిరంగమైన యుక్తి బన్నియుండును. ఇందలి నిజానిజములు వెల్లడియగువఱకు వీరి నీ యింటినుండి గదలకుండునట్లు రక్షకభటులఁ గాపుంచుము. అని యా కామేశ్వరరా వాజ్ఞాపించెను.

ఆహాహా! సొమ్ముబోయి శోకించుచున్నవారి నా యింటినుండి బయటికి బోరాదని యాజ్ఞాపించు టేటిసబబో పాఠకమహాశయు లూహించుకొందురు గాక.

## ఎనిమిదవ ప్రకరణము

### బంధితు లెవ్వరు ?

భళ్ళున దెల్లవారుసరికీ ఘోరవార్త దుర్వాయువు వోలె గ్రామమందంతటను వ్యాపించిపోయెను ఎవరికి వారే భయపడుచుండిరి. అంతమంది పోలీసువారు కాపుండియు నొక్కనియిల్లు చోరగ్రస్తముగాకుండ చేయఁజాలక పోయిరి. ఇంక పోలీసువారివలనఁ బ్రజలకేమిలాభము గలదు ? తుపాకులతో, పిస్తోళ్ళతో, స్నిగ్ధకాంతులతో మిలమిల మెఱసిపోవు ఖడ్గరాజములతో, కంటిమీఁద ఱెప్ప వేయక రాజభటు లంత శ్రద్ధాభక్తులతో గాచినను లాభము లేకుండఁ బోయినది. ఇఁక సామాన్యులగు ప్రజలు వారినుండి తప్పించుకొనఁ గలరా? చాలమంది వలసబోవుట కేర్పాటు లొనరించుకొను చున్నట్లు తెలియవచ్చుచున్నది. ఎవ్వనినోటఁ జూచినను నిదియే గోడట. ఫకీరు మొదలు భాగ్యశాలివఱకిదియే చింత. లక్షాధికారిమొదలు భిక్షాధికారివఱకిదియే యాలోచనలు. ప్రజల తొట్రుపాటున కంతునుదరియు నున్నట్లు గానవచ్చుట లేదు.

ఇంతట యింకొక వార్తగూడ నిప్పుడిప్పుడే వ్యాపించుచున్నది. ఏమని? అక్కడక్కడ మొత్తముపై గ్రామమంతయుఁ బదినుండియుఁ జూచుట కనువగు స్థలంబున నేమేని యో

ప్రకటనపత్రిక లంటింపఁబడి యున్నవఁట. తెలిసినవెంటనే ప్రతివారాపత్రిక యేమియో జూచుటకై వెడలుచుండిరి.

చదువరీ! నీవుకూడ నాపత్రిక చూడవలయునని యున్నదా? అట్లయిన రమ్ము. పోలీసుస్టేషనునకెదుట బల్లకంటింపబడిన ప్రకటనపత్రికఁ జూచుచు. అదేమియున్నది?

## ప్రకటనపత్రిక.

పురజనుల కొకవిజ్ఞాపన—

నేను దొంగతనములవలన జీవింపఁ దలఁచినవాఁడను గాను. నా వలన మీ కెంతమాత్రమును నష్టమపాయమును నెన్నఁటికిరాదు. సామాన్యులను గాని—భాగ్యవంతులను గాని నే ననవసరముగా వేధింపదలఁచు కొనలేదు. వడ్డీవ్యాపారము జేయువారి సంపద నే నెఱుంగుదును. వారిలో నూటికి నెలకు రూపాయకుఁ బైన వడ్డీపుచ్చుకొను వారినెల్ల నేను బాధించి తీరుదును. హెచ్చు వడ్డీ పుచ్చుకొనుటవలన జాల మంది పకీరులైపోయిరి. అనఁగా వారి నేమియుఁ జేయదలచు కొనలేదు వారిధనము దోఁచి బీదలకు బంచిపెట్టెదను. రూపాయిగాని లోపుగాని వడ్డీ తీసుకొను వారిజోలి కెన్నఁటికిని నేనుపోను. కనుక యిందువిషయమై ప్రజలాందోళనబడి వలవఁబోవలసిన బనిలేదు. నేను లాల్ చందు చెంతనున్న ధన మెల్ల దోఁచితిని. తాకట్టువస్తువు లపహరించితిని. ఎవరివస్తువులు వారి కందజేయుదును. టపాలో నెవరివస్తువులు వారికి

వచ్చిచేరును. రొఖమును వచ్చెడి సోమవారమునాఁడు పత్రి మానకు వెనుకనున్న బయలులో బీదలకు బంచిపెట్టఁ బడుఁచి తిని. సరిగా 7 గంటలకు దానములొసంగుట ప్రారంభింపఁ బడును. నన్ను బట్టుటకై పోలీసువారు రాదలఁచినచో రా వచ్చును. చాకచక్యమున్నచో నన్ను బట్టవచ్చును. శనివా రము నాఁటితోయి దొంగవస్తువులు విక్రయించి ప్రజలకండ్ల లో గారమునగొట్టి భాగ్యశాలియైన బంగారు బలరామ మూర్తి గృహమూడ్చి పెట్టెదను. సిద్ధముగానుండుడని వానిని హెచ్చరింపుడు. ఈప్రాంతమున నింకొక దస్యుదళము బయ లుదేరినది గాని దాని నీ పెద్దాపురములో నడుగు బెట్టనీయ ను. ప్రజలెల్లరును హాయిగా గుండెలపై జేతులుంచి నిద్రిం పవచ్చును. మీకేమియు భయము లేదు.

"వీరేంద్రకేసరి"

ఇట్లున్న పత్రికనుగాంచి కొందఱు నమ్మిరి. నమ్మించి మోసమొనర్చునని కొందఱనుకొనిరి పలువురు పలువిధము లైన భిన్నాభిప్రాయములతో నుండిరి. ఏదిసత్యమో మేమును జెప్పఁజాలము గాని యానాఁడా పురములో నిట్టిప్రకటనలే చాలవఱ కంటింపబడినవి. జనులు తండోపతండములుగా వచ్చి యాప్రకటనపత్రికలఁ జదివి యొకరికిదోఁచిన వ్యాఖ్యా నమును వారు దీసి చెప్పి తాముదీసిన వ్యాఖ్యానమే సరియైన దని యొకరి మతమునకు వారే యనుకొని యట్లే వాదించు

కొనుచు గృహముల కేగుచుండిరి. కొందఱు మునుఁగు పనులున్నను సరియే యెవ్వరును నిండ్లు విడచి బయటికి పోవుట లేదు.

ఈ సంగతి నిట్లుంచి విశ్వనాధరావు వైద్యాలయములో నున్న సుందరరావు నొకమారు చూతమురండు. వైద్యుడొసంగిన బ్రాందిచుక్కతో గడచిన రేయి సుందరరావున కొడలు దెలియని నిదురపట్టినది. కొట్టిన పాముఁవోలె ప్రపంచ మెఱుఁగకుండ నిదురపోయెను. బ్రాంది చేయవలసినపని చేసినది. తెల్లవారుసరికి చాలవఱకు శరీరములోని బాధ యుపశమించినది గాని లేచుట కశక్తివంతుఁడై మాత్ర ముండెను. ప్రాతఃకాలమున మఱల నా వైద్యశిఖామణి లోని కేగి యొ మందొసంగి, గాయముకుఁ గట్టుగట్టెను. సుందరరావుగా రొక్క క్షణమూరకుండి "ఏమిజరిగిన"దని సమీపముననున్న వారిని ప్రశ్నించెను. వారును సుందరరావు చామర్లకోట వెడలినది మొదలిప్పటివఱకు నడచిన యావద్వృత్తాంతమును బూసగ్రుచ్చినట్లు వచించిరి. సుందరరావు వావాక్యములాలించి యొక్క నిట్టూర్పు విడచి యిట్లనియెను.

సుంద — బుడబుక్కలవాఁ డేమేమియో జెప్పెను. ఈప్రయాణములో మీ కాపదవచ్చునని గూడ చెప్పెను. నే నప్పు డాతనిమాటలు నమ్మలేదు. వాఁడు నిజమైన బుడబుక్కలవాఁడు గాఁడని నాకిప్పుడు దోఁచుచున్నది. వాఁడు

నిజముగా వీరేంద్రకేసరిగుంపులోని వాఁడగుట కొంతమాత్రమును సందియము లేదు. కానిచో నాకు రాఁబోవు దురవస్థల నాతఁడెట్లెరుంగును ?

కామే — ఆబుడబుక్కలవాఁడేదియో నోటికి వచ్చినట్లు ప్రేలియుండును గాని వాఁడే వీరేంద్రకేసరి యనుచరుఁడనుట కవకాశమేమున్నది. వాఁడే మీరనిన ట్లాతనియనుచరుఁడై యున్నచో, పురుషోత్తమరావుగృహమున మీద్విచక్రశకటములోని గాలి దీసివేసినవాఁడు, దానికి చిల్లులు బొడిచినవాఁడు, గుఱ్ఱపుబండివాఁడును గూడ వాని యనుచరులై యుండితీరవలయును. అట్లైగానున్న వాఁడు జెప్పినట్లెల్లజరుగును. వాని యనుచరు లింతమంది బహిరంగముగా నూరిలో దిరుగుట కిచ్ఛగింతురా ! ఇది యంతయు మన యనుమానముచే మనమనుకొను మాటలేగాని బుడబుక్కలవాని కీగొడవ యేమియు దెలియదని నా యభిప్రాయము. మీరు ప్రయాణమై వచ్చుటగాంచి — మీరెక్కడకో వెడలుదురని నిశ్చయించి యేమేమియో జెప్పెను. అట్లుజెప్పుట బుడబుక్కలవాండ్రకును — నానిగుడ్డలవారికిని — యెరుకలవారికిని — బైరాగులకును స్వభావము అది నమ్ముట కవకాశము లేదు. వారు జెప్పినవానిలో జరుగువానికంటె — జరుగనివే యెక్కువయుండును. కావున వాఁడు వీరేంద్రకేసరి యనుచరుఁడనుట కవకాశము లేదు.

సుంద — అయ్యా! మీమాత్రము దెలియకయే నే నట్లనుమానపడలేదు. కారణములంగూర్చి మీకిప్పు డెఱుంగఁజేయవలసిన పనిగూడలేదు గాని నాయనుమానము నన్ను బాధించుచునేయున్నది. నాయింటఁదూరిన దొంగయు నా జట్కాలోనివాఁడే. నిన్నటి దొంగతనమునకై బండివానికి లంచమిచ్చి చామర్లకోటలో రక్షకభటాలయమునకు సమీపములో నుంచిరి. నేను పురుషోత్తమరావుగారితో మాట్లాడుచున్నప్పుడే నాద్విచక్రశకటమును బాడొనరించి — నేను రక్షకభటాలయమునకు వచ్చి "జట్కా — దెమ్ము" ని యొకభటున కాజ్ఞాపింతునని దలంచి బండి రక్షకభటాలయమున కత్యంత సమీపములో నుంచిరి దూరముగా దాఁగవలసినయగత్యము లేకుండ బండి దొరకినదని సంతోషించి నేనంపినభటుఁడా బండినే దెచ్చియుండును. ఇది యంతయు నూహించుట కిప్పుడవకాశమేమున్నది? వైద్యునకేమి? వారి యాశయము ఫలించినది నేను వైద్యాలయములో బడితిని. వీరేంద్రకేసరికి జయయము లభించినది. కానిమ్ము. శనివారమునాఁడతని చాకచక్య మెట్లు గన్పరుపఁగలఁడో చూచెదను.

వారిట్లు మాటలాడుకొనుచుండఁగనే యొకబాణమువచ్చి సుందరరావు కూర్చుండియున్న పరుపునకు గ్రుచ్చుకొనియెను. ఆబాణమునుగాంచి యెల్లరును నిర్ఘాంతపడిపోయి యిటునటు జూచిరి. ఆబాణమేవైపునుండి వచ్చినదో గూడ కనిపెట్టఁ

జాలక పోయిరి. అక్కడ నున్నవారిలో వారికి దెలిసిన వారే. అందఱును దలకొకమూలయు వెదకిరి. బాణమువిడచినవాఁడు మాత్రము గానరాఁడు. అందఱును వీధిలోనికరిగి చూచి చూచి మఱల పెరటిలోనికి వచ్చిరి. అప్పటను వారికెట్టిజాడయు గానరాలేదు. కొందఱు పెరటిలోనికిని కొందఱు వీధిలోనికి వచ్చినచో దొరకునేమోగాని యంతయున్నైన వెనుక పెరటిలోనికి వచ్చినచో వాఁడు దొరకునా? ఇంకావిమర్శనేల యందఱు నిస్పృహావహించి లోనికివచ్చి జరికిలఁబడిరి. ఆబాణమును దీసి, సుందరరావు చూచెను. దానికొకకాగితము చుట్టఁబడియున్నది మెల్లగా దానిని విప్పి తనలో దానిట్లు చదివెను.

"సుందరరావూ!

నీ నిజనామమును నీవు బెదరకుము నీరేంద్రకేసరి పేరితో సన్న్యాసి వేషధారివైన మోసము నొనరించుచున్నాఁడు. నిజమైన వీరేంద్రకేసరికి నీపైఁ గ్రోధ మొంతమాత్రమును లేదు. ఆతఁడు వికృతద్రోహము చేయుఁడు నేటినుండియు నిజమైన వీరేంద్రకేసరి వారియు న్నుత్తరములను గోరగుర్తించెను. అవగమింపుము. నాయువచనములుగాని నేను గాని నిన్నెప్పుడును మోసగింపను. కడచినరేయి యొక మర్మాగ్గుఁడు......చరే ఈ విషయము నీకిప్పుడగత్యము లేదు. కావున విరమించితిని. నా వాక్యములయందు నమ్మ

కముంచి హరిపురుషోత్తమరావును నేఁడే చటాలున బంధింపుము. తగిన కట్టుదిట్టములో నుంచుము. ఆతఁ డెవ్వఁడో తరువాత చెప్పెదను. హత్యాపరాధకుని విషయమై నేనన్వేషింపుచుంటిని. నీవుకూడ ప్రయత్నించుము. నీకు మాత్రము సరియైన త్రోవ పట్టుబడదు నామాట నమ్ముము. ఈవిషయము రహస్యముగా నుంచుము. [కేసరిగుర్తు.]

సింహేంద్ర కేసరి.*

సుందరరావున కిప్పుడు మనస్సమాధి వచ్చినది. ఆతఁ డెన్నెన్నియో విధముల నాలోచించెను. హరిపురుషోత్తమరావు దొంగయా? అట్టివాని నపరాధరహస్యపరిశోధకునిగా దొరతనమువారు తెలిసియుందురు? ఆతఁడు దస్యుఁడే యైనచో చాయనగరకోట పోలీసువారుకూడ నాతనికి జేలోపైన వారు గావలయునే. అసంభవము. ఆతఁడు నాతో బసంగించుట గాంచి నా కాతఁ డాచోకి యిచ్చునను భయంబున నన్నిట్టుల ప్రలాపించుచున్నాఁడు. కాఁబోలు. శనిస్సారముతో నీతని కిన్నిసంహారముగును గదా? నాఁడు తెలియుదా యిందలి పరమరహస్య మంతకొని యొక్క నిట్టూర్పు విడచి చాలవఱకు స్వస్థతగా నుండుటచే నాఁటి మధ్యాహ్నమే బండిపై స్వగృహంబునకుఁ జనెను నాఁడే చాయనగర కోటనుండి సుందరరావు ద్విచక్రశకటమును వచ్చెననియు, బాగుచేయించెదనని యు బాతని లూహించియే యుండును గాని నివ్వేల్పాంశమును వ్రాయుట లేదు.

మఱునాఁ డ్పొద్దుటిభోజనములుగా జరుగలేదు. వీరేంద్రకేసరి యుత్తరమును గూర్చి సుందరరావు త్వరపడలేదు. నాఁటిరేయిగూడ చాలవఱకు గడచిపోయినది. ఇఁకను బాగుగా దెల్లవారలేదు. పాచిపని చేయుటకై దాసివాండ్రు దిరుగుచుండిరి. సుందరరావుగారింటఁ బాచిపనిచేయు గారికూడ యథాప్రకారముగా నదేవేళకే వచ్చినది. ఇంకను సుందరరావుగారింట నెవ్వరు మేల్కొనలేదు.

దాసి యథాప్రకారముగా మెట్లెక్కుచు నిట్టునట్టుఁ జూచి యేకారణముననో గడగడవణఁకి పోయి గద్గదస్వరముతో... ఎ... ఎ.. వ... వ... రు... రు... అనెను.

ఎవ్వరును మాటాడలేదు. దాని కంటికి స్పష్టముగా నిలువంబడియున్న వాస జులు గాన్పించుచుండిరి. ఎట్లో గుండెదిట్టము జేసికొని పలుకరించినది కాని యామనుష్యు లేకారణముననో బలుకలేదు. వారు మాట్లాడకపోవుటచే దాసి మఱింత గడగడ వడఁకిపోవుచు "ఓయమ్మో" అని దిక్కులు పిక్కటిల్లునట్లొక్క యఱపఱచెను. గుమ్మము దిగి పాఱిపోఁదొడంగెను. ఈ కేకల కిరుగు పొరుగువారును, నింటిలోనివారునుగూడ లేచి బిలబిల లాడుచు నీవలకు వచ్చిరి. కొందఱా పాఱిపోవుచున్న దాసిని బట్టుకొని సుందరరావుగారింటికి మఱల దోడ్కొని వచ్చిరి.

అట్లువచ్చినవారుగూడ వరుగుపైనున్నవారిని గాంచి "ఎవరువారు" అని పలుకరించిరి. ఎప్పటివలెనే సమాధానము లేదు. ఇప్పుడే తలుపుదెఱచి కండ్లునులిమికొనుచు నీవలకు వచ్చిన సుందరరావుగారుగూడ "ఎవరువారు" అనిరి గాని సమాధానము లేదు.

కొండఱు వారిని సమీపించి చూచిరి. వారచ్చట నున్న స్తంభమునకుఁ గట్టివేయఁబడియుండిరి. వారికాళ్ళు చేతులు త్రాళ్లచేఁ గట్టఁబడి యున్నవి. శిరస్సుగూడ నా స్తంభమున కంటగట్టఁబడియున్నది. నోటిగుడ్డలుక్రుక్కఁబడి మూపైనుండి యొకవస్త్రముతో నా స్తంభమునకుఁ గట్టివేయఁబడియుండెను. ఆ పచ్చియుగాని వెలుతురులో నా రివ్వరో బోల్చుకొనుట కించుకార్యము గలుగకుండనున్నది. వారివారి చరిత్రలేమో తెలిసికొనవలయునని సుందరరావు లోనికరిగి శృంఖలములఁ దెచ్చి వారికట్లన్నియు విప్పి కరములకును గాళ్ళకునుగూడ శృంఖలములఁ దగిల్చి నోటిగుడ్డలుదీయించి యామువ్వురనొకచో నిలువబెట్టించెను. దాని యట్లార్చి పాటిపోవుట కేమికారణమో బూసిని ప్రశ్నింపకుండఁగనే యందఱకును దెలిసిపోయినది. ఇంతలో వెలుఁగుగూడ బాగుగావచ్చినది. చదువరీ! వారెవ్వరో బాగుగా బరిశీలించి చూడుము. అందొకనినిమాత్రము బాగుఁగాఁ బోల్చుకొనగలవా? ఏదీ చెప్పుము వాఁడెవ్వఁడో చూతము! సుం

దరరావుగారి ప్రయాణసమయమున జ్యోతిషముజెప్పిన బుడ బుక్కలవాఁడుగాదా యని యడుగుచుంటివా? అగును. వాఁడు బుడబుక్కలవాఁడే. మిగిలినవా రెవ్వరో చూతము.

సుందరరావుగూడ నాబుడబుక్కలవానినిఁజూచి పోల్చుకొని యొకచిఱునవ్వునవ్వి "అందఱియోగములనుజెప్పెడి నీయోగమిట్లు బట్టినదేమి?" అని యడిగె. వాఁడేమియు మాటాడలేదు. తరువాత వానివిషయమై ప్రసంగింపవచ్చునని యనుకొని రెండవవానివైపుజూచెను. వాఁడు మున మెఱింగినవాఁడే. వాఁడే పెద్దాపురమునకు చాపర్లకోటనుండి బాడిగకట్టిన వాఁడు. వానిసేవకుఁ బలుకరింపక యే మూఁడవవానివైపు జూచెను. అతఁడెవ్వఁడో? దొంగయగు దోపిడిస్తు చాటదెబ్బలుతిని మంచమెక్కలేనివిధము తూలినవాఁడు సుందరరావు వీరే చాపర్లకోట సిపాయిలగు రాజస్థానసిపాయిలు. వారు మాకవ్వనము నిచ్చుట కేలబంధింపఁబడిరో మాకిప్పటికిని దెలియుటలేదు. సుందరరావు గంభీరస్వరముతో "మీరామువ్వురిచ్చుకేల బంధింపఁబడియుండిరి? మిమ్ముల్ని బాధించినవా రెవ్వరు?" అని ప్రశ్నించెను గాని యొక్కరును సమాధానమీయలేదు. వారు మాటలతో సమాధానమీయరని సుందరరావు గ్రహించెను. తాను జేయవలసినపని జేసినఁగాని వారు సమాధానమీయరని తలంచి వెంటనే రక్షకభటులకై వార్తబంపెను.

ఇంతలో నొకవృద్ధుండరుదెంచి యేడ్చుచు సుందరరావు పాదములపైఁబడి "బాబూ! రక్షింపుఁడు. నాకింకెవ్వరాధారము లేరు. నాకొక్కకుమార్తెమాత్ర మున్నది. దానివలన నేను గ్రహించి కుటుంబము జరుపుకొనవలయునని జూచుచుంటిని. మాకష్టకాలమున నేలపుచ్చుకొనుట మిగుల దోషమే కాని గంజినీళ్లును లేక కన్నబిడ్డ నమ్ముకొను మనస్థితికి బాల్పడితిని. ఇప్పుడు గడచినరాత్రి మూడుగంటలవేళ నొక బుడబుక్కలవాఁడు మాయింటికివచ్చి తలుపు తెరువుమనెను. నాబిడ్డ బయటకు రాఁగా నొక్కడే వెడలెను. అంతే మఱిరాలేదు. చాలసేపటివఱకుఁ జూచితిని ఎంతకు రాలేదు. ఏమాయెనో వీధిలోపల వెదకితిని. ఇంతలో నెవరోవచ్చి యీయుత్తరము రెండు నాపైఁబడవైచి తుఱ్ఱున నెగిరిపోయెను.

"ఈయుత్తరములందేమియో వ్రాసియుండునని చూపొసఁగువానికి జూపితిని. అందొక్క టుత్తరమునఁబడి యున్నదట సుబ్బమాంబ వలనపనియు, సుందరరావుగారి కుటుంబము నాయమాన ప్రాయముఁ బడియున్నదఁట. రెండవదానిలో నాబిడ్డను దీసికొనిపోయిన బుడబుక్కలవాఁడు మాయింటు బాధింపఁబడియున్నాఁడని మాతృప్రియ వ్రాయఁబడియున్నదఁట. అందుచే తమదర్శనమునకై వచ్చితిని. ఆబుడబుక్కలవానిని శిక్షించి నాపుత్రికను నాకు దయసేయుఁడు. ఇదిగో! ఆయుత్తరములు" అని యా రెండుత్తరములను గూడ నొసంగెను.

సుందరరావు తోఁటదొంగల కంపియున్న యుత్తరమును గాంచెను. అందా వృద్ధుఁడు చెప్పినదానికంటె విశేషములు లేవు. గబగబ రెండవయుత్తరము విప్పి తనలోననే చదివి కొని మండిపడుచు—

"దుర్మార్గులారా! మీరెంతటివారా? మీయాటలు నాచెంత సాగివచ్చునా? ఇంకనైన మీమీ నిజవృత్తాంతము లామూలాగ్రముగ నెఱిఁగింపుడు. అతిక్రమింపకుంటిరేని జాగ్రత. మీనల్లగుండియలలో నిద్రఁబోయెదను. ఇదివఱకు మీవాండ్రు పాఱిపోయినట్లికమీఁద మీరు పాఱిపోవుట కవకాశములేదు. ఏమందురు? మీ నిజవృత్తాంత మంగీకరింతురా? లేదా?" అని యడిగెను.

అయ్యయ్యో! మనసుందరరావు మాయాకత్తెలను గాంచితిరా? ప్రాణములకుదెగించి—మానాభిమానములు మంటఁగల్పి—సిగ్గుబిడియములు విసర్జించి—నీచమార్గద్రవ్యమున గాసించి—దొంగతనము వఱకు పాల్పడినవారు చెప్పెడి మాటలకు జంకుదురా?—సత్యము వెలిబుచ్చుదురా? చోరుననకుండు ధైర్యస్థైర్యము లెట్టివో యింతకాలమునుండి పోలీసు శాఖలోఁ బనిచేయుచున్న సుందరరావెఱుంగఁడా? బెదరింపుల కాదస్యులు లొంగుదురా? మాటలతో జింతకాయలు రాలునా? ఆశీర్వచనము వలన సంతానముదయించునా? గునపములు గాల్చి గుండెలోఁ గ్రుచ్చిన సంతోషముతో భ

రింతు రేగాని—తను నిజవృత్తాంత మెఱింగింతురా? అట్లొనర్చితి గించినచో వారిచాక చక్యమే మున్నది? దొంగలగుంపులో గలవారిలో నొకఱిద్దరు పట్టుబడిరనుఁడు దాము చెప్పుటకేని యంగీకరింతురుగాని తనగుంపుయొక్క చరిత్రమాత్ర మెన్న టికినిఁ బయలుకుఁజెప్పరు నాం ప్రాణములు వారికి తృణప్రాయములు. ప్రజల నేడ్పించుట మొదల బర్వదినమే.

సుందరరావు తన చాతుర్యమంతయుఁ జూపించెనే గాని వారిచే నొక్కమాటయైన మాట్లాడింపఁ లేకపోయెను. ఎన్ని చేసినను నాయి మాట్లాడురునకి సుందరరావాగ్రహోద్యుక్త చిత్తుండై వచ్చిన పోలీసువారింగాంచి పిరికి నబుజయులలో గాక స్టేషనులోనున్న కొట్టులో బంధింపుమనియు, ప్రాణములు బోవుచున్నవనియూర్చినను వారివృత్తాంత మెఱుంగఁ జేయువఱకు మంచితీర్థమైన నొసంగవలదనియు, బదిమందికి దక్కవగా బహారాయుపలదనియు గత్తెపముగా నాజ్ఞాపించి శృంఖలములతో గారాగారమున కంపెను.

అట్లు వారినందఱను బంపివైచి సుందరరావావృద్ధుని గాంచి:—

“తాతా! నీబిడ్డ సురక్షితముగానే యున్నది. ఈయు త్తరములోనున్నట్లా బుడబుక్కలవాఁడే నీకూతును మోసమొనరించి తీసికొని పోదలంచెనుగాని—ఒకధర్మాత్ముఁడు నీ యొక్క—నీబిడ్డయొక్క క్షేమముగోరినవాఁడదిగాంచి-యూ

బుడబుక్కలవానిని—వాని యనుచరులను బలాత్కారముగాఁ బట్టి బంధించి నాస్వాధీన మొనరించెను చూచితివిగదా? ఈదుర్మార్గులలో జాలమందింకను పైపైననే యున్నవారఁట. ఈమె స్వేచ్ఛగా యథాప్రకారముగా నీచెంతనే యున్నచో రక్షించుట నీకును, నాకును గూడ దుర్ఘటము. కావున నీపుత్త్రిక మఱల దుర్మార్గులకు జిక్కకుండ నీబిడ్డను రక్షించినవాఁడే యెందో యామెను దాచినాఁడఁట. నీవిరోధుల నెల్ల కట్టికొనినపిమ్మట గాని మీతనయను మీకొసంగనని యాతఁడు నా పేర వ్రాసినాఁడు. ఆమె మానప్రాణముల కేమియు భంగము రాకుండఁ గాపాడెదనని యాతఁడు ఘోరప్రమాణ మాచరించుచు మీరు ధైర్యము గొలుపుమని, నన్నిదే హెచ్చరించినాఁడు. నీవు నీసుతకొఱకు బెంగ బెట్టుకొనవలసిన పనిలేదు. ఆమె సుఖముగనే యుండును. ఉన్నది. ఒకపక్షముదినములలో నీతనయ నీచెంతకు రావచ్చును. నీవింక వెడలుము" అని సుందరరావనియెను.

ఆ వాక్యములాలించి కాంతమ్మతండ్రి వెడలిపోయెను.

## తొమ్మిదవ ప్రకరణము.

### శనివారము నాఁటిరాత్రి.

వీరేంద్రకేసరి ప్రకటనపత్త్రికలో వ్రాసినవిధముగా నాఁటిరాత్రి బంగారు బలరామమూర్తి గృహమును దోఁచు

కొని తిరుగనియు దానికి మ్పుకూపాదించి యాతనిని బట్టి బంధించి తీసికొనియుండెను. సుందరరావు పూరక మాలోచించి యేదియో యొక మార్గమునకు వచ్చి సర్వవిధముల నామార్గ మే దస్యులను బట్టుటకును సాధ్యపోకుండ నాపుటకును అనువగు మార్గమని నిశ్చయముగా నిర్ణ బాగాను బలరామ మూర్తి చెంతకరిగి యిక్కడి కార్యముగాం దనయాలోచన మెఱింగించెను. బలరామమూర్తి యా యాలోచనమంత యు నిని బ్రహ్మానంద భరితుండై యట్లు చేసినచోం దన ద్రవ్యమున కేమియు భంగమురాదని సంతసించి యట్లే జేయుమని సుందరరావుతో జెప్పెను.

వెంటనే సుందరరావు వెడలి తన పనులన్నియు నిర్వర్తించుకొని రక్షకభటులను గలసికొని రామేశ్వరరావు ను బిలిపించి యాతనితో నేమియో మాటలాడి కలుపురు రక్షకభటులను వెంటబెట్టుకొని యెటకో వెడలిపోయెను.

"నిజమే. సుందరరావు చెప్పినన్న తెలివితేటలు నా చెంత లేవు. ఉదయచ్చో లాల్ చంద ధనమంతచిత్రముగా మా యమయిపోగలదా? నేను నిష్కారణ మాతనిపై యను మానపడి యాతనినే బాధింపదలచితిని. సుందరరావుగారు మొగము వాంచుకొన్న చిన్నా బ్రబెట్టుటచే నూరకబడియుంటిని గాని లేకున్న నేనెంత మూర్ఖునకైన నొడిగట్టుటకు సిద్ధప డితిని కదా? ఇప్పుడీ కహాస్యోదంత మా వీరేంద్రకేసరి యె

యుంగుట కవకాశము లేదు. కనుక తప్పక మోసపోయి తీరును. ఈదెబ్బతో వాని గర్వపరిహారమగును. సాధ్యమైనంత వఱకు కాతఁడు బంధితుఁడు గూడ గావచ్చును."

ఈ విధముగాఁ గామేశ్వరరావేమేమియో యనుకొనుచుండ నొకఘటుఁ డరుదెంచి యాతని కేదియో రహస్యమెఱిఁగించి వెడలిపోయెను. వెంటనే కామేశ్వరరావు గూడ చిఱునవ్వు నవ్వుకొనుచు వెడలిపోయెను.

* * * *

చెప్పవలసిన దేమున్నది ? యథాప్రకారముగా రాత్రి పండ్రెండు గంటలైనది. ఇదివఱకు లాలచంద్రుగృహమును రక్షించుటకుఁ జేసిన యేర్పాటులే బలరామమూర్తి గృహమును రక్షించుటకును జేసియుండిరి గాని యింకొక నూతన విశేషమేమనఁగా; నీనూరు గృహములపైఁ గూడ పోలీసువారు కాపుండిరి. సుందరరావుమాత్ర మప్పుడప్పుడు ద్విచక్రశకటముపై వచ్చుచు బోవుచు నుండెను. అతఁ డెక్కడకు బోవుచుండెనో ? ఎక్కడనుండి వచ్చుచుండెనో ? ఎవ్వరికిని దెలియుట లేదు. సుందరరావు సరిగా ద్విచక్రశకటముపైనుండి దిగుసరి కొకబాణము వచ్చి యాతని పాదముల చెంతఁ బడెను సుందరరావు కంగారుపడుచు నాబాణమును దీసి చూచెను. దాని కొకకాగితము జుట్టఁబడియున్నది. అందేమి విశేషమున్నదో చూతమని విప్పి చేతిదీపముతో నలువురకును వినఁబడునట్లిట్లు చదివెను.

"మిత్రరత్నమా !

నా యంత నడవలేననుకొని కల్లరిగి మోసపోయి
తిని. వెనుకటివారివలె మిమ్ము మోసగించి బలరామమూర్తి
యొక్క బ్రహ్మరాక్షసోపద్రవము నడచుకొనివచ్చితిని గాని
ద్రవ్యమెచ్చటను గానంబడలేదు. ఇప్పుడా మహావృక్షములు మాత్రము
దొరికినవి. అవి నన్నుకొండగొప్పదిన్నాను నన్నుఁ బ్రహ్మవల
యునని పటిపైనూరపు గారెలను తినుచుంటిని గాని మీరాక యొ
బరువును తగనే యనుకొంటిని జక్కఁబెట్టితిని. వృథాయాసమే
యైనది. నా కిప్పుడు మీ వలన నొకమహోపకారము నక్షి
చితిని. నామిత్రుఁడొకఁడున్నాఁడు చెఱగుమెడుకొని పోవుచు
న్నాఁడు. నేను వచ్చినప్పుడు నీకు దృష్టాంతముగా నుండుటకై
చిత్రమయ్యాయని బ్రహ్మకొని పోతిని. ఇంత తప్పుజేసి మనల
కంపించి వేయుచున్నాను, నిన్ను గాంచనియుండి కేవ రావనియు
బలరామమూర్తికి వైద్యము పదేశింపుము. నినే నేనెంత గారవము
నకు బరాభవింపఁబడితిని ఇంక నాయునికి నీకు చెప్పుచున్నాను.
సెలవు. (గుర్తు) వీరేంద్రకేసరి"

ఆ యుత్తరమందలి విషయము జెప్పగా విని. వీరేంద్రకేసరి
పరాజయమునకు అందరును సంతోషించిరి. దానితో బాటు
తెలిసినవారు సుందరరావుగారి యేర్పాటులకుఁ గూడ మిక్కి
లి సంతోషించిరి. కాని వర్ణించుటకు వీలులేనన్ని యేర్పాటు
లొనరించినను వీరేంద్రకేసరి బలరామమూర్తిగృహ మెల్లు

చక్కఁబెట్టెనా ? పరులకంటఁబడకుండ నెట్లావెడలఁ బోయెను? ఇనుపపెట్టెలో నున్న చిరాయూవజ్రాల నెట్లు బట్టుకొని పోగల్గెను ? ఏమి యీయద్భుతమని యెల్లరాశ్చర్యపడసాగిరి.

వెంటనే సుందరరావు బలరామమూర్తిని బిలచి యాంతఁ డింటిలోనుండి రాగానే యాయుత్తరము విప్పెను. ఆయుత్తరమును గాంచి బలరామమూర్తి యాశ్చర్యభరితుండై బిరబిర సుందరరావుతో లోనికిఁ జూచెను. ఇనుపపెట్టె తెఱచియున్నది. చిరాయూవజ్రాలదృశ్యమైపోయినవి. ఇన్ని కట్టుదిట్టములను లెక్కగొనక వీరేంద్రకేసరి లోనికివచ్చి గృహమెట్లు చక్కఁబెట్టెనా యని యాతఁడు గూడ నాశ్చర్యపడిపోయెను.

పోలీసువారంద ఱనేకవిధముల నాగృహమును బరిశోధించి చూచిరి. ఎచ్చటను గన్నము లేదు గాని దక్షిణపువైపున నున్న వసారాతలుపులకుతకలు దీసివేయబడి మనుజుఁడు వచ్చుటకును బోవుటకును దగిన యవకాశముండెను. వీరేంద్రకేసరి యెట్లో నయంసంధ్యాసమయముననే యొరులు జూడకుండ లోనఁబ్రవేశించి తరువాత వీలుజూచుకొని యిల్లు చక్కఁబెట్టి ద్రవ్యము ద్వారకకుండుటచే చిరాయూవజ్రాలతో నామార్గముగుండఁ బోయియుండునని యందఱును నిశ్చయించుకొనిరి. ఏమైననేమి పోలీసువారికి కొంత

పరాభవమును, హిరేంద్రకేసరికి బూర్ణపరాభవమును సిద్ధించు నట్లున్నది. ఇంతవఱకు బలరామమూర్తియదృష్టము బాగున్నట్లున్నది.

“భటులారా! ఈ యుత్తరమును మనము నమ్మదగదు. ఇది మనకండ్లలో గారమును గొట్టుటకై జేసినపని. ఈ యుత్తరమును గాంచి వారు వెడలిపోయెనని మన మనుకొనుటకై యిట్లు వ్రాసియున్నారు. ఇప్పు డొంటిగంట దాటినది. ఇక నాల్గుగంటలలో దెల్లవారును. అంతవఱకు యథాప్రకారముగా మనదీక్ష విడవకుండ మనము గాచి బలరామమూర్తియనుగ్రహమునకుఁ బాత్రులము గావలయును. మిగుల శ్రద్ధాభక్తులతోఁ గాచుచుండుఁడు.”

అని హెచ్చరించి సుందరరావు ద్విచక్రశకటముపై వెడలిపోయెను.

భటులెల్ల రమితోత్సాహముతో నుండిరి. వారి సంతోషమునకుఁ బారము లేకుండెను. హిరేంద్రకేసరికి పరాభవమైనది. వారికంతకంటె నింకేమి గావలయును. అందఱును కథలు చెప్పుకొనుచుఁ గూనిరాగములు దీయుచు వేడుకలవెల్లిలో మునిఁగి యుండిరి. క్రమక్రమముగా వేగుజుక్క పొడమినది. మఱికొంతసేపటికి ఖరకరుఁడు తన సహస్రకిరణములతోఁ దూర్పుదిగ్భాగంబున బయలు దేఱెను. గడచిన రేయి జరిగిన చిత్రములేమియో దెలిసికొనుటకై చాలమంది

వచ్చిరి. వచ్చినవా రెల్ల బలరామమూర్తిసొమ్ము పోలే దని విని పోలీసువారి శక్తిసామర్థ్యములఁ గూర్చి వేవిధముల బొగడిరి.

ఇప్పటికి సుందరరావుకూడ ద్విచక్రశకటముపై దిరిగి వచ్చెను.

"నీ యదృష్టము బాగున్నది. భగవంతుఁడు నిన్ను రక్షించెను. ఇక భయములేదు. నీయాస్తి నీకు దక్కినది. చిత్తాయూవర్జాలకొఱకై బెగ్గిలకుము. వాని నాతఁడేమి చేసికొనును. వానిని మఱల నీకొసంగెదనని నీ కేంద్ర కేసరి వ్రాసియేయున్నాఁడు. చిత్తాయూవర్జాలతో వానికేమి పని యుండును? వానిని నీకిచ్చివైచుట సందేహములేదు. రమ్ము. నీసొమ్ము నీవు దెచ్చుకొనుటకై నావెంట నొక బండిపై రమ్ము."

అని వానిని వెంటఁబెట్టుకొని బోవుచుఁ ద్రోవలో నొకబండి గుదుర్చుకొని తిన్నఁగాఁ దాలూకాకచ్చేరి చెంత కరిగిరి.

తాలూకాకచ్చేరియొద్ద గూడ చాలమంది పోలీసు భటు లుండిరి వా రీవచ్చెడివారిని గాంచి జయజయధ్వానములు మిన్నగయనార్చుచు మిగుల సంతోషమును జూపిరి. బలరామమూర్తి పరుగుపరుగున దాలూకాలో నడఁగిసి తన చెంతనున్న తాళములో నొకతాళము దీసి, సుందరరావు

గారిచే రెండవతాళము దీయించెను. ఇంతలో దహాశ్శీలు దారుగా రరుదెంచి మూఁడవ తాళము దీసిరి. వారు మువ్వురును లోనికరిగిరి.

ఇనుప కటకటాల గదిలో నున్న ఇనుపపెట్టెసమీపమున కరిగి—

ఇనుపపెట్టెసమీపమున కరుగుచు:—

"సుందరరావుగారూ ! మీరు చాల చాకచక్యమైన వారు. మీరింద్రకేసరి పెట్టె యనుమానపడిచి నా ద్రవ్యమును నా కొసంగినారు. నేను విశ్వాసఘాతకుఁడనుగాను. నా కొఱకై గడిచిన రేయి కష్టపడిన పోలీసువారి కందఱకును బహుమానము లొసంగి సంతోషపెట్టెదను. తమరు నాసంతోషమునకు విఘ్నము పాదింపకుఁడు." అని బలరామమూర్తి యనెను.

ఇంతలో నాలుతాళములతో బిగింపఁబడి సీలు వేయఁబడియున్న యినుపపెట్టెను వారుముగ్వురును సమీపించిరి. సీలు లేమియుఁ జెడకుండ నుండుటనుగాంచి బలరామమూర్తి హర్షప్రఫుల్లవదనుఁడయ్యెను.

సీళ్ళన్నియు దీసివైచి తనచెంతనున్న తాళములతో దాళములుదీసి, మిగిలిన తాళములు బలరామమూర్తి చెంతనున్నవి దీసికొని తక్కినతాళములు దీసి పెట్టె దెఱచివైచెను. తలుపు దెఱచుటతోడనే సంచులు కంటఁబడినవి. పట్ట

జాలని సంతోషముతో బలరామమూర్తి యీ ధనలక్ష్మి నొక్కమారు కౌఁగిలించుకొనవలయుననియు నాపంచులు పెట్టెలో నుండగనే దనరెండుచేతులు లాపంచులపై నుంచి...
...ఏ......మి......ది......ది...... ది......?......
...అనుచు నక్కడనే బడిపోయెను.

తహశ్శీలుదారుగారును సుందరరావును కూడ కంగారు బడుచు "ఏమి? ఏమి?" అనుచు వానిని గూర్చుండబెట్టి యొక సోడాబుడ్డి దెప్పించి యాసోడాతోనే మొగము మొక దుడిచి కొంచెము లోన పోసిరి. బలరామమూర్తి కించుక స్పృహ వచ్చెను.

స్పృహ వచ్చినవెంటనే బలరామమూర్తి లేచి వాలు నాపంచుల చెంతకరిగి "అయ్యయ్యో! నేనెంత దురదృష్టవంతుడను ఈవిధముగా సర్వనాశనమగునని యనుకొనలేదు" అని యనుచు నొక్కొక్కసంచియే దీసి యీవల బారవైచెను. సంచులలో ద్రవ్యముస్ట్లు గానరాదు. సంచులెల్లు గుల్లగాఁ బడుచున్న వేమాయని సందియముతో సుందరరావొకసంచి విప్పిచూచి "హా! ఎంతమోసము" అని యాసంచిని దిమ్మరించెను. అందేమియున్నది? గండ్రయిసుక. దానిని గాంచి తహశ్శీలుదారుగారు బ్రాన్పడిపోయిరి. బలరామమూర్తినోటివెంట మాటలేదు. సుందరరావేమియు మాట్లాడకుండగనే యొక్కొక్క సంచియే దిమ్మరించి వైచెను.

అన్ని సంచులలోనను గూడ నిసుకయే యుండెను. సుందరరావాయిసుకకుప్పపైఁ జతికిల బడిపోయెను. బలరామమూర్తి విచారమునకు మేరయే లేకుండెను. ఈ మోసమెట్లు జరిగినది ?............

సుందరరావు నేమియు తోఁచకుండఁగనే లేచి యా తాలూకాఫీసు చుట్టును ముమ్మారు ప్రదక్షిణ మాచరించి వచ్చెను. ఇసుకలో నున్న పాదములన్నియు గుర్తించి చూచెను. ఒక నిచ్చెనదెప్పించి పెంకులపై కెక్కి జూచెను. అంతయు భద్రముగానే యున్నది. ఎక్కడ నొక్కకన్నమైన గానరాదు. దొంగవచ్చినట్లొక జాడయైనను లేదు. అట్లయిన సొమ్మెట్లు పోయినది? సుందరరావు వెఱ్ఱిమొగము వైచుకొని చూచుచుండెను.

బలరామమూర్తిగూడ తాలూకాఫీసంతయు జుట్టివచ్చి నిర్విణ్ణుఁడైయున్న సుందరరావును గాంచి—

“ఏమయ్యా! సుందరరావూ! నా పదునాలువేల రూప్యములును, పదివేల రూప్యముల వస్తువులును బోయినట్లేగద! ఒక్కదమ్మిడియైన మిగులలేదనుమాట. ఆహాహా! ఎంతలో నెంతమోసముజరిగినది. నిన్నచేసిన యేర్పాటెంతయో బాగున్నదని సంతసించి నాధనమంతయు నిక్కడకుఁ జేర్చితిని. ఎంత పరీక్షించి చూచినను దొంగలు వచ్చిన జాడ యిసుమంతయుఁ గానరాదు. తాళములు తాళములట్ల

నున్నవి. ముద్రలు ముద్రలట్లున్నవి. పెట్టెలోని సొమ్ము మాత్ర మెగిరిపోయినది. వీరేంద్రకేసరికిం దగు విజయము కలిగినదని పెట్టెమొగము వైచుకొని పోవుచు మీకుఁ దెలియఁజేసియే యున్నాఁడు. అతనికి సాధనమున్న సంగతి నిజముగా దెలియదు. ఆసంగతి మీకును సీతారామయ్యనాయుడుగారికిని కామేశ్వరరావుగారికిని, మఱి యిరువురు రక్షకభటులకును, బందీవానికిని మాత్రమే తెలియును. అట్టియెడ నాద్రవ్యము చోరగ్రస్తమగుట కవకాశమేమున్నది. అసంభవము. వీరేంద్రకేసరి యనినంతపనియుఁజేసి తీరుననునమ్మకము ప్రజలలో నున్నది గనుక—యీ నేర మాతనిపైకి తోసికొనపోవచ్చునని తలంచి మీ పోలీసువారే నాకిట్లు సర్వాంగికత్వర మొనర్చిరనుట కేమైన సందియమున్నదా? నిశ్చయముగా మీ పోలీసువారల్ల దీనిలో భాగస్వాములై కాకున్న సాధనము పోవుట కవకాశము లేదు. తప్పక మీరీ నాద్రవ్య మపహరించిరి. దీన సందియము లేదు. వీరేంద్రకేసరి కీవిషయ మేమియు దెలియదు. కావున దొంగ నేమములన్నియుఁ గట్టిపెట్టి మర్యాదగా నాద్రవ్యమును నాకిప్పింపుఁడు. ఇంకను వాదందురా? ఈవిషయమంతయు శ్రీగోదావరిజిల్లా కలెక్టరుదొరవారికెఱింగించెదను. శ్రీపోపుదొరగారే మిమ్ము విచారించెదరు. అప్పుడైన న్యాయము బయటకు రాకమానదు. పోలీసువారందఱును గండ్లు దెఱచియుండ—పైవాఁడెవ్వఁడును లోనఁ

ప్రవేశించుట కవకాశము లేకుండ నుండ ద్రవ్య మేమైపోయి నది ? ఇప్పుడు కవకాశ మేమున్నది ? వెలనే సొమ్ము బుర్రలలోఁ బెట్టి యొసంగకున్న దొరతనము వారికి విన్నవించుకొని తీరుదును. ఏమందువు ? సొమ్మిచ్చెదవా ? నావని నన్నుఁ జేసి కొమ్మందువా" అని బలరామమూర్తి యుగ్రుఁడై పలికెను.

బలరామమూర్తి వాక్యము లాలించి సుందరరా వేమి యు నుత్తర మీయఁజాలక పోయెను. తక్కినవారుగా రేమియో బలరామమూర్తితో నిట్లనెను—

"మిత్రమా ! నీతో నేమియుఁ జెప్పఁజాలను. కొన్ని తాళములు నా చేతనున్నను నీకు లెక్క లేదు. లెక్కలేని తాళములే నా చెంతనుంచిరి. బీదసొమ్ము నపహరించు దలంపుననే నన్నింతవఱకుండ నిచ్చిరి గాదు. నే నప్పుడీపనియు మొఱుఁగజాలక పోయితిని. "నీ వెచ్చించిన సొమ్మెక్కడ నున్నదని వీరేంద్ర కేసరి యడుగుకొని తీరుచుగాని నీ కెక్కడనుండక నీయింటికిఁ గుందే యుంచు"మని సుందరరావు నన్నే యంబోలునదుకొని గంగ లోదిగితిని మోసపోయితిని. నేనుగా నపహరించుటఁ దనచే లోపైనవారు గావుననే నన్నిక్కడ నుంచకుండఁ జేసి నన్నుకముగా నన్ను నట్టేటముంచెను. సందేహము లేదు. ఇఱువది నాలుగు గంటలలో నాసొమ్ము నా కొసంగనిచో రిపోర్టిచ్చి తీరుదును," అని బలరామమూర్తి వెడలిపోయెను. అందఱును నిశ్చేష్టులైపోయిరి.

---

## పదియవ ప్రకరణము.

---

### వీరేంద్రకేసరి విపరీతచర్యలు.

శనివారమునాఁటిరాత్రి యట్లు విపరీతముగా మోస పోయిన సుందరరావ్రున కెంతమాత్రమును మనస్తిమితము లేకుండఁ బోయినది. పైపెచ్చు మంధవలాలును జంపిన వాని నన్వేషింప దలంచిన సుందరరావ్రున కాయవకాశమే లభించుటలేదు. "నా సొమ్ము బట్టుకొను విషయమై మీరు జేసిన యేర్పాటులేమి? ఎంతవఱకు ఫలించినవి?" అని దొరతనమువారి చేతనుండి కాగితము లొకదానిపై నొకటివచ్చుచు నుచు నూరక [illegible] విషయమై ప్రయత్నింప నింకొకవిషయము బిల్లులపిడుగువలె వచ్చి బడుచుండ పాప మాతఁ డేమిచేయఁగలఁడు? [illegible] నొక యముగ, [illegible] నొక[illegible]గనుపించినచో గార్యసిద్ధి యొనర్చుటకుఁ గాదని యాతని కిప్పటికి దట్టినది. కాని యట్లు దొరతనమువారికి దెలియఁజేయఁగలఁడా? అట్లు తెలియఁ జేసినచో నాతనిగౌరవము నిలుచునా? జయశ్రీపట్టాభిషిక్తుఁడు గావలయునని యాతని కెంతయో యభిలాష గలదు. అది మాటలతో వచ్చునట్లు లేదు. ఒక్క విషయంబులను బూర్తిగా మనసుంచి పనిచేయకపోవుటచే యొక్క కార్యమును దుదనెగ్గదయ్యెను. ఒకదాని కొకటి బలమగుచు

న్నది. దానికి తోడు బలగామయ్యగారు తమమీద నేరస్థాపన మొనరించి జిల్లా కలక్టరుగారి యొద్ద ఫిర్యాదుజేసెను. అది యెట్లు బయలుపడునో తెలియదు. ప్రస్తుత మహాపాయమును దప్పించుకొనవలయును. నెత్తిమీఁదనున్న బరువులన్నియు సవ్యముగా దింపుకొనవలయును. ఈతఁడు ప్రజలలోఁ బడవలయును. ఈతనికిప్పుడు మనుష్యసహాయముగాని ధనసహాయముమాత్రముగన్నను టపీరు అంతకంటె కీడఁ జేయఁగలవారి నుసఁబడి స్తోత్రముచుండెను. పాప మీతనికి ప్రస్తుతమంతయు విరోధముగానే యున్న ట్లున్నది. ఈతఁడు దైవమునందు నమ్మకములేక యుండెను. తన చేతి క్రిందఁ బనిచేయువారలనే తాను నమ్మలేకుండెను. నమ్మ లేకుండెనని మనమాతని నిందించుటయేగాని వారి నెట్లు నమ్మగలఁడు? నమ్మినందులకు తనవారను నాటిరాత్రి వాని పైని హత్యాదోషము మోపఁజాలరా? నాఁడు వాని నపకీర్తి రాకుండ కాపాడు నాతఁడు సందర్భానుసార పిన్నపురక్షకభటులు నమ్మక దగిన శ్రద్ధఁ దీసికొని వారిని శిక్షించి తాను దప్పించుకొనవలయునని యూరక యాలోచించు చుండెను. పెద్దాపుర రక్షకభటులయం దాతనికి నమ్మకము లేదు. అందుచేత నాతఁడా నాఁడే రాజమహేంద్ర వరమునకు స్వయముగా వెడలి యచ్చటి రిజర్వురక్షకభటాధికారితో మాటలాడి యచ్చటివారిని దోడ్కొని రావలయునని యనుకొనెను. వెంటనే బయలుదేఱి వెడలెను. అచ్చటకు

వెడలి యాతఁ డెంత తొందఱబడినను మధ్యాహ్నము నాల్గు గంటలవఱకును దొరగారితో మాట్లాడుటకే సమయము దొరికినది కాదు. ఎట్లో దొరకినది. తనగోడు వెళ్ళబోసికొని యొక యేబదిమంది భటులను సహాయముగా బంపించుఁడని కోరెను దొరగారును సీతని దీనచరిత్ర మంతయు విని జాలి పడి యట్లే రక్షకభటులను బంపించెద నని వాగ్దాన మొసంగెను. వెంటనే భటులను సిద్ధపఱచెను అంతయు సిద్ధమై వీరు పొగబండిచెంతకు వచ్చునప్పటికి బండి దాటిపోయినది. మఱల దెల్లవారుఝామువఱకు బండి లేదు. అయినను సుందరరావు నిస్పృహావహింపక చలనహేతుశకటములకై వెదకెను. అప్పు డద్దికి పరుగుచలనహేతుశకటము లంతగా లేవు. ఒక్కబండి మాత్రమే తిరుగుచున్నది నాఁ డాబండి కూడ లేకుండ మరమ్మతుకోరినది. ఇం కేమి చేయఁగలఁడు. పాప ముదయమువఱ కాగిపోవలసివచ్చినది. సరిగా యుదయమూరున్నర కొకబండి రాజమహేంద్రవరమునుండి చామర్లకోటకు జేరును. అచ్చటినుండి పెద్దాపురమున కొక యరగంట ప్రయాణము. ఉదయ మేడుగంటలలోపుననే దానములన్నియు ముగించుకొనుటకు వీరేంద్రకేసరి కవకాశముండదు. ఇట్లనుకొని రిజర్వుసైన్యముతో దెల్లవారుఝాముబండికి సుందరరావు సిద్ధముగానుండెను. సుందరరావుగా రనుకొనినట్లు పొగబండి సకాలములో రాక యొక్కరగంటమాత్ర

మూలస్యముగా వచ్చెను. ఈబండి రాజమహేంద్రవరములో నొకగంట నిలుచును. మొత్తముమీఁద చామర్లకోట 6½ గంటలకుఁ జేరవలసినది నేఁడేడుగంటలకుఁ జేరును. పోలీసువారితో సుందరరావు పొగబండిలో గూర్చుండెను గాన ఓ చదువరీ! మనము పెద్దాపురములోని ముచ్చట లవలోకింతము రమ్ము.

పోలనాయకురాండ్రు సరిగా నాలుగున్నరగంటలకు వీరేంద్రకేసరి నిరూపించినస్థలమునకు బీదవారెల్ల రాదొడంగిరి. బీదవారు గానివారుగూడ నిచ్చటి ముచ్చట లవలోకింపవలయునను కుతూహలమున జాలమంది వచ్చిరి. ఆస్థలమంతయు బీదలతోడను సాదలతోడను గూడ నిండియున్నది. వీరేంద్రకేసరిని జూడవలయునని యందఱు నుబలాటపడుచుండిరి. ఇంతలో నేదియో యొకవిధమగు ధ్వనియైనది. ఆసద్దణఁగునప్పటికి నొకవ్యక్తి జనమధ్యమునుండి చేయెత్తి నిశ్శబ్దముగా నుండవలయునని హెచ్చరించి యంతయు నిశ్శబ్దమైన పిమ్మట నిట్లనియెను.

“బీదలైనవారు నే నిచ్చు దానంబులఁగొని సంతృప్తి వహించుఁడు. ఇప్పుడు మీకు నే నొసంగఁదలచుకొన్న ధనము నా స్వార్జితము. కాని కొంత మీదియుఁ గలదు. ఎట్లు గలదాయని మీకు సందియము దోచునేమో చెప్పెద నాలింపుఁడు. మీరెల్ల హెచ్చువడ్డీ లిచ్చినబాపతు. మీరిచ్చిన

వడ్డీలో నూటికి మూఁడుపాళ్లలాలు చొప్పున ధర్మశాస్త్రీ నిర్ణయించి యుంత కెక్కుడు మీ రెంతెంత మారు వాఁడీ కిచ్చితిరో యది మీది. తక్కినది నాది. మీ చెంత హెచ్చువడ్డీలు పుచ్చుకొనువారిని మోసగించి యాధనము దెచ్చి మీ కిచ్చుచుంటిని. అట్లు చేయుట కధికారుని నాకు దోఁచినది. ఉన్న ద్రవ్యముతో దృప్తిపడక, కన్యాయంబున కొండికట్టి మిమ్మష్టకష్టములకుఁ బాలుసేసితి, మి మ్మాశపించినవారిని నే నేడిపించితిని. వారి ధనము లాగితిని. నా యుఱిగి స్తమెంత గలదో యాది సేరుగా నంచితిని తక్కినసొమ్ము పరిసొమ్ము చెంత నెంతెంత లాభనో నంతయు నావ్యాపారమెవరి వారి కొసంగెదను. లాభనష్టముగా తా ననుభవించి కనఁబడు సొమ్ము సొమ్మైగలవారికి కొనము రొసంగెదని. నా యభిప్రాయ మేదికిని నష్టము రాకూడదు. మన మందఱమును బరమేశ్వరుని బిడ్డలము. ఒకరేడ్చుచున్న నొకరు సంతోషించుట కూడదు. నే ననేకబాధలకు లోనైన యొక కష్టజీవిని. నేను హెచ్చువడ్డీలవలననే నాశనమైపోతిని. కావుననే నే నిట్టి ప్రతిజ్ఞ జేసితిని. నేను నాకష్టముల కోర్వఁగలనుగాని, బీదల కష్టములఁగాంచి యోర్వజాలను.

సుందరరావుగారి దర్శనభాగ్య మిప్పు డిచ్చుట యొదవునని గంపెడాసతో నుంటిని. కాని నా యాశయ మింకను దీరినదిగాదు. అయినను వారిప్పుడో, యింకనో వచ్చి

తీరెదరు. అదిగో! నన్ను బట్టి దొంగతనము వారి కొసంగి ప్రఖ్యాతిగాంచిన వలయునని నవీనస్వప్నము వలెనగు కామేశ్వర రావుగారు తమపిల్లకాకితో వచ్చుచియే యున్నారు. పాపము సుందరరావుగారు తేసిన్లోపమును బూర్తిచేయుచున్నారు. ఏమైన నేమి? నాడు నాయమ్మయను ప్రబలమగు నాకాచరణ దర్శించిన దే గాని నన్నుం బట్టజాలరు. కామేశ్వరునకు రాంజాలదు.

"అయ్యా! పోలీసువారి యుద్యోగాభిమానము లభించిన నేను బిలిచిన రెల్లు మూలకొనకు వచ్చి పోయినగాని గాకొని పోండు."

అని సీతేంద్రకేసరి బిలికే గానమును ప్రారంభించెను. ఏమి చూడ స్వరములో సాగిన బిలికి యుద్యానపులయలతో గూడి సిద్ధమైయున్నారు. ఓ! ప్రజలు కోలాహలమును గనుమ మేలు మీరి అచ్చలము నిగ్గిన దారినో జాలముందికి ద వ్యాపములు పుట్టినది. సావకాశమున గుర్తూరు పోలీసులు లేరు. ఇంకను దానవము లెక్కలేని సైనికుడ జరుగుచున్నది.

ఈలోపుననే కామేశ్వరరావుగారు సింహకేసరిని బంధింపవలయునని సర్వప్రయత్నములతో నట్టేటి నరిగా రెమనిమిదిన్నరగంటలైనది. సుందరరావు నిష్ఫలమును నాశ లేకుండ బోయినది. ఇంకొక్కరగంటకంటె సీతేంద్రకేసరి యాస్థలమున నిల్చునట్లు లేదు. ఏమిచేయుదమా యని యాలోచించుచుండ భగవంతునివోలె రిజర్వుసైన్యముతో సుందరరా

వచ్చోటికి వచ్చెను. సుందరరా నీయుట్టుపోన మంతయుఁ గాంచి సమయమున కరుదెంచితినని మిగుల సంతోషించెను. ముందు వెనుక లాలోచింపకుండ "ఇంకెందు బోయెదవురా" అనుచు ముందున కేగెను.

ఇంతలో జెవులు ''గింగురు''మనునట్టేదియో గొప్పశబ్దమైనది. దానితో వీరేంద్రకేసరిచుట్టును బొగ గ్రమ్మినది. ఒకటి రెండు నిమిషములలో నాపొగ తగ్గినది. పొగ తగ్గిన వెంటనే "ఓరీ! నీయాటలింక సాగిరావు. పట్టఁబడెదవా? ప్రాణములు విడెదవా?" అని సుందరరావు రెండడుగులు ముందునకు వైచెను.

''ఏమి? స్త్రీహత్యామహాపాతకమున కొడిగట్టెదవా? సంతోషము. కానిమ్ము. నిన్నుఁ జుట్టుముట్టి—నిన్ను వేపి వేడినీళ్ళను జల్లి యుడికించి—వేధించుకొని తినుచున్న వారి నేమియుఁ జేయఁజాలక యొక యబలపై నీపౌరుషమును జూపఁగడంగితివా? తగు మార్గము. నేను వీరేంద్రకేసరిని గాను నేను"………

''సుందరరావుగారూ! చంపకుండు. చంపకుఁడు. ఆమె నాబిడ్డయగు కాంతమ్మ. ఇన్నినాళ్లకు దొరకినది. దొంగలచేతిలోఁబడి యిదివరకే యడలియున్నది. బాబు! బాబు! దయయుంచుడు'' అని కాంతమ్మతండ్రి యాతని కాళ్లపయి బడెను.

సుందరరావు ముందునకుఁ దేఱి బారజూచి:—

"కాంతమ్మా! నీ కపటవర్తనము నెఱింగితిని. ఆనందగతి మీ పినతండ్రి కేసరియే నాకు తీగముద్వారా తెలియఁ జేసియున్నాఁడు. నిన్ను బంధించినచో నాతఁ డవలీలగా దొరకునటులకు సందియము లేదు." ఇట్లనుచు సుందరరావు మూకల ముందున కరుగఁబోయెను.

"అట్లయినఁ బట్టుకొమ్ము"

ఈ వాక్యమును ముగియఁగనే ముంగల పొగ గ్రమ్మినది. రెండు నిమిషములలో నంతయు దెరపియైనది.

"సుందరరావూ! నీ కెవ్వరు గావలయును? నరేంద్రకేసరి గావలయునా? కాంతమ్మ గావలయునా? ఇప్పుడు నీ యభిప్రాయమేమి? కాంతమ్మయొంటిచోఁ గాళ్లకు సంకెలలు బిగింతువా? నరేంద్రకేసరియొకచో విపన్నమున కంపించెదవా? ఇదిగో! అదియు నిదియుఁ గానిచో నేమి చేయుదువు? మాటాడ వేమి? ఇప్పుడిచ్చట నున్న మా కాంతమ్మ నేమి చేసితివి?" అనుచు నరేంద్రకేసరి ప్రత్యక్షమయ్యెను.

"ఏమి చేసితినా! ఇదిగో జూడుము" అని సుందరరావనుచు ఢామ్మని పిస్తోలు గిఱిపెట్టి గాల్చెను. ఒక వికటాట్టహాసము మాత్రమే వినంబడినది. ఆప్రాంతముల గ్రమ్మిన

పోగయుంతయు బోయినది గాని వీరేంద్రకేసరి నిల్చినచోట శవమైనను గానరాదు. వీరేంద్రకేసరిగాని కాంతమ్మగాని యచటఁ గానరారైరి.

వీరేంద్రకేసరి యేమైపోయెనో యెవ్వరికిని దెలియ రాకున్నది. ఏదియైన నేమూలగ యాపాంతమం దున్న దేమో యని సుందరావెంతయో శ్రద్ధాభక్తులతోఁ బరికించి చూచెను. ఏమియు లాభకారి గాలేదు.

ఈలోపున జనమందఱును వెడలిపోయిరి. పోలీసు వారు మాత్రమే మిగిలిపోయిరి. వీరు మిగిలిమాత్ర మేమి లాభము? పాపము? వ్యయప్రయాసలకోర్చి రాజమహేంద్ర వరము వెడలి రిజర్వుదళమును దోడ్కొని వచ్చి యాదస్యు దళనాయకుని బట్టి దొరతనము వారి కొసంగి విశేషవిఖ్యా తి వార్జింపవలయుననునాశతో నున్న సుందరరావుగారి యాశ యీరీతిఁగా నిరాశమైనది. కొండను దవ్వి యెలుక ను బట్టినట్లును గాలేదు. ఇంత ప్రయత్న మొనరించిన సుం దరరావిట్టిసమయంబున నెట్లుండనో పాఠకమహాశయు లూ హించుకొందురుగాక!

పెద్దాపురమెల్ల వీరేంద్రకేసరికథలతోడనే మునిఁగి తేలుచున్నది. ఇద్దఱు గాని, ముగ్గురు గాని, పదిమంది గాని చేరినచో వీరేంద్రకేసరి యత్యద్భుతచర్యలఁగూర్చి చెప్పు

కొని యూసందింప వలసినదే. ఆశ్చర్యపడవలసినదే! ఒక్క డును గూర్చున్నచోఁ గూడ నాతని కితరాలోచన మేమియు లేదు. వీరేంద్రకేసరి సాహసికచర్యలే దలంపునకు వచ్చుచున్నవి. అందుచే పసివి పసివి యాతఁ డెక్కడికైన బోయిన నక్కడ కూడ నిదియే గొడబ. అబ్బబ్బ! పట్నమెల్ల పసుగెత్తి పోవుచున్నది. ప్రతిదినమును నెవరికో యొకరికి పోస్టులో ధనమో, వస్తువో వచ్చుచునే యున్నది. అది వీరేంద్రకేసరి ధర్మమే. ఆతఁ డదియందుకొనుట, ఒక్కమారూ రేగ యా సంగతి నల్వురకును జెప్పి వారితోఁ బాటు తానును యూసందించుట. ఇట్టి సమయంబున మఱచుట కవకాశమేమున్నది? ఆతని చిత్రచరిత్ర లన్నియుఁ గాంచి— ఆతని ధర్మబుద్ధిగాంచి— అతని సత్యప్రవర్తనము గాంచి— ఆ పురంబునఁ గల యా బాలవృద్ధాదులునుఁ గూడ యాతఁడు హంతకుఁడు గాడనుచుండిరి. పోలీసువారినే యెదురు నిందించుచుండిరి. వారికనైన హంతకుని పైకి దృష్టిసారించి వీరేంద్రకేసరిని విడచుట సర్వోత్తమమని యనుకొనుచుండిరి. అనుకొనుటయే గాదు. చాలమంది సుందరరావుగారికి బోధించిరి. కాని యేమిలాభము? వీరేంద్రకేసరి విషయమై ప్రయత్నింపకుండ సుందరరావూరకుండఁ గలడా? ఆతని మనం బంగీకరించునా? అందున బలరామమూర్తి యాస్తి

విషయమై నేర మెదురు తిరిగి తన మీఁదనే బడినది. తన్నవమానించి తనపై కలక్టరు గారికి బలరామమూర్తి రిపోర్టుగూడ నొసంగెను. అందునకై యాతఁడు ప్రయత్నింపకుండ నూరకుండఁ గలఁడా? హత్యాపరాధకుని బట్టుటకై ప్రయత్నింపవలసిన సుందరరావు కీగండ మొకటి వచ్చి పడినది. ఈపిల్లలపిడుగు దప్పించుకొనకుండ నాతఁ డింకే పనియునుఁ జేయుట కవకాశము లేదయ్యెను. కత్తిబోనులో బడ్డ కంఠమును దప్పించుకొనకుండ నిటునటు గదలినచో ప్రమాదముగాదా? పాప మాతని కేమి చేయుటకును దోచదయ్యెను. బుద్ధి వినియోగించి చేయుచున్న పనులన్నియు నీళ్ళుగారిపోవుచుండెను. దానికి తోడు "హంతకుని విషయమై యెంతవఱకు ప్రయత్నించితి" రని దొరతనము వారూరక యడుగుచుండిరి. ఎనిమిది మాసములైనది చేసిన పని యావగింజంత లేదు. ఒకటి చేయఁబోయి రెండు దెచ్చి నెత్తిపై బడవైచుకొనుచుండెను. ఆతఁడు బడవైచుకొనుట యేమి? పాప మాతఁడు శాయశక్తుల ప్రయత్నించుచునే యుండెను. పరమేశ్వరవిలాసమున కెవ రేమి చేయఁగలరు? భగవత్సహాయము లేనప్పుడు సుందరరావు ప్రయత్నము లెట్లు కొనసాగును? సుందరరావు చింతాక్రాంతుఁడై యుండెను. చింతించి చేయున దేమియు

లేదని యాతఁ డెఱుంగును. వచ్చెడి కష్టముల కెదురు నిల్చి జయమందుట పురుషలక్షణమనియు నెఱుంగును. కాని యన్నిట నపజయమే సిద్ధించుచుండ ధైర్యమెట్లు నిలచును. నిలచుట కవకాశమున్నదా? నాఁటి నుండి యింకాలమువఱకు సుందరరా విల్లువిడచి బయటికి బోలేదు. ఏదో గొప్పనేరము జేసిన వానివలె సిగ్గుపడిపోవుచుండెను. సిగ్గుపడవలసినపని యేమియు లేదని యెఱుంగును గాని— యెఱింగినంత మాత్రమున జింతపోవునా? వీరేంద్రకేసరి యభిప్రాయమేమియో యని యాతఁడు దీర్ఘముగా నాలోచించెను. ఒకదాని కొకటి సరిపడుట లేదు. హంతకుఁడాతఁడేయైనచో దన ప్రజ్ఞాదికములు లోకమునకు వెల్లడి యగునట్లు నిలువఁబడి యెదిరించుటయో- లేక ప్రాణభీతి మెయి పాఱిపోయి యెందో డాఁగియుండుటయో జరుగవలసినది. నిజమైన దస్యుఁడైనచో దోఁచుకొనవలయును. దోఁచుకొన్నది తినవలయును. తా నొకపైసయైనను దినఁడే! దోఁచుకొన్న ద్రవ్య మణాపైసలతోఁగూడ పద్దుల ప్రకారము దానమొనరించుచుండెనే! చాలనిచోట తన స్వార్జితము గూడ దానము క్రిందనే వినియోగించుచుండెనే! ఆ దోఁచుకొనుటయైనను బ్రతివారిని దోఁచుకొనఁడే! దోఁచుకొనుటలో ధర్మము. దోచుకొన్నది దాన మొనరించుటలో ధర్మము.

నడతంగో ధర్మము-మాటలో ధర్మము—ఆహాహా! ఎట్టి ధర్మస్వరూపుడు. ఇట్టి ధర్మస్వరూపున కీనురుద్యోగ మొందులకో తెలియదు. ఈవీరేంద్రకేసరియే వీరన్న యని యనుకొంటినిగాని యట్లనుకొనుటకుఁ గూడ నవకాశము లేదు. వీరన్న నిర్ధనికుఁడు. నిర్ధనికుఁ డింతసిబ్బందిని బోషించుట కష్టము. పరద్రవ్యము నైన దినుట కంగీకరింపనివాఁడింత మంది నెట్లుపోషింపఁగలఁడు? తనకనువగు సౌకర్యములెట్లొనగూర్చుకొనఁగలఁడు? సిబ్బంది లేదనకొందమన జగచ్చక్షునివోలె సమస్తవిషయంబులెఱుంగఁగలఁడు? ఆతఁడు వీరన్నయే యెనచో నాతనివిరోధియగు మాధవలాలు మేనల్లుఁడగు కుందనలాలు నా ద్రవ్యమింత కాలము దినవిచ్చునా? ఈతఁడు వీరన్న గాఁడేమో? పోసి యీతఁడు నాగన్న యగునా? అదియు నసంభవమే. తనఖాదస్తావేజు వ్రాసిన కాంతారావెఱుంగకుండ దొంగతనముగాఁ జెల్లుబెట్టుటకు సందేహింపని నాగన్న సత్యవ్రతుఁడైయుండు టసంభవము. ఈ యొక్కవిషయము చాలు నీతఁడు నాగన్న గాడని యనుటకు. ఇప్పుడేమి చేయుదును? ఎట్లా హంతకుని బట్టగలను? హంతకుని బట్టుకొనుటకు ముందు మా మీఁదనున్న యీ మహానేరమును మా మీఁదనుండి తప్పించుకొనవలయును. ఏ మార్గమున బోయిన నీ కార్యము సానుకూలమగునో గ్రహించుటకుఁదగిన జ్ఞానముగూడ లేకుండఁ బోయినది.

సుందరా విట్లాలోచనానిమగ్నుండై యుండఁ గామే
శ్వరరా వరుదెంచి:—

పంతులుగారూ! వింటిరా? ఎటువంటి చిత్రవిచిత్రములు జరుగుచున్నవో! ఇటువంటివింతపూరుషుని మన మిదివఱకెన్నఁడునుఁ గని విని యెఱుఁగము. ఆతని కీకష్టములన్నియు నెందులకో తెలియదు. ఆతని యభిప్రాయ మేమియో యంతకంటెను దెలియదయ్యెను. ఎచ్చటెట్టిదుర్మార్గము జరుగఁదలఁచెనో యాతఁడట్టె గ్రహించి గుభీమని యా వీరేంద్రకేసరి యాస్థలంబునఁ బ్రత్యక్షమై యాదురాత్ముల దుర్ణయమును సాగనీయకుండ జేయుచున్నాఁడు. మా పొరుగునున్న వేంకటరావుగారి బంధువులు యేలేశ్వరమునుండి వచ్చుచుండఁగా దొంగలడ్డుకొని గుండపిండి క్రిందఁ జితుకఁగొట్టి వస్త్రములసహితముగా దోఁచుకొనుచుండిరఁట. ఇంతలో మెఱపువోలె మనవీరేంద్రకేసరి తన యనుచరులతో జటాలున వచ్చి యాదస్యులపైఁబడిరఁట. ఆవచ్చినవారిఁగాంచి మొదటి దస్యులెల్ల పిక్కాపిక్కలై పాఱిపోయిరఁట. అప్పు డావీరేంద్రకేసరి దోపిడి కాఁబడిన వస్తువులును, దస్తును, వస్త్రములును దోపిడికాఁబడినవారి కొసఁగి చేతులు జోడించి:—

"అయ్యా! నాచేతనైనపని నేను జేసితిని. మీదొక్క పైస బోకుండఁ గాపాడగల్గితినిగాని మీపై దెబ్బలుపడకుండఁ గా పాడజాలకపోయినందులకు మిగుల జింతించుచున్నాను."

అని వీరేంద్రకేసరి వారిని బంపివైచెనంట. అట్లాతనిచే సత్కారింపంబడి వచ్చుచు "అయ్యా! తమనామధేయమే" మని వారు బ్రశ్నింప నాగుంపులో నొకండు జేయెత్తి—

"సత్యవ్రతదీక్షాకంకణ బద్ధుండగు వీరేంద్రకేసరికి జయ్"

అని జయజయధ్వానములు మిన్నుగియ నార్చెనట.

వింటిరా యీచిత్రమును, ఎంతయద్భుతముగా నున్నదో గమనింపుడు. ఇట్టి మహోదారహృదయుండీ కలియుగంబునం గలడని కలనైన నెఱుంగనివారము నేఁడు శ్రవణానందము గావించుచుంటిమి. నయనానందకరముగా మహనీయదివ్యజను గాంచియుంటిమి. ఈతఁడిట్టి మహోత్కృష్టంబులగు గుణంబులు గలవాఁడయ్యు దొంగయగుట కేమి కారణమో తెలియరాకున్నది. ఇటువంటి మహాత్కార్యంబు లొనరించుట కాతని యభిప్రాయ మేమిటో తెలియదు. అని వారిలోవా రాశ్చర్యపడుచుండిరి.

---

## పదునొకండవ ప్రకరణము.

### విజయకేసరి.

పెద్దాపురమున కొకమైలుదూరమునఁగల పొలములోనున్న జువ్విచెట్టుక్రింద కొందఱు మనుజులు గూర్చుండి యుండిరి. వారిలో నొకఁడు కరచరణముల బంధింపఁబడి కటికినేలపైఁ బడియుండెను. గాఢాంధకార మెల్లదిశ లలముకొని యుండుటచే నాతఁడెవ్వఁడో బోల్చుకొనుట కవకాశము లేదు. వారివారి మాటలనుబట్టియే వారెవ్వరో మనము బోల్చుకొనవలయును.

ఒకఁడు——ఏమండీ పంతులుగారూ! చాల నలసినట్లున్నారు దాహము కావలయునా?

పడియున్నవాఁడేమియు మాట్లాడ కూరక వారివైపు జూచుచుండెను.

“అయ్యా! మీరు మిగులగట్టివారే యగుదురు. మీచేతికిజిక్కిన మావాండ్రు మీప్రశ్నలకు సమాధానమీయకుండ నుండిరని మీరు మాప్రశ్నలకు సమాధానమీయకూడదనుకొంటిరా? మావారి వ్రతభంగము మీరు జేయింపలేకున్నను మీ వ్రతభంగము మేము జేయింపగల

ము. మీరు శాసనబద్ధులుగనుక మీ రస్వతంత్రులు. మా కట్టి బాధ లేమియును లేవు. మా మాటయే మాకు శాసనము. కావున సుందరరావుగారూ! మా మాటల కనువగు సమాధానమిచ్చి మసియుండుఁడు. ఏమందురు? మాట్లాడుదురా? పోట్లాడుదురా?" అని యొకడనెను.

పాప మిట్లు బంధింపఁబడి యున్నవారు పురరక్షకాగ్రగణ్యులగు సుందరరావుగారే. వీరి కిట్టి గస్థితి యెట్లు వచ్చినదోగదా?

సుంద—నే నేమి మాట్లాడవలయును?

నాయకుడు—అది సరియైనతోఁవ. నిముషములో నీచేత మాట్లాడించిన నేను ప్రజ్ఞావంతుడనందువా? కాదందువా?

సుంద—మొండివాఁడు రాజుకంటెను బలవంతుడు.

నాయ—ఇప్పుడీమహారాజుగారి కిట్టి దుర్గతి పట్టినదేమి?

సుంద—మేఘచ్ఛన్నుండగు భాస్కరు డెల్లకాల మట్లేయుండునా?

నాయ—అబ్బో! ఇచ్చటినుండి తప్పించుకొని పోవలయుననునాశ యున్నదా? నీకట్టియాశ యుండవలసినదే గాని యది మాటలతో నెఱవేఱు కార్యము గాదు. నిన్ను నే నొకయుపకార మడిగెదను. అది చేసినచో నిన్నిక్షణమే విడచెదను. లేకున్న మాయాశ యెట్లును నిరాశయైనది గావున—నిన్నిక్షణమే జంపివైచెదను. ఆలోచించుకొమ్ము.

సుంద—మీకు గావలసిన యుపకార మేమియో తెలియకుండ నాలోచించు టెట్లు?

నాయ—నీవు చాలవరసుఁడవు. నీవరుసజాడఁగా మమ్ము జిక్కులుపెట్టకుండ నీవు జిక్కులు పడకుండ జేయుదువనియే నాయభిప్రాయము. అట్లు చేయుటయే బుద్ధిమంతుల లక్షణము. మా కార్యమును వినుము. నీవు బంధించిన వారి పురుషోత్తమ రావు, బుడబుక్కలవాఁడు, బండివాఁడు, యీ ముగ్గురను విడిపించుట కుత్తరు విమ్ము. మావాఁడు వెడలి యా ముగ్గురను దీసుకవచ్చినతరువాత నీవు వెడల వచ్చును.

సుంద—ఇదియా నీకోర్కె.

నాయ—ఏమి? ఈవినయము బాగులేదా?

సుంద—బాగులేదన్నవారెవరు? వారితో నీకేమి పని?

నాయ—నాయనుచరులతో నాకు పనియుండదా?

సుంద—అట్లయిన నీవు దస్యుదళనాయకుఁడవా?

నాయ—ఆగొడవ నీకెందుకు? ఇదిగో కాగితమును గలమును వారి విడుదల వ్రాసియిమ్ము.

సుంద—ఏమిజరుగదలఁచి యున్నదో జరుగనిమ్ము; నేను మాత్రి పట్టి కాగితమును వ్రాయను.

నాయ—మొండిపట్టు వలన లాభము లేదు. ప్రాణము లుండఁ జూచుకొమ్ము.

సుంద—నీసంగతి నేను గ్రహించితిని. దుష్టాత్మా! నీవు నాగన్నవుగావా? ఏదియో యొక దురాశతో మాధవలాలునిజంపి యిరువదిరెండువేలపైచిలుకు రొక్కము నపహరించి, పైపెచ్చు కాంతారావు దస్తావేజుపై జెల్లుబెట్టినవాఁడవు నీవే గాదా?

నాయ—అంతయు నిజమేగాని—హంతకునివిషయమై పొరబడుచున్నావు.

సుంద—పొరబాటా? అట్టిదెన్నటికిని లేదు. ఆనాఁ డయంకాల మాఱుగంటలవఱకుఁ గుందనలాలింటియొద్ద

నే యుండెను. రాత్రి సుమారు పండ్రెండుగంటల కాతఁ డింటికి తిరిగి రానేవచ్చెను. ఈలోపుననేగదా మాధవలాలు హత్యజరిగినది. అతఁడు బ్రతికియుండఁగా నాదస్తావేజుపైఁ జెల్లుఁబెట్టుట నీతరముగునా? అతఁడు చచ్చినతరువాత జెల్లు పెట్టినమాట వాస్తవముగాదా? ఇంకేల బొంకెదవు? దవ్య లోభము చే గానిపనికి గడంగితివి. ఇంతవఱకు నేను గన్ను మూసికొని నడచుటచే నీయాటసాగినది. ఇంక సాగినంత కాలము సాగునా?

నాయ—నీమొగము. నీవు నన్నేమిచేయగలవు? నీయిష్టమువచ్చినట్లనుకొనుము. నేనుమాత్రము హంతకుఁ డను గాను. నీతో నాకీ వృథావాగ్వాదనమేమిటికి? మా టలతో విడుదలపత్రమొసంగెదవా? మర్దింపవలయునా?

"మర్దించెదవా? అమాటమాని కాలికిబుద్ధిసెప్పెద వా? కాలునిఁ జూడనేగెదవా? సత్యవ్రతదీక్షాకంకణబద్ధుండగు వీరేంద్రకేసరి జీవించియున్నంతకాల మీపెద్దాపురపరిసర ప్రాంతములయందుఁగూడ నన్యాయము జరుగరాదు. విడిచి పెట్టుము. సుందరరావుగారిని విడిచిపెట్టుము."

ఇట్లనుచు వీరేంద్రకేసరి తన యనుచరులతో నచ్చో టు బ్రత్యక్షమయ్యెను.

ఇంతవఱకు బీరములు బల్కుచున్న దస్యుదళనాయకుండగు నాగన్న యిప్పుడు వీరేంద్రకేసరిని వాని యనుచరులను గాంచి పలాయనసూత్రమవలంబించెను. యజమానియే యెగిరిపోయినప్పు డింక సేవకులా చేయిజేయిగలిపి పోరాడువారు? ప్రథమమున బాటిపోవుటకు నాగన్నయే ద్రోహదీసెనుగాని క్రియకు తనయనుచరులచే దానోడింపబడెను "బాబూ! ఎంతప్రమాదమిప్పుడు తమకు దప్పినదో గ్రహించితిరా? తమరు లేచినవేళ నేడు చాలమంచిది. అదృష్టవంతులు. జాగ్రత. ఇంటియొద్ద నలుగురుధలుతైనను గాపుండకుండనుండకుడు. బయటికి రాకుడు. మిమ్ముల భ్రమింగివేయవలయునని వారు జూచుచున్నారు. నేనుగూడ మీకపాయమురాకుండ సాధ్యమైనంతవఱకు గాపాడెదను. మిమ్మును మీయింటియొద్ద నాసేవకులు దిగపెట్టెదరు మఱేమియు భయము లేదు. పట్టణములోనికి వచ్చిరిగదాయని నాయనుచరులను మాత్రము బంధింపకుడు. ఇంక వెడలుడు" అని వీరేంద్రకేసరి యనెను.

తన్నుజావునుండి తప్పించువాడు వీరేంద్రకేసరి యని తెలిసినపిమ్మట, మీయింటికి మేముగూడ పహారా యిచ్చెదమని వినినపిమ్మట సుందరరావు హృదయస్థితాభిప్రాయ మెట్టుండునో పాఠకమహాశయు లూహించుకొనవల

సినదే గాని వర్ణించి చూపుట కేంతరము? ఒక్కవిధముగ నాగి సుందరరా విట్లనియెను.

"నీవలన నేను రక్షింపఁబడితిని నీమేలు నాజన్మలో మఱవను"

వీరేం—స్తుతిపాఠము లగత్యము లేదు. మనమెల్ల నా భగవంతుని బిడ్డలమె గావున సోదరులము. సోదరులలో సో దరు లుపకార మొనర్చుకొనుటలో విశేష మేమియు లేదు. మీరు వెడలుఁడు.

సుంద—అయ్యా! మీయెడల నాకుండుకున్న దుర భిప్రాయములన్నియు దొలంగిపోయినవి. తమరు నాకొక్క యుపకార మొనర్పవలయును.

వీరేం—చేతనైనచోఁ జేసెదను. మీ కేమిగావల యును.

సుంద—బంగారు బలరామమూర్తిసొమ్ము మిగుల విచిత్రముగా మీహస్తములఁ బడినది. కాని యాతఁడు నమ్ముట లేదు. మే మపహరించితి మని కలక్టరుగారి కర్జీ నిచ్చియున్నాఁడు. మాపై నేరము స్థిరపడుటకుఁ దగినన్ని యవకాశము లుండెను. ఇప్పు......................

"బాబూ! బాబూ!! నాగన్న తన యనుచరులతో సాయుధుఁడై మూఁకల నిడి వచ్చుచున్నాఁడు." అని యొకఁ డఱచెను

వెంటనే వీరేంద్రకేసరి వెనుదిరిగి చూచి కార్యము మించివచ్చినదని గ్రహించి యిరువురు భటులతో సుందరరావును గ్రామములోనికి వెడలుమని యాజ్ఞాపించి పంపివేసి వచ్చెడివారి నెదుర్కొనెను. ఒక్క త్రుటికాలములో శాత్రవులు పికాపికలై పాఱిపోయిరి వీరేంద్రకేసరి విజయకేసరియై తన యనుచరులతో వెడలిపోయెను.

ప్రథమ భాగము.